సూర్య 17 వ వసంతంలోకి... www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మంగళవారం | 19 మార్చి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 144
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్

అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం శుద్ధ దశమి రా.2.57, పునర్వసు రా.10.53 వర్జ్యం ఉ.10.19 నుంచి 11.59 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.33 నుంచి 9.21 వరకు తిరిగి రా.10.56 నుంచి 11.44 వరకు

## కుంభకోణాలకు కేరాఫ్
# కుటుంబ పార్టీలు



- తెలంగాణను దోచుకున్న వారిని ఎవ్వరినీ వదిలిపెట్టం
- తెలంగాణలో దోపిడీ సరిపోలేదని ఢిల్లీలో లిక్కర్ స్కామ్‌లకు పాల్పడుతున్నారు
- కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు ఒకటే
- జగిత్యాలలో తెలుగులో ప్రసంగాన్ని మొదలుపెట్టిన ప్రధాని నరేంద్ర మోడీ

దేశంలో ఏ కుంభకోణం జరిగిన దానికి  కుటుంబ పార్టీలే కారణం అని కుటుంబ పార్టీలు అంటేనే కుంభకోణాలకు కేరాఫ్ అని కాంగ్రెస్ఆ టిర్ఎస్ పార్టీలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన తర్వాత తెలంగాణలో తొలిసారి నిర్వహిస్తున్న జగిత్యాల సభ ద్వారా.. కరీంనగర్, నిజామాబాద్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి ప్రధాని మోదీ ఎన్నికల శంఖాన్ని పూరించారు. 'నా తెలంగాణ కుటుంబసభ్యులందరికీ నమస్కారాలు' అంటూ తెలుగులో ప్రసంగాన్ని మొదలు పెట్టారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ పై విరుచుకుపడ్డారు. తెలంగాణలోని కాళేశ్వర ప్రాజెక్టులో భారీగా అవినీతి జరిగిందనీ, బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ ఎందుకు ఫిర్యాదు చేయడం లేదని ప్రశ్నించారు.

3 లో

## టీఎస్ గవర్నర్ రాజీనామా



3 లో

- పుదుచ్చేరి ఎల్జీ బాధ్యతల నుంచి తప్పుకున్న వైనం
- ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగనున్న తమిళి సై సౌందర్య రాజన్

తెలంగాణ గవర్నర్ పదవి, పుదుచ్చేరి ఎల్జీ పదవికి తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేశారు. తమిళనాడు నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయనున్నట్లు తెలుస్తోంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



5 లో

- కరెన్సీ మార్కెట్‌లో రూపాయి విలువ రూ. 82.90
- 105 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 32 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ

## ఎన్నికల బాండ్ల నంబర్లూ చెప్పాల్సిందే



6 లో

- సింహభాగం భాజపాకే ఎన్నికల బాండ్ల ద్వారా మొత్తం రూ.8,718.5 కోట్లు
- ఎన్నికల బాండ్ల నంబర్లను ఈసీకి ఇవ్వకపోవడంతో ఎస్‌బిఐపై మండిపాటు

## మేమంతా
# సిద్ధం

### బస్సు యాత్రకు సీఎం జగన్ శ్రీకారం

- ఇడుపులపాయ టూ ఇచ్ఛాపురం వరకూ ప్రచారం
- దాదాపు 21 రోజుల పాటు ఈ యాత్ర కొనసాగింపు
- సిద్ధం సభలు జరిగిన నాలుగు నియోజక వర్గాలు మినహా 21 పార్లమెంట్ నియోజక వర్గాలలో యాత్ర



2 లో

## ప్రజాగళం పేరుతో
# మరిన్ని సభలు



2 లో

- పార్టీ సీనియర్ నేతలతో ఉండవల్లి నివాసంలో సమాలోచనలు
- తెలుగుదేశం అధినేత చంద్రబాబు

తెలుగుదేశం అధినేత చంద్రబాబును ఆ పార్టీ సీనియర్ నేతలు ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. ఆదివారం ప్రజాగళం సభ జరిగిన తీరుపై చంద్రబాబు సమీక్షించారు. సార్వ త్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో కార్యాచరణపై చర్చించారు. ప్రజాగళం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సభలు నిర్వహించాలని తెదేపా నిర్ణయించింది. పల్నాడులో ప్రధాని మోదీ పాల్గొన్న సభను విఫలం చేయాలని పోలీసులు అనేక ప్రయత్నాలు చేశారని.. ఈ సందర్భంగా చంద్రబాబు దృష్టికి నేతలు తీసుకెళ్లారు.

## ప్రధాని సభలో భద్రతా వైఫల్యం



2 లో

- సీఈఓకు ఫిర్యాదు చేస్తామన్న నాదెండ్ల మనోహర్
- మూడు పార్టీల కలయిక కొంత మందికి నచ్చట్లేదు
- పేర్లు, ఫోటోలు లేకుండానే పాస్‌లు జారీ చేసిన వైనం

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## బ్రేక్ ఫాస్ట్ విత్ కార్యక్రమంలో
# యువనేత లోకేష్

- సంపద సృష్టించి సంక్షేమం అందించడం చంద్రబాబుతోనే సాధ్యం
- ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం
- ప్రతిపక్ష నేతలను తిట్టేవారికే వైసిపి టిక్కెట్లు
- అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి పనులు ప్రారంభిస్తాం



2 లో

అప్పులతో కాకుండా అభివృ‌ద్ధి చేసి రాష్ట్ర ఆదాయం ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలన్నది తెలుగు దేశం పార్టీ విధానమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆత్మకూరు మిడ్ వ్యాలీ సిటీలో బ్రేక్ ఫాస్ట్ విత్ లోకేష్ అనే కార్యక్రమంతో యువనేత ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.

## సోనియాతో రేవంత్
# భేటీ



2 లో

- జాబితాపై కసరత్తు కొలిక్కి
- తెలంగాణ కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థుల జాబితా ప్రకటనకు రంగం సిద్ధం

## లోక్‌సభ ఎన్నికల
# బరిలో షర్మిల

- కడప నుంచి పోటీ?
- త్వరలో కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థుల జాబితా విడుదల
- లిస్ట్‌లో ఫస్ట్ పేరు పీసీసీ చీఫ్‌దేనట!
- మంగళవారం జరిగే పార్టీ మీటింగ్ తర్వాత స్పష్టత

లోక్ సభ ఎన్నికల బరిలో ఏపీ నుంచి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పోటీ చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. కడప ఎంపీ అభ్యర్థిగా షర్మిల నిలబడనున్నారు.



2 లో

సూర్య
విజయవాడ
మంగళవారం
19 మార్చి 2024





## కాంగ్రెస్, వైసీపీ ఒక్కటేనని ప్రధాని మోడీ చెప్పగానే జనం నమ్ముతారా? : సజ్జల

పల్నాడు : పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద నిన్న ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ హాజరైన ప్రజాగళం సభపై ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. పొత్తు కోసం వెంపర్లాడేది వీళ్లే... ఆ తర్వాత విడిపోయేదీ వీళ్లే... వీళ్లకు ఇదే పని అంటూ ఎద్దేవా చేశారు. 2014లో ఒకసారి కలిశారు... మళ్లీ ఇప్పుడు 2024లో కలిశారు... ఏ ముఖం పెట్టుకుని ముగ్గురూ ఒక వేదికపైకి వచ్చారు? అని ప్రశ్నించారు. ఆనాడు విడాకులు తీసుకుని ఒకరినొకరు తిట్టుకున్నారు... ముఖ్యంగా ప్రధాని మోదీని చంద్రబాబు నోటికొచ్చినట్టు తిట్టారు... మళ్లీ ఇప్పుడెందుకు కలిశారో ప్రజలకు సమాధానం చెప్పగలరా? అని సజ్జల నిలదీశారు. పదేళ్ల తర్వాత మళ్లీ అదే డ్రామా మొదలుపెట్టారు. ప్రజలకు ఏం చేస్తారో చెప్పలేదు కానీ సీఎం జగన్ పై విమర్శలు చేశారు. సభ జరుపుకోవడం చేతకాక పోలీసులపై విమర్శలు చేస్తున్నారు. కనీసం ఒక చిన్న సభ నిర్వహించడం చేతకాకపోతే రాష్ట్రానికి ఏం చేయగలరు? అంటూ సజ్జల ధ్వజమెత్తారు. సభ అంటూ పిలిచి ప్రధానిని అవమానించారని విమర్శించారు.

ఇక, ఏపీలో వైసీపీ, కాంగ్రెస్ ఒక్క టేనని, ఆ రెండు పార్టీల నాయకత్వాలు ఇక కుటుంబం నుంచే వచ్చాయని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను సజ్జల ఖండించారు.

కాంగ్రెస్, వైసీపీ ఒక్కటేనని ప్రధాని మోదీ చెప్పినంత మాత్రాన ప్రజలు నమ్ముతారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నోటా కంటే తక్కువ ఓట్లు పొందిన పార్టీ అని, ఆ పార్టీ గురించి తాము ఆలోచించబోమని స్పష్టం చేశారు. అర్జంటుగా అధికారంలోకి రావాలన్నదే కూటమి నేతల ప్రయత్నమని వ్యంగ్యం ప్రదర్శించారు. అందుకే సీఎం జగన్ ను అదే పనిగా విమర్శిస్తున్నారని సజ్జల మండిపడ్డారు.

# 'మేమంతా సిద్ధం'



● బస్సు యాత్రకు సీఎం జగన్ శ్రీకారం ● ఇడుపులపాయ టూ ఇచ్ఛాపురం వరకూ ప్రచారం ● దాదాపు 21 రోజుల పాటు ఈ యాత్ర కొనసాగింపు ● సిద్ధం సభలు జరిగిన నాలుగు నియోజక వర్గాలు మినహా 21 పార్లమెంట్ నియోజక వర్గాలలో యాత్ర ● వైనాట్ 175 నినాదంతో దూసుకెళ్లాలని నిర్ణయం

అమరావతి: దేశంతో పాటు రాష్ట్రంలోనూ ఎన్నికల సందడి మొదలైంది. ఏపీలో నాలుగో విడతలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వైసీపీ భారీ ఎన్నికల ప్రచారానికి సిద్ధం అవుతోంది. ఈ క్రమంలో సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 'మేమంతా సిద్ధం' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రను చేపట్టనున్నారు. ఈ నెల 26న లేదా 27 నుంచి సీఎం జగన్ బస్సు యాత్ర ద్వారా ప్రజలతో మమేకం కానున్నారు. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకూ దాదాపు 21 రోజుల పాటు ఈ యాత్ర సాగనుందని పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంటరీ స్థానాల పరిధిలోని అన్ని నియోజకవర్గాలు కవర్ అయ్యేలా ఈ యాత్ర సాగనున్నట్లు తెలుస్తోంది. తొలి విడతలో బస్సు యాత్ర, ఆ తర్వాత ఎన్నికల ప్రచార సభలు నిర్వహించనున్నారు. యాత్రలో భాగంగా ప్రతి రోజూ ఒక జిల్లాలో సీఎం జగన్ ప్రచారం నిర్వహిస్తారు. ప్రజలకు సంక్షేమాన్ని వివరిస్తూ.. వారి నుంచి సూచనలు, సలహాలు స్వీకరించనున్నట్లు తెలుస్తోంది. బస్సు యాత్ర, సభలపై పూర్తి వివరాలను మంగళవారం వెల్లడిస్తామని వైసీపీ వర్గాలు స్పష్టం చేశాయి. వైనాట్ 175 ఇదే నినాదంతో సీఎం జగన్ దూసుకెళ్తున్నారు. అందుకు అనుగుణంగానే ఇటీవల 175 అసెంబ్లీ, 24 ఎంపీ స్థానాల్లో అభ్యర్థుల జాబితాను ఇటీవల విడుదల చేశారు. గత ఎన్నికల్లో 151 స్థానాల్లో గెలుపొందిన జగన్.. ఈసారి 175 నియోజకవర్గాల్లోనూ విజయం సాధించేలా అభ్యర్థులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఇందులో భాగంగానే అభ్యర్థుల ఎంపికలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. సామాజిక సమీకరణాలు, అభ్యర్థుల బలాబలాలను బేరీజు వేసుకుని సీట్లు కేటాయించారు. పార్లమెంటరీ స్థానాల్లోని అన్ని నియోజకవర్గాలను కవర్ చేసేలా ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకూ బస్సు యాత్ర చేపట్టేందుకు సిద్ధమ య్యారు. తాము చేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించి.. వారి సూచనలు, సలహాలు తెలుసుకోను న్నారు. అన్ని వర్గాల ప్రజలతోనూ మమేకం కానున్నారు. ఇప్పటికే రీజియన్ల వారీగా 'సిద్ధం' సభలను నిర్వహిం చారు. ఇప్పుడు 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రతో ప్రజలను నేరుగా కలిసి ప్రభుత్వ పథకాలు, జరిగిన మంచిని వివరించనున్నారు. ప్రతి రోజూ ఉదయం ఇంటరాక్షన్.. మధ్యాహ్నం బహిరంగ సభ ఉండనున్నట్లు సమాచారం. కొన్ని నెలల ముందు నుంచే ఆయా నియోజకవర్గాల్లో సామాజిక సాధికార బస్సు యాత్రలతో మంత్రులు, నేతలు ప్రజల్లోకి వెళ్లారు. ఇప్పుడు సీఎం జగనే నేరుగా రంగంలోకి దిగనున్నారు. ఓ వైపు సిద్ధం సభలతో ఫుల్ జోష్ లో ఉన్న వైసీపీ శ్రేణులకు.. సీఎం జగన్ బస్సు యాత్ర రెట్టింపు ఉత్సాహాన్నిస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. గతంలో పాదయాత్రతో జగన్ ప్రజలకు చేరువయ్యారు. రోడ్ షోలు, బహిరంగ సభలతో సూపర్ సక్సెస్ అందుకున్నారు. ఈసారి కూడా ఎక్కువగా ప్రజల్లోనే ఉంటూ భారీ విజయం అందుకోవాలని ప్లాన్ చేస్తున్నారు. అందుకు అనుగుణంగానే పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లకు కీలక సూచనలు ఇచ్చారు. పాలనాపరంగా ఇబ్బందులు తలెత్తకుండా ప్రచారం నిర్వహించేలా చర్యలు చేపడుతున్నారు.

# ప్రధాని సభలో భద్రతా వైఫల్యం



● సీఈఓకు ఫిర్యాదు చేస్తామన్న నాదెండ్ల మనోహర్ ● మూడు పార్టీల కలయిక కొంత మందికి నచ్చట్లేదు ● గందరగోళం సృష్టించాలని భావించిన అధికార పార్టీ ● జిల్లా లెక్టర్, పోలీసు ఉన్నతాధికారుల నిర్లక్ష్యం ● పేర్లు, ఫోటోలు లేకుండానే పాస్‌లు జారీ చేసిన వైనం

పల్నాడు : పల్నాడు పల్నాడు జిల్లా బొప్పూడిలో జరిగిన ప్రజాగళం సభలో భద్రతా వైఫల్యంపై జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సీరియస్ అయ్యారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని హాజరైన సభలో తీసుకోవాల్సి జాగ్రత్తలు తీసుకోలేదన్నారు. పేర్లు, ఫోటోలు లేకుండానే పాస్‌లు జారీ చేశారన్నారు. కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. ఎందుకలా చేశారో తమకు అర్థం కావడం లేదన్నారు. ప్రజాగళం సభలో భద్రతా వైఫల్యాలను చాలా సీరియస్ గా తీసుకుంటున్నామన్నారు. ప్రధాని సభలో భద్రతా వైఫల్యంపై విచారణ జరపాలి.. ప్రధాని సభలో భద్రతా వైఫల్యంలో పోలీసుల పాత్రపై ఏపీ సీఈఓకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేసారు. ఆయన చెప్పుకొచ్చారు. నాలుగేళ్లుగా పవన్ చేసిన కృషి నిన్నటి ప్రజాగళం వేదిక మీద కన్పించింది.. ఈ మూడు పార్టీల కలయిక చాలా మందికి నచ్చదు.. మూడు పార్టీల మధ్య అపోహలు సృష్టించేందుకు చాలా మంది ప్రయత్నిస్తారు.. దుష్ప్రచారాలకు ఎవ్వరూ లొంగొద్దు.. తిప్పి కొట్టాల్సిన అవసరం ఉంది.. పొత్తుల విషయంలో కొందరికి నిరాశ ఎదురైంది అని నాదెండ్ల మనోహర్ అన్నారు. మా పార్టీ సీనియర్ నేతలను మేం కాపాడుకుంటామని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మేమేం ఏం చేస్తామో.. తొందరెందుకు.. ఇంకా సమయం ఉంది.. దూషణలకు మేం దూరంగా ఉంటాం.. దీని వల్ల ఏం ఉపయోగం?.. ప్రజాగళం సభ సక్సెస్ అయింది.. సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.. వికసిత్ భారత్, వికసిత్ ఏపీ గురించి, మౌలిక సదుపాయాల కల్పన కోసం తాము చేస్తున్న కృషిని ప్రధాని వివరించారు అని ఆయన తెలిపారు. జగన్ ప్రభుత్వం తెచ్చిన రూ. 91 వేల కోట్లు ఎక్కడికి పోయాయో ఇప్పటికీ లెక్క తేలని పరిస్థితి ఉంది.. ఏపీకి నరేంద్ర మోదీ నాయకత్వం అవసరం.. సంక్షేమంతో పాటు.. అభివృద్ధి జరగాలంటే ఎన్డీఏ అవసరం ఉంది.. ఏపీ ప్రజలకు మంచి భవిష్యత్ రాబోతోంది అంటూ జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పొత్తులలో భాగంగా సీట్లు ఆశించి, రాని వారికి భవిష్యత్తులో న్యాయం చేస్తామన్నారు. పోలీసుల నిర్లక్ష్యం వల్ల సభలో చాలా ఇబ్బందులు వచ్చాయని మండిపడ్డారు. పవన్ కల్యాణ్ నాలుగేళ్ల కృషికి ఆదివారం సభ వల్ల ఫలితం వచ్చిందని చెప్పారు. త్వరలోనే పవన్ ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని మనోహర్ అన్నారు.

# బ్రేక్ ఫాస్ట్ విత్ కార్యక్రమంలో యువనేత లోకేష్

● సంపద సృష్టించి సంక్షేమం అందించడం చంద్రబాబుతోనే సాధ్యం ● ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం ● ప్రతిపక్ష నేతలను తిట్టేవారికే వైసిపి టిక్కెట్లు ● అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి పనులు ప్రారంభిస్తాం



మంగళగిరి నుంచి ప్రత్యేక ప్రతినిధి : అప్పులతో కాకుండా అభివృద్ధి చేసి రాష్ట్ర ఆదాయం ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలన్నది తెలుగుదేశం పార్టీ విధానమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన నేపథ్యంలో మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరు మిడ్ వ్యాలీ సిటీలో బ్రేక్ ఫాస్ట్ విత్ లోకేష్ అనే కార్యక్రమంతో యువనేత ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ 2014లో చంద్రబాబునాయుడు సున్నాతో పాలన ప్రారంభించారని, గత అయిదేళ్లలో జగన్ విధ్వంస పాలన కారణంగా 30ఏళ్లు వెనక్కివెళ్లిందని చెప్పారు. అయినప్పటికీ రాష్ట్రాభివృద్ధికి అవసరమైన సమగ్ర ప్రణాళిక తమ వద్ద ఉందని తెలిపారు. పరిశ్రమలు రప్పించడం ద్వారా లక్షల ఉద్యోగాలు కల్పిస్తే రాష్ట్ర ఆదాయం రెట్టింపు అవుతుందని, చంద్రబాబు ఆలోచనల మేరకు 20లక్షలు ఉద్యోగాలు కల్పించడం ద్వారా రెండున్నర రెట్లు పెరుగుతుందని చెప్పారు. ఆదాయం పెంపుదల ద్వారా ఇప్పటికంటే మెరుగైన సంక్షేమాన్ని ప్రజలకు అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి విద్యావంతులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉంది. జగన్ మూడు ముక్కలాటతో తీవ్రంగా నష్టపోయాం. అటు విశాఖ, ఇటు అమరావతి, కర్నూలు ఏదీ అభివృద్ధి చెందలేదు. రాష్ట్రంలో పరిస్థితులు బీహార్ కంటే దారుణంగా తయారయ్యాయి. పాలనా సౌలభ్యం కోసం ఒకేచోట రాజధాని ఏర్పాటుచేసి, అభివృద్ధిని వికేంద్రీకరించాలన్నది టిడిపి విధానం. గతఅయిదేళ్లుగా ప్రజారాజధాని అమరావతిలో ఆగిపోయిన పనులన్నింటినీ అధికారంలోకి వచ్చాక ప్రారంభిస్తాం. వచ్చే 10 ఏళ్లలో సమర్థమైన ప్రభుత్వం ఉంటేనే ఈ కష్టాల నుంచి గట్టెక్కగలం. రాష్ట్రంలో ప్రతి గడపకు సురక్షితమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటాం. జగన్ పాలనలో రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లాయి. చంద్రబాబు మొదలుపెట్టిన పనులు కొనసాగించి ఉంటే లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేవి. రెండు నెలలు ఓపిక పడితే ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటై రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టిస్తాం. భావప్రకటన స్వేచ్ఛను వైసీపీ ప్రభుత్వం కాలరాసింది. సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలు వెల్లడించిన మహిళలపై పేటిఎం బ్యాచ్ అసభ్యకరమైన కామెంట్స్ పెడుతున్నారు, వారిపై ఎలాంటి చర్యలు లేవు. నా తల్లిని కూడా అవమానించారు. మహిళలను గౌరవించే విధంగా విద్యావ్యవస్థలో మార్పులు తీసుకువస్తాం. చంద్రబాబును అసెంబ్లీ సాక్షిగా నారాయణస్వామి అసభ్య పదజాలంతో అవమానిస్తే ముఖ్యమంత్రి కనీసం స్పందించలేదు. పైగా ప్రతిపక్షనేతలను బాగా తిడితేనే టిక్కెట్లు ఇస్తామని జగన్ నిస్సిగ్గుగా ఆ పార్టీవారికి చెబుతున్నారు. ఇటువంటి వారికి ఓటుతోనే ప్రజలు బుద్ధిచెప్పాల్సి ఉంది. వివేకా హత్య కేసులో నారాసుర రక్త చరిత్ర అంటూ దుష్ప్రచారం చేశారు. ఇవాళ ఆయన సొంత కూతురే వివేకాను ఎవరు చంపారో వెల్లడించారు.

# లోక్‌సభ ఎన్నికల బరిలో షర్మిల.. కడప నుంచి పోటీ?



● త్వరలో కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థుల జాబితా విడుదల ● లిస్ట్‌లో ఫస్ట్ పేరు పీసీసీ చీఫ్‌దేనట! ● మంగళవారం జరిగే పార్టీ మీటింగ్ తర్వాత స్పష్టత

అమరావతి: లోక్ సభ ఎన్నికల బరిలో ఏపీ నుంచి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పోటీ చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. కడప ఎంపీ అభ్యర్థిగా షర్మిల నిలబడనున్నారు. ముఖ్యమంత్రి జగన్ ను ఇరకాటంలోకి నెట్టేందుకు కాంగ్రెస్ హైకమాండ్ పెద్దలు ఈ ఆలోచన చేసినట్లు సమాచారం. ఏఐసీసీ వర్గాలు ఈమేరకు షర్మిలపై ఒత్తిడి తెచ్చాయని తెలుస్తోంది. జగన్ ను ఆయన సొంత ఇలాఖాలోనే దెబ్బ కొట్టాలని, అందుకు షర్మిలను పోటీలో నిలబెట్టడమే మార్గమని పలువురు నేతలు అభిప్రాయపడ్డారట. ఏఐసీసీ నేతల ఒత్తిడి నేపథ్యంలో కడప ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు షర్మిల అంగీకరించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దీనిపై ఒకటి రెండు రోజుల్లో ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంగళవారం కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ మీటింగ్ ఉన్న విషయం తెలిసిందే. ఈ మీటింగ్ తర్వాత ఏపీ, తెలంగాణ నుంచి లోక్ సభ బరిలో నిలిచే పార్టీ అభ్యర్థుల పేర్లపై స్పష్టత వస్తుందని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 25న లోక్ సభ అభ్యర్థుల జాబితాను ఏపీసీసీ విడుదల చేయనుందని, అందులో తొలి పేరు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలదేనని చెప్పాయి. కాగా, కడప నుంచి వైసీపీ అభ్యర్థిగా వైఎస్ అవినాశ్ రెడ్డికి జగన్ టికెట్ ఇచ్చారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాశ్ రెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ ఆరోపణలు అవినాశ్ రెడ్డిపై వ్యతిరేకత పెంచి ఓటర్లు కాంగ్రెస్ ను ఆదరిస్తారని హైకమాండ్ భావిస్తోందని సమాచారం. మరోవైపు, వైఎస్ షర్మిల వైజాగ్ నుంచి లోక్ సభకు పోటీ చేస్తారని ఇటీవల ప్రచారం జరిగింది. తాజాగా ఆమె కడప ఎన్నికల బరిలో నిలుస్తారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఒకటి రెండు రోజుల్లో ఈ విషయంపై కాంగ్రెస్ స్పష్టతనిచ్చే అవకాశం ఉంది. ఏపీలో జగన్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ వేర్వేరు కాదని, ఆ రెండు పార్టీలు ఒకే ఒరలో రెండు కత్తులు అని ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ చిలకలూరిపేటలో వ్యాఖ్యానించడం తెలిసిందే. ఆ రెండు పార్టీల నాయకత్వం ఒకే కుటుంబం నుంచి వచ్చిందన్న విషయం మర్చిపోకూడదని అన్నారు. వైసీపీ తన వ్యతిరేక ఓటును కాంగ్రెస్ కు మళ్లించేందుకు ప్రయత్నిస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. దీనిపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. అటు జగన్ ను, ఇటు బాబును రెండు పంజరాల్లో పెట్టుకుని ఆడిస్తున్న రింగ్ మాస్టర్ బీజేపీ అని షర్మిల విమర్శించారు. పదేళ్లు రాష్ట్ర వినాశనంలో ముఖ్య పాత్ర పోషించి, ఇప్పుడు నా మీద దాడులా? కాంగ్రెస్, వైసీపీ ఒకటే అని కూతలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లుగా జగన్ తో అంటకాగుతూ, వాళ్ల అరాచకాలను అడ్డుకోకుండా, పైగా వారికి అడ్డగోలు సహాయసహకారాలు అందించింది ఎవరు? ఇంకా నాశనం చేసుకోండి, ఇంకా అప్పు తెచ్చుకోండి అంటూ తెరచాటు స్నేహం నడిపింది ఎవరో, దత్తపుత్రుడు అన్నది ఎవరినో?. అంటూ షర్మిల నిలదీశారు.

## ప్రజాగళం పేరుతో మరిన్ని సభలు



అమరావతి: తెలుగుదేశం అధినేత చంద్రబాబును ఆ పార్టీ సీనియర్ నేతలు ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. ఆదివారం ప్రజాగళం సభ జరిగిన తీరుపై చంద్రబాబు సమీక్షించారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో కార్యాచరణపై చర్చించారు. ప్రజాగళం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సభలు నిర్వహించాలని తెదేపా నిర్ణయించింది. పల్నాడులో ప్రధాని మోదీ పాల్గొన్న సభను విఫలం చేయాలని పోలీసులు అనేక ప్రయత్నాలు చేశారని.. ఈ సందర్భంగా చంద్రబాబు దృష్టికి నేతలు తీసుకెళ్లారు. పోలీసుల ప్రయత్నాలను ప్రజలు తిప్పి కొట్టారని తెలిపారు. అధికార పార్టీ ఒత్తిడితో సభకు పోలీసులు అనేక ఆటంకాలు కలిగించారని విమర్శించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా రానున్న ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయాన్ని ఆపలేరని స్పష్టం చేశారు.

## ఏపీపీఎస్సీ చైర్మన్‌గా కొనసాగే అర్హత లేదు



అమరావతి: ఏపీపీఎస్సీ 2018లో నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను ఏపీ హైకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే. జవాబు పత్రాలను పలుమార్లు మూల్యాంకనం చేయడంపై విపక్షాలు మండిపడుతున్నాయి. ఈ క్రమంలో టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఏపీపీఎస్సీ చైర్మన్ గా కొనసాగే అర్హత గౌతమ్ సవాంగ్ కు లేదని స్పష్టం చేశారు. మా వద్ద ఉన్న ఆధారాలతో వస్తా... మీడియా సమక్షంలో సవాంగ్ చర్చకు సిద్ధమా? అని పట్టాభి సవాల్ విసిరారు. తప్పు చేసి కూడా ఇంకా బుకాయిస్తున్నారని మండిపడ్డారు. గవర్నర్ తొలగించకముందే సవాంగ్ రాజీనామా చేయాలని పట్టాభి డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్షకు సంబంధించి 2021 డిసెంబరు నుంచి 2022 ఫిబ్రవరి మధ్య మాన్యువల్ వాల్యుయేషన్ జరిగిందనడానికి ఆధారాలు కూడా ఉన్నాయని, వాల్యుయేషన్ తర్వాత కోర్టును కూడా తప్పుదోవ పట్టించాలని చూశారని పట్టాభి విమర్శించారు. 2022 మార్చి 25 తర్వాతే మాన్యువల్ మూల్యాంకనం జరిగినట్టు రెండు సార్లు కోర్టుకు తప్పుడు అఫిడవిట్ ఇచ్చారని ఆరోపించారు.

## పేట సభలో మైక్ ఎందుకు ఆగిపోయిందో



అమరావతి:ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడ్డాక నిన్న ఆదివారం నాడు చిలకలూరిపేట నియోజకవర్గంలోని బొప్పూడి వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించడం తెలిసిందే. ఈ సభలో ప్రధాన వక్తలు ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ మాట్లాడుతుండగా మైక్ పలుమార్లు వినిపించలేదు. దీనిపై టీడీపీ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు స్పందించారు. చిలకలూరిపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రజాగళం సభ అంచనాలకు మించి విజయవంతమైందని అన్నారు. కూటమి ఏర్పడిన తర్వాత చిలకలూరిపేటలో జరిగిన ఈ తొలి సభ చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. కాగా, ఈ సభలో ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ మాట్లాడేటప్పుడు పలుమార్లు కరెంట్ పోయిందని ప్రత్తిపాటి పుల్లారావు వివరించారు. ఉద్దేశపూర్వకంగానే ఇలా జరిగి ఉండొచ్చని వక్తలు తమ అభిప్రాయం వ్యక్తం చేశారని ఆయన వెల్లడించారు.

## సీఎంవో నుంచి మల్లెల రాజేష్‌కు పిలుపు



చిలకలూరిపేట నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రతిష్టను మరింతగా పెంచేందుకు, పార్టీకి జవసత్వాలు అందించి బలోపేతం చేసే దిశగా పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోనుంది. ఎన్నికలకు కొంత సమయం ఉండటంతో పార్టీలో కొనసాగుతున్న విభేదాలకు చెక్ పెట్టే విధంగా ప్రణాళికలు రచించినట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే చిలకలూరిపేట సమన్వయకర్తగా వ్యవహించిన మల్లెల రాజేష్నాయుడును పార్టీ అధిష్టానం తిరిగి పార్టీ పగ్గాలు అందించే విధంగా చర్యలకు ఉపక్రమించినట్లు అందుతున్న సమాచారం మేరకు తెలిసింది. ఇందులో భాగంగానే సోమవారం మల్లెల రాజేష్నాయుడుకు సీఎంవో నుంచి పిలువు వచ్చింది. ఆయన కార్యక్రమలన్ని రద్దు చేసుకొని తాడేపల్లికి వెళ్లారు.

**వైఎస్సార్ సీపీలో ఏం జరిగింది.**

గత కొంతకాలంగా వైఎస్సార్ సీపీ పోరు వీధికెక్కింది. మల్లెల రాజేష్నాయుడును కాదని కొత్తగా గుంటూరు మేయర్ కావటి మనోహర్నాయుడును సమన్వయకర్తగా నియమించటంతో కార్యకర్తలు రగిలిపోయారు. పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపడుతూ ఆందోళనలు నిర్వహించారు. మల్లెల మద్దతుదారులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి, తమ నిరసనను బహుటంగా తెలిపారు. దీంతోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు తాము పార్టీకి, పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి ధిక్కార స్వరం వినిపించారు.

## ప్రధాని సభలో భద్రత వైఫల్యం



ఎల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని బొప్పూడి వద్ద నిన్న టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి ప్రజాగళం సభను నిర్వహించడం తెలిసిందే. పొత్తు ఏర్పడ్డాక జరిగిన మొదటి సభ కాగా, ప్రధాని నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. అయితే, ఈ సభలో పలు అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోవడం పట్ల టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి నేతలు నేడు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసి ఫిర్యాదు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరైన సభలో భద్రతా వైఫల్యాలు చోటుచేసుకున్నాయని, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి తీరు సరిగాలేదని వారు తమ ఫిర్యాదులో వివరించారు.సీఈవోకు ఫిర్యాదు చేసిన అనంతరం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మీడియాతో మాట్లాడారు. నిన్న చిలకలూరిపేట వద్ద నిర్వహించిన ప్రజాగళం సభ గురించి పోలీసులకు ముందే సమాచారం అందించామని స్పష్టం చేశారు. సభకు భద్రతా ఏర్పాట్లు చేయాలని ఈ నెల 12నే డీజీపీకి లేఖ రాశామని వెల్లడించారు. నిన్నటి సభ సందర్భంగా పోలీసులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించలేదని, సభకు వచ్చేవారిని రెండు కిలోమీటర్ల ముందే ఆపేశారని ఆరోపించారు. పల్నాడు ఎస్పీ వైసీపీ కార్యకర్తగా పనిచేశారు అని వర్ల రామయ్య ఘాటు విమర్శలు చేశారు. చిలకలూరిపేట సభను భగ్నం చేసేందుకు పల్నాడు ఎస్పీ తన వంతు తోడ్పాటు అందించాడని వ్యాఖ్యానించారు. సభను భగ్నం చేసేందుకు ఇంటెలిజెన్స్ డీజీ కూడా ప్రయత్నించారని ఆరోపించారు. ప్రధాని ప్రసంగించే మైక్ ఆగిపోవడమా? అని వర్ల రామయ్య ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, నలుగురు అధికారులపై ఆధారాలతో సహా సీఈవోకు ఫిర్యాదు చేశామని చెప్పారు. బాధ్యులైన వారిని ఎన్నికల విధుల నుంచి తొలగించాలని కోరామని వెల్లడించారు.

## ప్రజాసేవకే పునరంకితం : తమిళిసై



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ గవర్నర్ పదవికి రాజీనామా చేయడంపై స్పందించారు తమిళిసై సౌందరరాజన్. ప్రజా సేవ కోసం తిరిగి వెళ్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలందరికీ ఆమె ధన్యవాదాలు తెలిపారు. తాను ఎప్పటికీ తెలంగాణ ప్రజలకు సోదరినే అని చెప్పారు. తనపై చూపిన ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు అని తమిళిసై సౌందరరాజన్ తెలిపారు.కాగా, సోమవారం ఉదయం గవర్నర్ పదవికి తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పదవితో పాటు అదనపు బాధ్యతల్లో ఉన్న పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికీ కూడా రాజీనామా చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసేందుకు వీలుగా తమిళిసై రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు.తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సోమవారం ఉదయం గవర్నర్ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. అనంతరం రాజీనామాపై నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తమిళిసై సౌందరరాజన్ తమిళనాడు నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు సమాచారం. చెన్నై సెంట్రల్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో తమిళిసై సౌందరరాజన్ పోటీ చేసే అవకాశం ఉంది. సాయంత్రం 4 గంటలకు తమిళిసై చెన్నై వెళ్లారు.కాగా, తమిళనాడుకు చెందిన తమిళిసై సౌందరరాజన్ 2019 సెప్టెంబర్ 8న తెలంగాణ రాష్ట్రానికి గవర్నర్గా వచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రెండో గవర్నర్గా తమిళిసై బాధ్యతలు స్వీకరించారు. ఆమె ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అప్పటి సీఎం కేసీఆర్, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# కుంభకోణాలకు కేరాఫ్ కుటుంబ పార్టీలు

● తెలంగాణను దోచుకున్న వారిని ఎవ్వరినీ వదిలిపెట్టం ● తెలంగాణలో దోపిడీ సరిపోలేదని ఢిల్లీలో లిక్కర్ స్కామ్‌లకు పాల్పడుతున్నారు ● కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు ఒకటే ● ప్రధాని నరేంద్ర మోడీ

● జగిత్యాలలో తెలుగులో ప్రసంగాన్ని మొదలుపెట్టిన మోడీ



సూర్య జగిత్యాల ప్రతినిధి:దేశంలో ఏ కుంభకోణం జరిగిన దానికి కుటుంబ పార్టీలే కారణం అని కుటుంబ పార్టీలు అంటేనే కుంభకోణాలకు కేరాఫ్ అని కాంగ్రెస్ఆ టిఆర్ఎస్ పార్టీలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన తర్వాత తెలంగాణలో తొలిసారి నిర్వహిస్తున్న జగిత్యాల సభ ద్వారా.. కరీంనగర్, నిజామాబాద్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి ప్రధాని మోదీ ఎన్నికల శంఖాన్ని పూరించారు. 'నా తెలంగాణ కుటుంబసభ్యులందరికీ నమస్కారాలు' అంటూ తెలుగులో ప్రసంగాన్ని మొదలు పెట్టారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ పై విరుచుకుపడ్డారు. తెలంగాణలోని కాళేశ్వర ప్రాజెక్టులో భారీగా అవినీతి జరిగిందనీ, బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ ఎందుకు ఫిర్యాదు చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో కాలేశ్వరం ప్రాజెక్టులు చేసిన అవినీతి డబ్బు సరిపోలేదని ఆ కుటుంబంలోని వారు ఢిల్లీలో లిక్కర్ దందాలు చేస్తూ స్కాములకు తెర లేపారని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు కుటుంబ పార్టీలే నని స్కామ్ లు, కుంభకోణాలు తప్ప వీటికి ప్రజా సంక్షేమం తెలియదని మోడీ ఎద్దేవా చేశారు. దేశంలోని ప్రజలు అంటే ఈ పార్టీలకు చులకన అని, ఈ రెండు పార్టీలు తనను దూశించడమే ధ్యేయంగా పెట్టుకున్నాయని మోడీ అన్నారు. తెలంగాణను దోచుకున్నవారిని ఎవరినీ వదలం అంటూ మోడీ ఘాటుగా రియాక్ట్ అయ్యారు. పోలింగ్ రోజు దగ్గరపడుతున్న కొద్దీ తెలంగాణలో బీజేపీ ప్రభంజనం కనిపిస్తోందని, ఈసారి దేశంలో భారతీయ జనతా పార్టీ కి 400 సీట్లు వస్తాయని, ప్రజలందరూ సహకారంతో దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళ్లేలా అందరూ సహకరించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రక్షాళన అవుతాయని వ్యాఖ్యానించారు.పొరుగున ఉన్న కరీంనగర్ లోక్ సభ నియోజకవర్గంపై కూడా ప్రభావం చూపుతుందని, ప్రస్తుతం కరీంనగర్, నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గాలు బీజేపీ ఖాతాలో ఉన్నాయని అన్నారు. అంతకుముందు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లో జగిత్యాల చేరుకున్న మోదీకి పార్టీనాయకుల నంచి ఘనస్వాగతం లభించింది.

మోడీ తో పాటు వేదికపై

బిజెపి పార్లమెంట్ అభ్యర్థులు బండి సంజయ్, ధర్మపురి అరవింద్, గోమాస శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పైడి రాకేష్ రెడ్డి ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ప్రవీణ్, దుగ్యాల ప్రదీప్ కుమార్, రాష్ట్ర నాయకురాలు బొడిగ శోభ, బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావు, పెద్దపల్లి సిరిసిల్ల కరీంనగర్ నిజామాబాద్ జిల్లాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

### మోడీ సభలో సైడ్ లైట్స్

★మోడీ 39 నిమిషాల 58 సెకన్లు సభలో ఏకదాటిగా మాట్లాడారు.

★విఐపిలకు, ప్రజలకు వేరు వేరుగా భారీకేడ్లు ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులు పడ్డారు.

★మహిళలు శక్తి స్వరూపిణీలు అని మోడీ ప్రసంగిస్తుండగా గ్యాలరి లో అమ్మవారి వేష దారణలో ఉన్న కోరుట్ల మండలం వెంకటాపూర్ కు చెందిన చిన్నారిని చూస్తూ శక్తి స్వరూపిని తనను ఆశీర్వదిస్తుందని పేర్కొనడంతో ఒక్కసారిగా మీడియా కెమెరాలు అన్ని ఆ పాప వైపు తిరిగాయి.

★మీడియా కు కేటాయించిన గ్యాలరిలో సామాన్యులు ప్రవేశించి కుర్చీలు ఆక్రమించడంతో మీడియా ప్రతినిధులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు.

★సభ ముగిసిన తర్వాత తిరిగి వెళ్లే క్రమంలో దొంగలు తమ చేతివాటం ప్రదర్శించి పలువురి జేబుల్లో పర్సులు కొట్టేశారు.

★ఓ చైన్ స్నాచర్ మహిళ మేడలో చైన్ లాగి పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు.

★సభకు వచ్చిన వారు ఫ్యాన్ లు లేకపోవడంతో ఉక్కపోతను భరించలేకపోయారు

★త్రాగు నీటి ఏర్పాట్లు చేయకపోవడంతో దాహంతో అలమటించారు.

★కొందరు అభిమానులు చిన్నపిల్లలను తీసుకుని రావడంతో క్రిక్కిరిసి పోయిన సభా ప్రాంగణం లో ఇబ్బందులు పడ్డారు.

★మోడీ రాక ముందు మాట్లాడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్ ప్రసంగాలకు ప్రజల అరువులు, నినాదాలతో సభా ప్రాంగణం దద్దరిల్లి పోయింది.

### లిక్కర్ స్కామ్‌లో కమిషన్‌లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ప్రధాన నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ప్రచార సభల్లో విస్తృతంగా పాల్గొంటున్నారు. తాజాగా జగిత్యాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజలు చరిత్ర సృష్టిస్తారని, తెలంగాణ రాష్ట్ర వికాసం కోసం బిజెపికి ఓటు వేయాలని ప్రధాని నరేంద్ర మోడీ విజ్ఞప్తి చేశారు. ఇక ఇదే సమయంలో కవిత అరెస్టుపై మొదటిసారి స్పందించిన మోడీ ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ కుటుంబం అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీలు కలసి పనిచేస్తున్నాయని, రెండూ అవినీతి పార్టీలనీ, కుటుంబ పార్టీలనీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆరోపించారు. అవినీతి పార్టీలను తిరస్కరించాలని రాష్ట్ర ప్రజలను కోరారు.

దేశ అభివృద్ధి కోసం తాను నిరంతరం పరిశ్రమిస్తానని, కుర్చీ కోసం చూడకుండా ప్రజలకు లబ్ది చేకూర్చే నిర్ణయాలనే తాను తీసుకుంటానని చెప్పారు మోడీ.తెలంగాణ అభివృద్ధి కోసం గ్యారంటీ ఇస్తున్నట్లు హామీ ఇచ్చారు. అవినీతికి పాల్పడిన ఎవ్వరినీ తాను ఒదిలి పెట్టబోనని కూడా మోడీ హామీ ఇచ్చారు. జగిత్యాల విజయ సంకల్ప సభలో మాట్లాడుతూ, ప్రజలకు మేలు చేసే నిర్ణయాలే తాను, తీసుకుంటానని మోడీ స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు శక్తి పేరిట చేసిన ఆరోపణలను తిప్పికొడుతూ, ప్రతి మహిళలో, బాలిక లో తాను శక్తి ని దర్శిస్తానని, దేశంలో భారతమాత శక్తిని చూస్తాననీ వివరించారు.ప్రతిపక్షాల 'శక్తి' ఆరోపణల సవాలును తాను స్వీకరిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎవరైనా శక్తిని ఎలా నాశనం చేస్తారని ఆయన ప్రతిపక్షాలను ప్రశ్నించారు. ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్య ఉత్సవం మొదలయిందనీ చెబుతూ, ఈ నెలలోనే 5 సార్లు రాష్ట్రంలో పర్యటించినట్లు, రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికీ అభివృద్ధి చేరుతోందని గుర్తు చేసుకున్నారు. గత పదేళ్ళలో తెలంగాణాలో జరగాల్సినంత అభివృద్ధి చెందలేదని ఆరోపించారు.రాష్ట్ర పాలకుల అవినీతి డిల్లీ వరకు చేరిందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెసు కలసి ఉన్నాయని అన్నప్రధానమంత్రి, బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెసు పాలకులు మౌనం వహిస్తున్నారని అన్నారు?

కాళేశ్వరం అవినీతిపై కాంగ్రెసు మాట్లాడటం మానేసిందని చెప్పారు. నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి నుంచి పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులనుమోదీ ప్రజలకు పరిచయం చేశారు. తనతో మాట్లాడొచ్చు ట్విటర్ పై నమో -తెలుగు అకౌంటు కు వెళ్ళి తనతో తెలుగులో మాట్లాడవచ్చని పేర్కొన్నారు. వాటిలో లోపాలను చెప్పి తెలుగు నేర్చుకోవటంలో తనకు సాయం చేయాలని మోదీ కోరారు. రైతులు, యువతులు, మహిళలు, పేదల సంక్షేమంకోసం తాము చేస్తున్న కృషిలో కలసి రావాలని ప్రజలను కోరారు. తన సంభాషణాలు, ప్రసంగాలను నమో- తెలుగు ఆప్ లో వినాలని కోరారు.

## గులాబీ పంచన ప్రవీణ్ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ బీఎస్పీ మాజీ అధ్యక్షుడు, విశ్రాంత ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం ఎర్రవల్లిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సమక్షంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్కు కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆర్ఎస్పీతో పాటు బీఎస్పీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మద్దతుదారులు, అభిమానులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్లో చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, మర్రి జనార్దన్ రెడ్డి, గువ్వల బాలరాజు, బాల్క సుమన్తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. సామాజిక న్యాయం కోసమే తాను బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పారు. ఇటీవల బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. దీంట్లో భాగంగా నాగర్ కర్నూల్ నుంచి ప్రవీణ్ కుమార్ ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే, పొత్తును విరమించుకోవాల్సి రావడంతో మనస్తాపానికి గురైన ఆర్ఎస్పీ.. ఆ పార్టీకి రాజీనామా చేసి తాజాగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు.బీఆర్ఎస్ పార్టీలో చేరే ముందు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ప్యాకేజీల కోసం కాదు.. ప్రజా సేవ కోసమే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కేసీఆర్ నాయకత్వంలో పని చేసే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. తనను అక్కున చేర్చుకుని ఇంత దూరం నడిపించిన తెలంగాణ ప్రజానీకానికి పాదాభివందనాలు తెలిపారు ప్రవీణ్ కుమార్.తెలంగాణ వాదం, బహుజన వాదం రెండూ ఒక్కటే. ప్రాణహిత, గోదావరి నదులు కలిసినట్లు, కృష్ణా, తుంగభద్ర నదులు ఏ విధంగా కలుస్తాయో.. ఆ మాదిరిగానే తెలంగాణ వాదం, బహుజన వాదం ఒక్కటే. తరతరాలుగా అణిచివేతకు గురైన తెలంగాణకు కేసీఆర్ విముక్తి కల్పించారు. బహుజనులు కూడా అణిచివేతకు గురయ్యారు. వారికి విముక్తి కల్పించి వారిని వెలుగు వైపు నడిపించింది బహుజన వాదం అని ఆర్ఎస్పీ చెప్పుకొచ్చారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ గత పదేళ్లలో స్వర్ణయుగాన్ని చూసిందన్నారు ప్రవీణ్ కుమార్.

## చైత్యభూమిని సందర్శించిన అద్దంకి దయాకర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ ముంబైలోని అంబేద్కర్ సమాధిఐన చైత్యభూమిని సందర్శించారు. ఇట్టి కార్యక్రమం ముంబై మాల సేవా సంఘం (ఎంటిఎస్ఎస్), ముంబై తెలంగాణ బహుజన ఫోరం (ఎంటిబిఎఫ్) సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. ఆరంభంలో అద్దంకి దయాకర్, ఆయన సతీమణి చైత్యభూమి గర్భగుడిలోకి వెళ్లి భారతరత్న బాబాసాహెబ్ కు పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు రాజ్యాంగమే స్ఫూర్తియే కావున చైత్యభూమిని దర్శించడం తనకు చాలా స్పూర్తినిచిందన్నారు. ఐతే సమస్త భారతీయులకు ఆర్థిక సామాజిక న్యాయానికి కేంద్రం డాక్టర్ అంబేద్కర్ మహనీయుడేనని దయాకర్ కొనియాడారు. ఈ కార్యక్రమం ఎంటిఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి బత్తుల లింగం మాలజీ అధీనంలో జరగింది. అందమైన బుద్ధుడు అంబేద్కర్ తైలచిత్రం అద్దంకి దంపతులకు లింగం భేటీ ఇచ్చారు. ఇందులో ఎంటిఎస్ఎస్ నాయకులు కొం దూరు గంగాధర్, దేవుల పితాం బర్, జంబుక పోచయ్య, ఎంటిబి ఎఫ్‌కు చెందిన జక్కుల శ్రీశైలం పద్మశాలి, ఏల్డి రఘు పద్మశాలి, నరపాక లక్ష్మన్ మహా రాజ్, మర్రి సాయివికాస్, తేరా ఋషిబాబు, కార్మికనేత చౌవల్ రమేష్, గాయ కులు భీంరత్న మాలజీ, ఆత్మీయు లుగా తెలుగు ప్రముఖులు కంటే అశోక్, ఎలి జాల శ్రీనివాస్ తదితర అథితు లకు పుష్పగుచ్ఛా ఇచ్చి సన్మానించారు.

IIFL FINANCE గోల్డ్ లోన్స్

**PUBLIC NOTICE**

The branch of IIFL Finance Ltd. located at D No 9/14/1, 1st Floor, Gooty Road, Peapully Kurnool, Andhra Pradesh - 518221 India, will be Merging to below mentioned address with effect from 25th March, 2024.

**New Address: IIFL Finance Ltd., 8/36, 1st Floor, Dhone, Near HDFC Bank, Kothapeta, Kurnool, Andhra Pradesh. Contact No. 9494443921.**

**All existing services can be availed at the new Location.**

**పబ్లిక్ నోటీస్**

డోర్ నం : 9/14/1, 1వ అంతస్తు, గుత్తి రోడ్, పేపూల్లీ, కర్నూల్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ -518221 వద్ద గల ఐఐఎఫ్ ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్, క్రింద పేర్కొన్న చిరునామా వద్ద 25 మార్చి 2024 నుండి మెర్జ్ కానుంది.

**కొత్త చిరునామా: ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్, 8/36, 1వ అంతస్తు, డోన్, HDFC బ్యాంకు వద్ద, కొత్తపేట, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్. సంప్రదింపు నంబర్ : 9494443921.**

అమలులో ఉన్న ప్రస్తుత అన్ని సేవలను కొత్త ప్రదేశంలో పొందవచ్చు.

# మలుపులు తిరుగుతున్న లిక్కర్ స్కాం

● కుంభకోణంలో కవిత కీలకం ● అధికారిక ప్రకటన విడుదల చేసిన ఈడీ ● సోదాల సమయంలో కవిత బంధువులు ఆటంకం కలిగించారన్న ఈడీ ● కేటీఆర్, హరీష్ రావు ములాఖత్

● ఈడీపై సుప్రీంకోర్టులో కవిత పిటిషన్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు రోజురోజుకు మలుపులు తిరుగుతోంది.ఫలితంగా భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన సీనియర్ నాయకురాలు,శాసనమండలి సభ్యురాలు కవితకు మరిన్ని చిక్కులు ఎదురయ్యే అవకాశాలు ప్రస్ఫుటంగా ఉన్నాయి. ఈ కేసుకు సంబంధించి ఎంఎల్సీ కవిత అరెస్టుపై దర్యాప్తు సంస్థ అయిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ కేసులో దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 245 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్టు పేర్కొంది. ఢిల్లీ, హైదరాబాద్ ,చెన్నై, ముంబైతో పాటు పలు ప్రాంతాలో సోదాలు నిర్వహించామని వెల్లడించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటిఃవరకు 15 మందిని అరెస్ట్ చేశామని, మొత్తం రూ. 128.79 కోట్లు సీజ్ చేశామని వెల్లడించింది. మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్, విజయ్ నాయర్తో పాటు పలువురు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారని వివరించింది. ఈ నెల 23 వరకు కవితకు న్యాయస్థానం రిమాండ్ విధించిందని ఈడీ పేర్కొంది. ఢిల్లీ ప్రత్యేక కోర్టు కవితను ఏడు రోజుల కస్టడీకి అనుమతించిందని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ నెల 23వ తేదీ వరకు కవిత ఈడీ కస్టడీలో ఉంటుందని పేర్కొంది. కవిత ఇంట్లో ఈ నెల 15న సోదాలు నిర్వహించామని, ఆ సమయంలో కవిత బంధువులు ఆటంకం కలిగించారని ప్రకటనలో తెలిపింది. ఆప్ లీడర్లతో కలిసి కవిత అక్రమాలకు పాల్పడినట్లు తేలిందని ఈడీ ప్రకటించింది. రూ.100 కోట్ల మొత్తాన్ని ఆప్ నాయకులకు చేర్చడంలో కవిత కీలక పాత్ర పోషించారని ప్రకటనలో తెలిపింది.

**ములాఖత్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సోమవారం సాయంత్రం ఈడీ కార్యాలయానికి వెళ్లారు. ములాఖత్లో భాగంగా వీరిద్దరు కవితను ఈడీ కేంద్ర కార్యాలయంలో కలిశారు. కవితను ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు కలిసేందుకు కోర్టు అనుమతించింది. మరోవైపు కవితతో ములాఖత్ కోసం భర్త అనిల్ రాలేదు. ఆయనకూ ఈడీ నోటీసులు జారీ చేసింది. తాను విచారణకు హాజరు కాలేనని ఈడీకి లేఖ రాశారు. పది రోజుల వరకు ఈడీ కార్యాలయానికి రాలేనని లేఖలో పేర్కొన్నట్లుగా తెలుస్తోంది. అందుబాటులో ఉండి ఈడీ విచారణకు హాజరు కాలేదన్న అభిప్రాయం వస్తుందనే ఆయన ములాఖత్కు దూరంగా ఉన్నట్లుగా భావిస్తున్నారు.

**సుప్రీంకోర్టులో పిటిషన్ :** ఈ పరిణామాలు ఇలా ఉండగానే దర్యాప్తు సంస్థ ఈడీపై చర్యలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవిత పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీం కోర్టులో ఢిల్లీ లిక్కర్ కేసుకి సంబంధించి విచారణ జరుగుతుండగానే, అదే కేసులో తనను అరెస్టు చేశారని ఆమె ప్రస్తావించారు. తనను అరెస్ట్ చేయబోమంటూ గతంలో సుప్రీంకోర్టుకి ఈడీ అధికారులు తెలిపారని, సర్వోన్నత న్యాయస్థానానికి మాటిచ్చి తప్పారని తన పిటిషన్ లో పేర్కొన్నారు.

దర్యాప్తు సంస్థ ఈడీ కోర్టు ధిక్కరణకు పాల్పడిందని అన్నారు కవిత. ఈడీపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 19వ తేదీన ఆమె పిటిషన్ విచారణకు వచ్చే అవకాశం ఉంది.

# కాసానిని గెలిపిస్తాం

● చేవెళ్ల గడ్డపై మూడో సారి హ్యాట్రిక్‌గా బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం ● బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి :రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు ప్రకటించారు. చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తాం అని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గారి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శ్రీనగర్ కాలనీలోని నివాసంలో సోమవారం రంగారెడ్డి జిల్లా, వికారాబాద్ జిల్లాల ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఎవరు పార్టీని వీడిన చేవెళ్లలో బీఆర్ఎస్ జెండాను మూడోసారి ఎగురావేస్తాం అన్నారు. కార్యకర్తలు నిరుత్సాహపడకుండా గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ఎమ్మెల్యేలు అరికెపుడి గాంధీ, ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, యెగ్గే మల్లేశం, దయానంద్ గుప్తా, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, మహేశ్వర్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, యువ నేత కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి

● జాతీయ జర్నలిస్టు సంఘాల డిమాండ్

● కోల్ కతాలో ముగిసిన ఐఎఫ్ డబ్ల్యూజే సమావేశాలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దేశవ్యాప్తంగా పాత్రికేయులకు, పాత్రికేయేతర సిబ్బందికి మెరుగైన వేతనాల కోసం కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని పలు జాతీయ జర్నలిస్టు సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. నూతన వేజ్ బోర్డులో ప్రింట్ మీడియా జర్నలిస్టుతో పాటు ఎలక్ట్రానిక్, వెబ్, సోషల్ మీడియా జర్నలిస్టులను చేర్చాలని డిమాండ్ చేశాయి. సోమవారం కోల్ కతాలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స(ఐఎఫ్ డబ్ల్యూజే) రెండు రోజుల జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు ముగింపు సందర్భంగా ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స(ఐఎఫ్ డబ్ల్యూజే),పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్స్ ఫెడరేషన్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స (ఎన్ యూజే) తదితర సంఘాలతో కూడిన నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్సఆర్గనైజేషన్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు చెందిన దాదావు రెండు వందల మంది ప్రతినిధులు పాల్గొన్నారు. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.1955 నాటి వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని సవరించి, ప్రింట్ మీడియాతో పాటు ఎలక్ట్రానిక్, వెబ్, సోషల్ మీడియాలను చట్టం పరిధిలోకి తీసుకురావాలని సమావేశం కోరింది. పార్ట్ టైం రిపోర్టర్లు, గ్రామీణ విలేకరులకు వేజ్ బోర్డు అమలు చేయాలని, జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సమావేశం డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో మీడియా సంస్థలు జర్నలిస్టులను చట్టవిరుద్ధంగా, అక్రమంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నాయని ఆరోపిస్తూ ,ఈ అక్రమ తొలగింపులను సమావేశం తీవ్రంగా ఖండించింది. అక్రమ తొలగింపు చర్యలపై న్యాయ పోరాటం చేయడానికి జాతీయస్థాయి లీగల్ కౌన్సిల్ ను ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది. దేశవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల అక్రమ తొలగింపు కేసులు, వేజ్ బోర్డు కేసులను లీగల్ కౌన్సిల్ కు అప్పగించాలని తీర్మానించారు. ప్రెస్ కౌన్సిల్ స్థానంలో జాతీయ స్థాయిలో మీడియా కౌన్సిల్ ఏర్పాటు చేయాలని, మీడియా కౌన్సిల్ కు అధికారాలను కల్పించి వివిధ జాతీయ స్థాయి జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలని సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అదేవిధంగా జాతీయ స్థాయిలో జర్నలిస్టులకు పెన్షన్ విధానం తీసుకురావాలని, వివిధ రాష్ట్రాలలో జర్నలిస్టు సంక్షమ నిధిని ఏర్పాటు చేయాలని సమావేశం కోరింది. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలలో జర్నలిస్టుల సమస్యలపై ఆయా రాష్ట్రాల ప్రతినిధులు నివేదికలు సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులుఎదుర్కొంటున్న పలు సమస్యలు, గ్రామీణ జర్నలిస్టుల స్థితి గతులు, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు తదితర సమస్యలపై ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య నివేదించారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే సెక్రటరీ జనరల్ విపిన్ దులియా,

ఎన్ యూజే అధ్యక్షుడు అశోక్ మాలిక్, సెక్రటరీ జనరల్ శర్మ పీటీఐ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఇందుకాంత్ దీక్షిత్, ప్రధాన కార్యదర్శి బలరాం సింగ్ దహియా, ఐఎఫ్ డబ్ల్యూజే ఉపాధ్యక్షులు విశ్వదేవ్ రావు, మోహన్ కుమార్, సంతోష్ చతుర్వేది, అతుల్ పాల్, విజయ్ పాల్(త్రిపుర),సంతోష్ మధుకర్(బీహార్) తదితరులు పాల్గొన్నారు. సమావేశాల అనంతరం జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు కోల్ కతాలోని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా(పీటీఐ) కార్యాలయాన్ని సందర్శించారు.

पावरग्रिड POWERGRID

ప్రకటన

1. అసలైన DOCO నుండి 31-03-2024 వరకు ట్రాన్స్‌మిషన్ టారిఫ్‌ని నిర్ణయించడానికి CERC (వ్యాపార ప్రవర్తన) నిబంధనలు, 2023 మరియు CERC (నిబంధనలు మరియు షరతులు) నిబంధనలు, 2019 యొక్క రెగ్యులేషన్ 23 ప్రకారం ఆమోదం (765kV Spare కోసం 1-ph) 765kV చిలకలూరిపేట సబ్‌స్టేషన్‌లో రియాక్టర్ యూనిట్ మరియు అసెట్-2: దక్షిణ ప్రాంతంలోని 765kV చిలకలూరిపేట సబ్‌స్టేషన్‌లో బస్ రియాక్టర్‌గా స్విచ్చబుల్ లైన్ రియాక్టర్‌ను ఉపయోగించడానికి NGRని దాటవేసే పథకం.
2. పైన పేర్కొన్న ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ యొక్క లబ్ధిదారులు:
(i) TANGEDCO (ii) PCKL (iii) BESCOM (iv) GESCOM (v) HESCOM. (vi) మెస్కామ్ (vii) CESC (viii) KSEB (ix) TSSPDCL (x) TSNPDCL (xi) పుదుచ్చేరి విద్యుత్ శాఖ (xii) గోవా విద్యుత్ శాఖ (xiii)APSPDCL (xiv)APEDCL (xv)APCPDCL
3. టారిఫ్ వివరాలు:

2018-13 టారిఫ్ బ్లాక్ కోసం ప్రసార టారిఫ్ (రూ. లక్షలలో)

| అస్తి | ఆమోదించబడిన ఖర్చు (RCE) | doco వరకు ఖర్చు అవుతుంది | ట్రాన్స్‌మిషన్ టారిఫ్ | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 | 2023-24 |
| అస్తి -1 | 824 | 689.41 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 68.46 |
| అస్తి -2 | 122 | 68.79 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 12.53 |

4. టారిఫ్ నిర్ణయం కోసం చేసిన దరఖాస్తు కాపీని దరఖాస్తుదారు వెబ్‌సైట్ https://www.powergrid.in/en/ powergrid-southern-interconnector-transmission-system-limited లో పోస్ట్ చేయబడింది
5. దరఖాస్తులో ఉన్న సంకాన్ని నిర్ణయించే ప్రతిపాదనలపై ఏదైనా సూచనలు మరియు అభ్యంతరాలు ఉంటే, లబ్ధిదారుతో సహా ఎవరైనా సెక్రటరీ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్, 3 & 4వ అంతస్తు, చంద్రలోక్ బిల్డింగ్, జనపథ్, న్యూ ఢిల్లీ - 110 001 (లేదా కమిషన్ కార్యాలయం ఉన్న ఇతర చిరునామా), ఈ నోటీసును ప్రచురించిన 30 రోజులలోపు దాని కార్పొరేట్ కార్యాలయం చిరునామాలో దరఖాస్తుదారుకి ఒక కాపీని పంపండి.

స్థలం: సికింద్రాబాద్ సం/-
తేదీ : 13.03.2024 CEO (PSITSL)

పవర్ గ్రిడ్ సదరన్ ఇంటర్‌కనెక్టర్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ లిమిటెడ్
(భారత ప్రభుత్వరంగ ఎంటర్‌ప్రైజ్)
కార్పొరేట్ ఆఫీస్: "సౌదామిని" ప్లాట్ నెం. 2, సెక్టార్-29, గురుగ్రాం, హర్యానా - 122 001
రిజిస్టర్డ్ ఆఫీస్: బి-9, కుతుబ్ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, కట్వారియా సరాయ్, న్యూఢిల్లీ-110 016
వెబ్‌సైట్ : www.powergrid.in, CIN: L40101DL1989GOI038121

ఎ మహారత్న PSU

సూర్య
సంపాదకీయం
editpage@suryaa.com
విజయవాడ
మంగళవారం
19 మార్చి 2024



యువ శక్తి మానవ వనరులు అధికంగా ఉన్న యువ భారతంలో నేడు సంతానోత్పత్తి రేటు తగ్గుతోంది. దేశ జనాభా స్థిరీకరణ దశకు చేరుతోంది. న్యూక్లియర్ ఫ్యామిలీలు పుట్టగొడుగుల్లా విస్తరిస్తున్న వేళ జనన, మరణాల రేట్ల మధ్య అసమానతలు తగ్గుతున్నాయి. జననాల సంఖ్య తగ్గితే రేపటి యువ జనాభా పడిపోతూ, వయోవృద్ధుల జనాభా పెరుగుతుంది. సమాజంలో 60 ఏండ్ల వయసు దాటిన జనాభాను సీనియర్ సిటిజన్లు లేదా వయోవృద్ధులుగా పిలుస్తాం. 2021 గణాంకాల ప్రకారం ఇండియాలో 138 మిలియన్ల వయోజనులు ఉన్నారని, ఇందులో 67 మిలియన్ల పురుషులు, 71 మిలియన్ల మహిళలు (1,000 పురుషులు : 1,065 మహిళలు) ఉన్నారు. గత దశాబ్దకాలంలో వయోవృద్ధుల జనాభా 34 మిలియన్లు చేరగా, 2030 నాటికి 56 మిలియన్ల జనాభా పెరగవచ్చని తెలుస్తున్నది. 2011 - 2021 మధ్య వయోవృద్ధుల జనాభా 32.7 శాతం పెరుగగా (26.5 శాతం పురుషులు, 39.1 శాతం మహిళల జనాభా), సాధారణ జనాభా 12.4 శాతం మాత్రమే పెరగడం విశేషంగా గుర్తించాలి. 1961లో 60 ఏండ్లు దాటిన జనాభా 5.6 శాతం ఉండగా, 2021లో 13.1 శాతానికి చేరడం గమనించారు. కేరళ రాష్ట్రంలో అత్యధికంగా 16.5 శాతం వయోజనులు ఉండగా, అతి తక్కువగా బీహారులో 7.7 శాతం ఉన్నట్లు 2021 గణాంకాలు తెలుపుతున్నాయి.

వయోవృద్ధుల జనాభా పెరగడానికి కారణాలుగా ఆర్థిక వెసులుబాటు, వైద్యఆరోగ్య

## వయోవృద్ధుల భారాన్ని భారత్ భరించగలదా..!

వసతుల కల్పన, రవాణా వ్యవస్థలు సులభంగా అందుబాటులోకి రావడం లాంటి అంశాలు పేర్కొనబడినవి. ప్రస్తుతం దేశంలో 60 శాతం మరణాలు మధుమేహం, గుండెపోటు, హృద్రోగాలు, క్యాన్సర్ లాంటి నాన్-కమ్యూనికబుల్ (అంటువ్యాధులు కానివి) వ్యాధుల వల్ల జరుగుతున్నాయి. భారతంలో 45 ఏండ్లు దాటిన జనాభాలో 6 శాతం ఆహార సంక్షోభంలో కూరుకుపోయి ఉన్నారని తేలింది. పోషకాహార అభద్రత, వైద్య ఖర్చులు పెరగడం, ఆరోగ్య భీమా అవగాహన లోపించడం, రవాణా పరిమితులు, కుటుంబ సభ్యుల నిర్లక్ష్య ధోరిణి, ఆర్థిక బలహీనత లాంటి కారణాలతో వృద్ధుల బతుకులు గాల్లో దీపాలవుతున్నాయి. ఈ నేపథ్యంలో వయోవృద్ధుల జనాభాను కాపాడుకోవడానికి పక్కా ప్రణాళికల అవసరం పెరుగుతున్నది. జీవన ప్రమాణాలు, సగటు జీవితకాలం పెరుగుతున్న వేళ రిటైర్‌మెంట్ వయస్సు పెరగడంతో యువతతో పాటు వృద్ధులు కూడా పరిమితంగా అందుబాటులో ఉన్న ఉద్యోగ ఉపాధులకు పోటీ పడడం చూస్తున్నాం. పురుషులతో పోల్చితే మహిళల సగటు జీవితకాలం అధికంగా ఉంటున్నది. ఐరాస అంచనాల ప్రకారం 2050 నాటికి భారతదేశంలో మహిళా జనాభా 56 శాతం ఉండవచ్చని తెలుస్తున్నది. వృద్ధ మహిళలు భర్తల్ని కోల్పోయి తీవ్ర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు, అసమానతలతో సతమతం అవుతుంటారని వివరిస్తున్నారు. కొత్త మిలినియమ్ ప్రారంభ సంవత్సరాల్లో భారత్ పలు రంగాల్లో ముందడుగు వేస్తూనే ఉన్నది. గత రెండు దశాబ్దాల్లో భారతంలో 15-34 ఏండ్ల యువత నిరుద్యోగ సమస్య 17.7 శాతం నుంచి 22.8 శాతానికి పెరగడంతో పాటు మరో వైపు స్థూలకాయం పెరగడం సమాంతరంగా జరుగుతున్నాయని విశ్లేషించారు. యువశక్తి సద్వినియోగానికి అవసర విద్య, నైపుణ్యాల పెంపుపై ప్రభుత్వాలు పథక రచన చేయాలి. నేటి యువత ఆర్థికంగా, ఆరోగ్యకరంగా వెనుకబడే ఉన్నారు. ఇలాంటి నిస్సహాయ యువతరాన్ని సన్మార్గంలో పెడుతూ రేపటి ఆశాకిరణాలుగా నిలబెడుతూనే, వయోవృద్ధుల ఆరోగ్య భద్రతలకు పెద్దపీట వేయాలి. వయోవృద్ధుల హితం కోరుకునే రవాణా వ్యవస్థలు, వైద్య వసతులు, పోషకాహార భద్రత, మానవీయ కోణం కలిగిన సమాజ నిర్మాణం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, బాధ్యతగల పౌర సమాజం మీద ఉన్నది. వయోవృద్ధుల అనుభవా లను సమాజాభివృద్ధికి వినియోగించుకోవాలి. రాబోయే భవిష్యత్తులో వయోజనుల ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలను దృష్టిలో ఉంచుకొని మార్గనిర్దేశనం చేయాల్సి ఉంటుంది. నేటితరం అనుభవిస్తున్న ఆధునికజీవనశైలికా పునాదులు వేసిన నిన్నటి యువత, నేటి వయోజనుల సంపూర్ణ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రభుత్వాలు, పౌరసమాజం సమిష్టి కృషి చేయాలి. నేటి యువతే రేపటి వయోజనులని/వృద్ధులని మరువరాదు. పెద్దల దీవెనలతో యువత ముందడుగు వేస్తేనే నేటి యువతరం సుస్థిరాభివృద్ధి దిశలో నడుస్తుందనటంలో అతిశయోక్తి లేదు. నేటి బాలలే రేపటి యువకులు. నేటి యువతీయువకులే రేపటి వయోజనులు.

## సింగడు అద్దంకి వెళ్ళాడు ...వచ్చాడు

బీపీ సుగరు వ్యాధి ఉన్నరోగికి ఉప్పుకారం లెకుండా కనీశం నూనెకూడాలేకుండా నీళ్ళలోఉడకబెట్టి కూరచేస్తే ఎంత రుచిగాఉంటుందో ,అలాఉందినిన్న మోడీప్రసంగము. నిన్న ప్రధానిమోడీ బొప్పూడిదగ్గర సభలో మాట్లడుతూ కోటప్పకొండ దగ్గరున్న బ్రహ్మ విష్ణు మహేశ్వరుల ఆశీర్వాదం కావాలి అని మొదలు పెట్టాడు. కొటప్పకొండ చరిత్ర ఎమిటి ,? కొంతకాలం క్రిందట కోటయ్య అని ఆఒకవ్యక్తి ఈప్రాంతములో ఒకమహిళతో అక్రమసంబంధం పెట్టుకోగా , అమహిళ భర్త కోటయ్యను ఆకొండ ప్రాంతములో గొడ్డలితో నరికి చంపాడు . కొటయ్య సమాధికి ఆయనబంధువులు పూజలుచేస్తూ వచ్చారు . ఇది కాలక్రమేణా కోటప్ప కొండగా పేరుపొందింది. (ఆంధ్రుల సాంఘిక చరిత్రలో ..సురవరం ప్రతాపరెడ్డి ) ఇలాంటి అక్రమ సంభంధం చరిత్రను ఒక దేవుళ్ల మహిమగా చెప్పుకొవటం పెద్ద తప్పు. నిన్న జరిగిన మోడీ సభలో రాష్ట్రానికి తాము ఏమి చేస్తామో, ఏమి ఇస్తామో చెప్పలేదు. 2019లో తానుప్రారంభం చేసిన అమరావతి నాశనం అయితే దాన్ని గురించి ఒక్కమాట మాట్లాడలేదు. పదిసంవత్సరాలక్రితం ఇతరదేశాలలోఉన్ననల్ల డబ్బుతెచ్చి ఒక్కొ మనిషికి 15 లక్షలు ఇస్తానన్నసంగతి మరచిపోయాడు. విద్యావ్యవస్తను మతమయం చెయ్యటంగురించి ఆఊసేలేదు. రాజ్యాంగమునుండి లౌకికవాదాన్ని తొలగిస్తారన్న భయాన్ని తొలగించలేదు . మోడీప్రసంగము చప్పగావుంది.

సభకి పదిలక్షలమంది వచ్చిఉండవచ్చు. కానీవారు అనుకున్నవిధంగా మోడీ ఉపన్యాసం లేదు .జగన్ పేరుఎత్తలేదు. బహుశా జగన్ అంటే మోడీకికూడా భయమా !అని జనం అనుకుంటున్నారు .టిడిపి , జనసేన కలసి బిజెపి తో పెట్టుపెట్టుకుంది, జగన్ రాబొయే ఎన్నికలల్లో ఎరకమైన ఇబ్బందులుకలిగిస్తాడో బయపడి ,అందుకని బీజేపీతో జతకట్టారు. మరి మోడీగారు ఆఊసే ఎత్తలేదు. హత్యానేరంలో అనుమానంగా ఉన్నవ్యక్తిని కర్నూలులో సిబిఐ పట్టుకోడానికి వస్తే చేతగాక వెనక్కిపోయారు. దేశంలోనే అత్యంత ఉన్నతమైన వ్యవస్త సిబిఐ. అలాంటి వ్యవస్థకి ఆటంకం కలిగించిన రాష్ట్ర ప్రభుత్వంపై మోడీ ఒక్కమాట మాట్లాడలేదు. రాష్ట్రంలో ఒక్కశాతం కూడా ఓట్లులేని బిజెపి ని ఏపీ ప్రజలు ఎలా ఆదరిస్తారు ?బిజెపి పొత్తు దృతరాష్ట్ర కౌగిలి కాకూడదు .దత్తపుత్రుడిని ఆసభలో ఒక్కమాటకూడా అనలేదు. విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి ఊసే ఎత్తలేదు. కేంద్ర ప్రభుత్వ సంస్థలైన రయిల్వే , టెలికం , ఓడరేవులు , ఇన్సూరెన్స్ , బ్యాంకులు ప్రవేటుపరం గురించి ఒకమాట మాట్లడలేదు. అమరావతిని రాష్ట్రప్రభుత్వము సర్వనాశనం చేస్తే దానిగురించి మాట్లడలేదు. ప్రశ్నిస్తే కేసులూ , అరెస్టుల పై మాట్లడలేదు. ఇంకా మాట్లాడతాడు అనుకున్నవి ఒక్కటికుడా మాట్లడలేదు. కేంద్రములో ఎన్‌డిఏ ప్రభుత్వానికి 400 కి పయిగా సీట్లు వచ్చేందుకు మాకు ఓట్లు వెయ్యండి అని చెప్పాడు .అసలు ఎందుకువెయ్యాలో చెప్పలేదు . రాష్ట్రప్రజలు బిజెపి తో ఎందుకు పొత్తుపెట్టుకుంటున్నారో ఆప్రయోజనం గురించి ఒక్క మాటకూడా మాట్లాడలేదు. "సింగడు అద్దంకి వెళ్లాడు ..వచ్చాడు " అన్న సామెత గుర్తొస్తుంది.

**నార్నెవెంకటసుబ్బయ్య , 9290617819**

# నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు

- అన్ని వర్గాలకు సమన్యాయం చేశామని జగన్ డప్పు
- 60%గా ఉన్న బీసీలకు 48 సీట్లు కేటాయించడం సామాజిక న్యాయమా?
- 5%గా ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి 49 సీట్లు కేటాయించడం ఎక్కడి న్యాయం
- అన్ని పార్టీలు బలిజలకు సీట్లు ఇస్తుంటే.. జగన్ రెడ్డి మొండిచేయి
- అసెంబ్లీతోపాటు పార్లమెంట్ సభ్యుల ఎంపికలో కనిపించని జగన్మోహన్ రెడ్డి సమన్యాయం



**సి.రామచంద్రయ్య**
**శాసనమండలి సభ్యులు**
**ఏపి శాసనమండలి-**
**అమరావతి**

నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అంటే ఇదేనేమో! వైఎస్ జగన్మోహన్ రెడ్డి తమ అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన అనంతరం ఆ పార్టీ 'సామాజిక న్యాయం' చేశామని, దేశ చరిత్రలోనే సిఎం జగన్ సరికొత్త రికార్డు సృష్టించారని, అన్ని వర్గాలకు సమన్యాయం చేశామని చాటుకోవడం.. పిల్లి కళ్లు మూసుకుని పాలు త్రాగుతూ తననెవరూ చూడలేదని అనుకోవడం లాగే ఉంది. రాష్ట్రంలో కేవలం 5%గా ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి 49 సీట్లు కేటాయించి, 52 నుంచి 60%గా ఉన్న బీసీలకు 48 సీట్లు కేటాయించడాన్ని సామాజిక న్యాయం అంటారా? లేక సామాజిక అన్యాయం అంటారా? ఇక రాయలసీమతోపాటు గ్రేటర్ రాయలసీమలో దాదాపు 20%గా ఉన్న బలిజ సామాజిక వర్గానికి ఒక్క సీటు కూడా కేటాయించకపోవడాన్ని ఏమనాలి?

1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుంచి సంప్రదాయంగా తిరుపతి, చిత్తూరు, రాజంపేట వంటి స్థానాల్లో బలిజలకు అన్ని పార్టీలు సీట్లు ఇస్తుంటే.. జగన్ రెడ్డి వారికి మొండిచేయి చూపడాన్ని సామాజిక న్యాయం అనాలా? అన్ని వర్గాలకు సమన్యాయం చేశారని సంబర పడాలా? చివరకు నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో కూడా బలిజలకు సీట్లు ఇవ్వకుండా ద్రోహం చేసిన జగన్ రెడ్డి బలిజ ద్రోహిగా మిగిలిపోతారు. ఈ అవమానాన్ని బలిజలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరు. అసెంబ్లీతోపాటు పార్లమెంట్ సభ్యుల




ఎంపికలో కూడా జగన్మోహన్ రెడ్డి సమన్యాయం పాటించలేదు. రాజంపేట లోక్‌సభకు ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్ రాజశేఖర రెడ్డిలు బలిజ అభ్యర్థుల్ని నిలబెట్టేవారు. కానీ, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ స్థానాన్ని కూడా సొంత సామాజిక వర్గానికి కట్టబెట్టుకొన్నారు. ఇలా ఒక ప్రాంతానికి చెందిన బలమైన సామాజిక వర్గాన్ని రాజకీయంగా దూరం చేసుకోవడం అంటే తమకు తాము రాజకీయ సమాధి నిర్మించుకోవడమే. ఇప్పటికైనా వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పార్టీ అభ్యర్థుల జాబితాలో బలిజలకు స్థానం కల్పించాలి. లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు.

# బీజేపీకి కీలకంగా మారిన - దక్షిణ భారత సీట్లు

- కేరళ, తమిళనాడులలో ఎక్కువ సీట్ల కోసం ప్రయత్నం
- బీజేపీ ప్రభుత్వం దక్షిణ భారతం పై వ్యతిరేకత చూపిస్తుందన్న వాదనలు
- మోడీ కి ప్రత్యామ్నాయ అభ్యర్థి కనిపించడంలే
- బిజేపీ పాలన లో చేసిన వాగ్దానాలు చేయలేదు
- పదేళ్ళుగా అములు చేసిన పథకాలే విజయతీరాలు చేరుస్తాయని ఆశ

**- కిరణ్ ఫిషర్**
**7989381219**

2024 దేశంలో జరిగే లోక్ సభ ఎన్నికల నగారా మోగింది, ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీలు ప్రజలకు తాయిలాలు ఇచ్చే క్రమంలో చాలా బిజీగా అయిపోయారు, ఇదే క్రమంలో అటు బీజేపీ ఈ సారి ఎన్నికల్లో కనీసం 400 సీట్లకు పై మాటే రావాలని వస్తాయి అనీ నొక్కి వక్కాణించి మరీ చెబుతున్నారు, వివిధ రాజకీయ పార్టీల కూటమి సహకారం తో బీజేపీ విశ్వ ప్రయత్నాలు చేస్తుంది అని చెప్పాలి. అదేవిధంగా అటు ఇండియా కూటమి కూడా మోడీని అధికారం నుండి దించాలి అని పెద్ద ఆశయంగా పనిచేస్తున్నది, మరోక విషయంగా మోడీ కి ఇప్పుడు ప్రత్యామ్నాయంగా పోటీలో నిలబడే అభ్యర్థి కనబడటం లేదు.

పోటీ తీవ్రత ఎంత: దేశంలో అటు ఎన్డీఏ కూటమి లో 39 పార్టీలు, ఇండియా కూటమి లో 29 పార్టీలు లు పోటీపడుతున్నాయి కాంగ్రెస్ కలుపుకొని, కొన్ని తటస్థ పార్టీ లు కుడా కుటమిట్లలో చేరకుండా ఉన్నాయి, ఇండియా కూటమి ప్రత్యర్థి అయిన మోడీ నీ ఓటమి పాలు చేసే విధంగా ప్రయత్నంలో మునిగారు మోడీ పాలన లో చేసిన వాగ్దానాలు చేయలేదు అని దేశంలో నిరుద్యోగుల నియామకాలు చేపట్టలేదు అని, బీజేపీ ముస్లిం వ్యతిరేక నినాదాలు కు మీద గళం విప్పుతున్నారు, బీజేపీ అటు మీడియా రంగాన్ని రీసెర్చ్ ఇన్స్టిట్యూట్స్ లపైన నిర్బంధాలు విధిస్తున్నారు అని ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది అని, మోడీ అధికారాన్ని ఉపయోగించుకొని ప్రతిపక్షాన్ని దెబ్బతీయాలని చూస్తుంది అని ఇండియా కూటమి అంటుంది. ముఖ్యంగా బీజేపీ వచ్చి పదేళ్ళు గడిచిన వాళ్ళు పెట్టిన పథకాలు తీసుకున్న నిర్ణయాలు బీజేపీ ని మర ల గెలిపిస్తయ అనేది చూడాలి, బీజేపీ ఒక క్రమ పద్ధతి లో వెళ్తున్నారు అని చెప్పవ్చును, వల్ల స్థానాన్ని మరల నిలబెట్టుకోవటం కోసం ఒక గట్టి నాయకత్వాన్ని నిర్దేశం తో వెళ్తున్నాయి అని చెప్పొచ్చు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ఘనమైన విజయాన్ని సాధించంది ముఖ్యంగా హిందీ లాంటి రాష్ట్రాలలో) అందులో గుజరాత్, మహారాష్ట్ర లు ఉన్నాయి. మనం ముందే చెప్పుకోవచ్చు బీజేపీ ఉత్తర భారతం లో బలంగా ఉంది అని, ఇంకా కేవలం వాళ్ళు పెంచుకోవడం కోసం దక్షిణ భారతం ని టార్గెట్ చేయడమే తరువయిగా మనం చెప్పవచ్చు, ప్రస్తుతం బీజేపీకి దక్షిణ భారత మొత్తం సీట్లలో 130 గాని వాళ్లకు 28 ముందే ఉన్నాయి, మిగతా వాటి మీద రాబట్టుకోవడం తరువాయి, ముఖ్యంగా మోడీ దక్షిణ భారతం లో టార్గెట్ చేసింది కేరళ,తమిళనాడు, లలో ఎక్కువ సీట్ల కోసం ప్రయత్నం చేస్తున్నాయి అని చెప్పవచ్చు, మోడీ తరుచూ ఈ రాష్ట్రాలకూ రావటం, వివిధ రకాల ప్రోజెక్ట్ల లను ప్రకటించడం

గమనిస్తూనే ఉన్నాం ఇదొక రాజకియ ఎజెండాగా మారింది, బీజేపీ ఇప్పుడు చాలా రాజకియ పార్టీ లలతో పొత్తు కుదుర్చుకోవడం చేస్తుంది, ఎన్డీఏ కూటమి ఆంధ్ర ప్రదేశ్ లో గట్టి ఒప్పందం క్కుర్చుకున్నారు అటు టీడీపీ నాయకుడు చంద్రబాబు నాయుడు మరియు జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ కూడా ఒక బలమైన అగ్రిమెంట్ చేసుకున్నారు అని చెప్పవచ్చు, అదేవిధంగా అటూ శిరోమణి అకాలీదళ్ కూడా (సాడ్) అటు రైతులకు మద్దతుగా ఉంది, అవకాగం కోసం చూస్తూ ఉంది సమయానికి అనుగునంగా నిర్ణయం తీసుకుంటుంది అని చెప్పచ్చు, అటు బీహార్ జనతాదళ్ నాయకుడు నితీష్ కుమారు కూడా ఎన్డీఏ లో చేరిపోయారు, అదేవిధంగా అటు కర్నాటక లో జనతాదళ్ పార్టీ (సెక్యులర్) కూడా ఎన్డీఏ లో చేరింది, కేవలం బీజేపీ ఇప్పుడు అటు ఒరిస్సా లోని బీజేడీ జయంత్ నాథ్ చౌదరి నడిపిస్తున్న అర్ ఎల్ డి, అధికార పార్టీ యుపి లో చేరడం జరిగింది, బీజేపీ ఇప్పుడు దక్షిణ భారత రాష్ట్రాలు తమిళనాడు, కేరళ, తెలంగాణ, మరియు ఆంధ్ర ప్రదేశ్, రాష్ట్రాలు రాష్ట్ర స్థాయి పార్టీ లు పరిపాలన చేస్తున్నాయి, ఆ పార్టీ లకు వివిధ రకాల నమ్మకాలు బీజేపీ పైన ఉన్నాయి, ముఖ్యంగా బీజేపీ ప్రభుత్వం దక్షిణ భారతం పై వ్యతిరేకత చూపిస్తుంది అని బీజేపీ కి తెలుసు, మనం చూస్కుంటే ఉత్తర భారతం హిందీ భాష దక్షిణ భారతం పైన రుద్దడం, తమిళనాడు 1950, 1960 లలో లోనే హిందీ భాష ను నేశిదించలి అని ఉద్యమాలు దక్షిణంలో చాలా జరిగాయి. ఇపుడు



ద్రావిడ పార్టీలు ముఖ్యనగ్ మంచి దమ్మున్న నాయకులు ఉన్నారు, అందులో అప్పట్లో ఎంజీ రామచంద్రన్ జయలలిత కరుణానిధి లాంటి మహోన్నత నాయకత్వం బలంగా ఉంది అని బీజేపీ గ్రహించింది, ద్రావిడ పార్టీల ఓటు బ్యాంకు కూడా అధికంగా నే ఉంది, అది కూడా బీజేపీ ముందుగానే పసిగట్టినది, అటు డీఎంకే అన్నా డీఎంకే, వేరే పార్టీ అధికారం లేకుండా శాసిస్తున్నాయి, ముఖ్యంగా దక్షిణ భారత ప్రజలు సినిమాలను ఎక్కువ ఇష్టపడతారు, గత సంవత్సరం కూడా అన్న డీఎంకే అలయన్స్ నుంచి కూడా తప్పుకుంది, సిబిఐ వివిధ రకాల ఏజెన్సీలు వివిధ రకాల లీడర్లని టార్గెట్ చేశారు, 2019 జనరల్ ఎలక్షన్లలో బిజెపి ఓట్ శాతం 5.5 (2014) నుండి 3.6 వరకు పడిపోయింది అటు కేరళ ప్రభుత్వంలో కూడా బిజెపి ఒక బలమైన నాయకత్వాన్ని చిన్నచిన్న పార్టీలతో పొత్తులు ఏర్పాటు చేసుకొని బలమైన సిపిఎం ను పడగొట్టే విధంగా ప్రయత్నాలు చేసింది అయినా కూడా బిజెపి ఐడియాలజీ అక్కడ పనికి రాలేదు, అటు ముస్లింలు క్రిస్టియన్లు బిజెపికి ఓటు వేయరు, అదేవిధంగా కర్ణాటక తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో బిజెపి ఎక్కువ ఎక్కువ సీట్లు పొందడానికి బలమైన ప్రయోగాలు చేస్తుంది, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా ప్రాంతీయ పార్టీ పరిపాలన చేస్తుంది. ఏది ఏమైనపటికీ అటు బిజెపి అటు దక్షిణ భారతంలోని ఉత్తర భారతంలోనూ వివిధ రాజకీయ పార్టీలకు ఒత్తులు కలుపుకొని 2024 సార్వత్రిక ఎన్నికల్లో మరల ఒకసారి విజయం కోసం ప్రయత్నాలు చేస్తుంది అని చెప్పవచ్చు. అటు ఇండియా కూటమి కూడా బలంగానే ఉన్నట్టు తెలుస్తుంది. చూడాలి రాబోవు ఎన్నికల్లో ఎవరి శాతం ఎంత వస్తుంది.

# ప్రకృతి వనరులను కబళిస్తూ ఐదేళ్లుగా రాష్ట్రం సర్వనాశనం

**మన్నవ సుబ్బారావు**
**9949777727**

- ఫ్లోటింగ్ బ్రిడ్జి కట్టలేనివారు పోలవరం ఎలా కడతారు?
- మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టుపెట్టిన వారు మద్యనిషేధం ఎలా చేస్తారు?
- బటన్ నొక్కుడు కంటే బొక్కుడు ఎక్కువైందన్న ఆరోపణలు బోలెడు
- పేదలకు, పెత్తందార్లకు యుద్ధం అని కల్లబొల్లి కబుర్లు
- అరాచకం, ఝుణిచివేతలు, అక్రమ అరెస్టులు, దౌర్జన్యాలు, దుర్మార్గాలు ఎన్నో

అవినీతి అనకొండ జగన్ రెడ్డి తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తూ ఏది కనబడితే దానిని అమాంతంగా మింగేశారు. వేయి పడగల విషనాగు తన కోరలు చాచి సమస్త సహజ ప్రకృతి వనరులను కబళిస్తూ ఐదేళ్లుగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది. మంచి, చెడు, న్యాయం, అన్యాయం అనే విచక్షణ మర్చిపోయి అధర్మాన్ని నాలుగు కాళ్లపై ఐదేళ్ల పాటు రాష్ట్రంలో నడిపించారు. సామాజిక న్యాయానికి నిలువునా పాతరవేసి, ఎస్సీ, ఎస్టీ, బీసీ మంత్రులను బానిసలుగా, బంట్రోతులుగా మార్చారు. ముఖ్యమంత్రి సామాజికవ ర్గానికి చెందిన వ్యక్తులతో పాలన సాగిస్తూ రాజ్యాంగబద్ధ పాలనకు సమాధి కట్టారు. ఫ్లోటింగ్ బ్రిడ్జి కట్టలేనివారు పోలవరం ఎలా కడతారు? కొట్టుకుపోయిన ప్రాజెక్టు గేట్లు పెట్టలేని వారు కొత్తగా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టగలుగుతారా? సెక్రటేరియట్ ను తాకట్టపెట్టిన వారు రాజధానిని ఎలా నిర్మిస్తారు? మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టుపెట్టిన వారు మద్యనిషేధం ఎలా చేస్తారు? బటన్ నొక్కుడు కంటే బొక్కుడు ఎక్కువైంది. జగన్ రెడ్డి నొక్కుతుంది బటన్ కాదు .. ప్రజల పీక. ఎంతోకాలం నుంచి ఎదురుచూస్తున్న శుభగడియలు రానే వచ్చాయి. ఎన్నికల ఘంటారావం మోగింది. ఓటనే వజ్రాయుధంతో రాక్షస సంహారం జరిపేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. అసుర సంహారం జరిగితేనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది.

ఒక్కొక్క వ్యక్తిని చూసినప్పుడు ఒక్కొక్కరు గుర్తుకువస్తారు. ఒకరిని చూస్తే ధర్మరాజు, ఇంకొకరిని చూస్తే హరిశ్చంద్రుడు, మరొకరిని చూస్తే శ్రీరామచంద్రుడు గుర్తుకువస్తారు. కానీ జగన్ రెడ్డిని చూసినప్పుడు ప్రజలకు ముగ్గురు గుర్తుకువస్తున్నారు. ఒకరు హిట్లర్, రెండు గోబెల్స్, మూడు తుగ్లక్. అరాచకం, అణిచివేతలు, అక్రమ అరెస్ట్ లు, దౌర్జన్యాలు, దుర్మార్గాలు చూసినప్పుడు హిట్లర్ కనిపిస్తాడు. రాజధాని మార్పు, లెట్రిన్, స్మశానాలకు, బాత్ రూంలకు జగన్ రెడ్డి స్టికర్లు, రంగులు వేసినప్పుడు తుగ్లక్ కనిపిస్తాడు. నాకు మీడియా లేదు, స్టార్ క్యాంపెయినర్స్ లేరు, నా దగ్గర డబ్బు లేదు, 99శాతం హామీలు పూర్తిచేశాను అన్నప్పుడు, పేదలకు, పెత్తందార్లకు యుద్ధం అని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నప్పుడు గోబెల్స్ గుర్తుకువస్తాడు. యాత్రలు పేరుతో జాతర చేస్తుంటే ప్రజలు జాలిపడ్డారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజు ఆయన చేసిన ప్రసంగం విని ప్రజలు మురిసిపోయారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానంటే ఆశపడ్డారు. ప్రజావేదిక కూల్చినప్పుడు కానీ, ఆయన విధ్వంసక విధానాలు చూసినప్పుడు కానీ ఆయన ఆలోచనలను ప్రజలు అర్థం చేసుకోలేకపోయారు. నవరత్నాలు పేరిట ప్రజాధనం పంచుతుంటే.. సంక్షేమ రాజ్యం వచ్చిందని సంబరపడ్డారు. సమస్త పన్నులు, ధరలు పెంచి ప్రజల నడ్డివిరిచారు. ఇప్పుడు రాష్ట్రం సర్వనాశనం అయిందని అఘోరిస్తే ఏం లాభం?

తమ భవిష్యత్, రాష్ట్ర భవిష్యత్ బాగుపడాలి అంటే చంద్రబాబే మళ్ళీ అధికారంలోకి రావాలని ప్రజలు భావిస్తున్నారు. అబద్దాలు నమ్మి, అసమర్థులకు, అరాచకులకు అధికారం ఇచ్చి ఆగమయ్యామని ప్రజలు పచ్చాత్తాప పడుతున్నారు. 2019 ఎన్నికల్లో తప్పు జరిగిందన్న భావన ప్రజల్లో కనిపిస్తోంది. గొప్ప ఆధిక్యతతో



గెలిపించినా ప్రజలకు, రాష్ట్రానికి చేసిందేమి లేదు విషం, విద్వేషం, విధ్వంసం తప్ప మరొకటి తెలియదు. పాలనానుభవం లేదని, పరిపాలన జగన్ వల్ల కాదని, సమర్థ నాయకుడికి అధికారం ఇవ్వడంలో పొరపాటు పడ్డామని గ్రహించారు. తండ్రి పేరు చెప్పి ఒక్క చాన్సు ఇవ్వండి, తండ్రిని మించిన తనయుడిని అనిపించుకొంటానని అధికారంలోకి వచ్చి మోసం చేసారని ప్రజలు గ్రహించారు. 10 రూపాయలు తమ చేతిలో పెట్టి తమనుంచి 100 రూపాయలు గుంజు కొంటున్నారని ప్రజలు తెలుసుకొన్నారు. 12 లక్షల కోట్లు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని గుర్తించారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిని అటకెక్కించి రాష్ట్రాన్ని ప్రాంతాల వారీగా, కులాల వారీగా విడగొడుతున్నారని గ్రహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి నాయకులు భూములు దోపిడీ చేస్తున్నారని నమ్ముతున్నారు. సలహా దారుల పేరుతా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని తమ అనుయాయులకు దోచి పెడుతున్నారని, ప్రకటనల పేరుతా సొంత మీడియాకు వందల కోట్లు ప్రజాధనం దోచిపెడుతున్న వైనాన్ని ప్రజలు తెలుసుకున్నారు. సామాజిక న్యాయం పేరుతా ఎస్సీ, ఎస్టీ, బీసీలను మోసం చేసి అన్ని పదవులు జగన్ సామాజిక వర్గం వారికే ఇచ్చిన విషయాన్ని ప్రజలు గ్రహించారు. రివర్స్ టెండర్స్ పేరుతో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని నిలిపివేసిన విషయాన్ని ప్రజలు గుర్తించారు. పరిశ్రమలు తేకపోగా వచ్చిన పరిశ్రమలను వెళ్ళగొట్టారని,వున్న వాటిని తాము తెచ్చామని చెప్పుకొంటున్నారని ప్రజలు గ్రహించారు.

ప్రజలకు జగన్ తత్వం బోధపడి జ్ఞానోదయం అయింది. జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పతాక స్థాయికి చేరింది. అబద్దాలు నమ్మి తమ బిడ్డల భవిష్యత్ చేజేతులా నాశనం చేసుకొన్నామని, రాష్ట్రాభివృద్ధికి వేసిన పునాదులు అన్నీ కూల్చి వేసుకొన్నామని ప్రజలు గుర్తించారు. చంద్రబాబు పూర్తి చెద్దామనుకొన్న పోలవరాన్ని పాడు పెట్టారని గుర్తించారు. అమరావతి రాజధానిని అద్భుతంగా నిర్మించి భవిష్యత్ తరాలకు ఆయన పోగేసిన సంపదను మూడు ముక్కలు చేసి నిర్వీర్యం చేశారని ప్రజలు గుర్తించారు. గోదావరి గతి మార్చి కృష్ణాలో కలిపి రాయలసీమలో ఎండిన పొలాలకు నీళ్ళిచ్చి పంటలకు ఊపిరి పోసిన నాయకుడిని వదులుకున్నామని ప్రజలు పచ్చాత్తాప పడుతున్నారు. దేశ,దేశాలు తిరిగి పరిశ్రమలు తెచ్చి యువతకి ఉద్యోగాలు కల్పించి తమ భవితకు బాటలు వేసిన నాయకుడిని ఓడించామని బాధపడుతున్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి అన్నార్తుల ఆకలి తీర్చిన నాయకుడిని వదులుకొన్నామని పేదప్రజలు బాధపడుతున్నారు. అందుకే సమర్ధ నాయకుడికి అధికారం అప్పగించడంలో పొరపాటు పడ్డామని ఆలస్యంగా గుర్తించారు.

ప్రజల తలరాతలు మారుస్తానని ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన జగన్ పరిపాలన పై ఐదేళ్లు గడవక ముందే ప్రజల భ్రమలు తొలగిపోయాయి. జగన్ కి పరిపాలన చేతకావడం లేదని నిరూపితం అయింది. ఐదేళ్లుగా నిరంకుశ, నిర్బంధ, ఫాసిస్టు పాలన సాగించి అన్నివర్గాల ప్రజల ఆగ్రహానికి గురి అయ్యారు. ప్రజలకు వర్తమానమే కాదు, భవిష్యత్ కూడా అగమ్యగోచరంగా మార్చారు. రాష్ట్రాన్ని నాశనం చేస్తుంటే ప్రజలు మాత్రం ఎన్నాళ్ళు భరిస్తారు? సిద్ధం, సిద్ధం అంటూ ప్రజలపై యుద్ధం చేస్తున్నారు. గతంలో గడప,గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలకు మింగుడు పడని సన్నివేశాలు చవిచూశారు. ఐదేళ్లుగా ఏం చేశారు? ఎందుకొచ్చారు? ఏం ఉద్ధరించారు అంటూ ఓట్లు అడగడానికి వచ్చిన వైసీపీ నాయకులకు చీత్కారాలు ఎదురుకానున్నాయి. మీ పథకాలకు, మీకో నమస్కారం అంటూ ప్రజలు తిరగపడనున్నారు. ఎన్నికలు వచ్చాయి, మళ్ళీ నటించేందుకు వస్తున్నారా అంటూ నిలదీస్తున్నారు. గతంలో రావాలి జగన్ అంటూ కీర్తించిన వారంతా ఇప్పుడు పోవాలి జగన్ అంటున్నారు.

తాను అర్జునిడినని, ఓటర్లు శ్రీకృష్ణులు అని జగన్ రెడ్డి ఉవాచ. నిజంగానే.. ఓటర్లు శ్రీకృష్ణులే. శిశుపాలుడు చేసింది వంద తప్పులే. ముఖ్యమంత్రి మాత్రం వేయి తప్పులు చేశారు. తమ చేతిలో ఓటు అనే విష్ణుచక్రంతో వారు శిరచ్ఛేదనం చేయాలి. ఊకదంపుడు ఉపన్యాసాలతో, బూటకపు మాటలతో ప్రజలను మభ్యపెట్టడానికి, మాయ చేయడానికి మరలా భస్మాసురుడు వస్తున్నాడని ప్రజలు ఆలస్యంగానైనా గుర్తించారు. అభివృద్ధి పాలన ఎవరిదో, విధ్వంసం ఎవరిదో తేటతెల్లమైంది. చంద్రబాబు నిర్వహిస్తున్న సభలకు జనం పోటెత్తుతున్నారు. చంద్రబాబు ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా సభలు కిక్కిరిసి పోయి జన సునామీని తలపిస్తున్నాయి. జగన్, చంద్రబాబు సభలు జరుగుతున్న తీరు ప్రజల ఆలోచనకు అద్దం పడుతోంది. ఏది ఏమైనా జగన్ పై జనం భ్రమలు తొలగిపోయాయి. అందుకే అనుభవం, సమర్ధుడు, విజనరీ లీడర్ చంద్రబాబు మళ్ళీ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్నారు. ఒకవైపు చంద్రబాబు రా..కదలి రా. సభలు, మరోవైపు నారా లోకేష్ యువగళం, శంఖారావం కార్యక్రమాలు, మరోవైపు జనసేన అధినేత పవన్ కల్యాణ్ పర్యటనలతో ప్రత్యర్థి శిబిరంలో వణుకు మొదలైంది. ఈ నెల 17న చిలకలూరిపేట వద్ద టీడీపీ-జనసేన-బీజేపీ భారీ బహిరంగ సభతో ఓటమి ఖరారై జగన్ పీడ శాశ్వతంగా విరగడ అవుతుంది.

# స్పీకర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు

## దానంపై అనర్హత వేటు వేయాలని ఫిర్యాదు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి దానం నాగేందర్ పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. ఈ మేరకు స్పీకర్‌కు వినతిపత్రం సమర్పించారు. స్పీకర్‌ను కలిసిన వారిలో పాడి కౌశిక్ రెడ్డి, ముఠా గోపాల్, బండారి లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్ ఉన్నారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. దానం నాగేందర్ ను డిస్ క్వాలి ఫై చేయాలని స్పీకర్‌ను కలిసి పిటిషన్ ఇచ్చామన్నారు.

స్పీకర్ నిర్ణయం తీసుకుంటా అన్నారని తెలిపారు. ఒక పార్టీలో గెలిచి ఒక పార్టీలో చేరిన వారిని రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్ రెడ్డి అన్న విషయాన్ని ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి గుర్తు చేశారు. మరి ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారిని రాళ్లతో కొడతారా? అని ప్రశ్నించారు. దానంను బీడీలు అమ్ముకునే వారని రేవంత్ అన్నారని.. మరి అలాంటి వ్యక్తిని ఎందుకు చేర్చుకున్నారని ప్రశ్నించారు. మూడు నెలల లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు తీర్పు ఉందని.. రేవంత్ రెడ్డి మీరు కొట్టారు మేం తీసుకున్నాం.. ఇక మేము కొట్టినప్పుడు మీరు లేవలేరని తెలిపారు. మేము గేట్లు ఎత్తినప్పుడు మీరు భూస్థాపితం అవుతారని రేవంత్‌ను పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.



# ఎన్నికల బాండ్ల నంబర్లూ చెప్పాల్సిందే

**● ఎస్‌బిఐకి సుప్రీం డెడ్‌లైన్ ● సింహభాగం భాజపాకే.. ఎన్నికల బాండ్ల ద్వారా మొత్తం రూ.8,718.5 కోట్లు**
**● ఎన్నికల బాండ్ల నంబర్లను ఈసీకి ఇవ్వకపోవడంతో ఎస్‌బిఐపై మండిపాటు**
**● మార్చి 21లోగా అన్ని వివరాలు ఇవ్వాల్సిందేనని డెడ్‌లైన్ విధించిన ధర్మాసనం**



ఢిల్లీ: ఎన్నికల బాండ్ల వ్యవహారంలో భారతీయ స్టేట్ బ్యాంక్ పై సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ ఆదేశాల ప్రకారం బాండ్ల నంబర్లను కేంద్ర ఎన్నికల సంఘానికి ఇవ్వకపోవడంపై బ్యాంకును నిలదీసింది. నంబర్లతో సహా అన్ని వివరాలను ఈసీ కి ఇచ్చి మార్చి 21లోగా తమకు ప్రమాణ పత్రాన్ని సమర్పించాలని ఎస్బీఐని ఆదేశించింది. బాండ్ల విషయంలో ఎస్బీఐ సెలెక్టివ్గా ఉండకూడదు. దీనికి సంబంధించిన ప్రతి సమాచారం బయటకు రావాలి. దేన్నీ అణచివేయకూడదనే ఉద్దేశంతోనే అన్ని వివరాలను ఇవ్వాలని మేం తీర్పు చెప్పాం. ఏ దాత ఏ పార్టీకి ఎంత ఇచ్చారనే విషయాన్ని తెలియజేసే యునిక్ నంబర్లతో పాటు అన్ని వివరాలను ఎస్బీఐ ఈసీకి ఇవ్వాల్సిందే. ఇందులో ఎలాంటి సందేహాలకు ఇక తావులేదు అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృఎత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్లకు సంబంధించిన పూర్తి వివరాలను (నంబర్లతో సహా) ఈసీకి ఇచ్చేశామని చెబుతూ మార్చి 21 (గురువారం) సాయంత్రం 5 గంటల్లోగా సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేయాలని ఎస్బీఐ ఛైర్మన్ను ధర్మాసనం ఆదేశించింది. వివరాలు అందిన వెంటనే వాటిని ఎన్నికల సంఘం తమ వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్లను రద్దు చేస్తూ ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. గత ఐదేళ్లలో జారీ చేసిన బాండ్ల వివరాలను ఈసీకి అందించాలని ఎస్బీఐని ఆదేశించింది. ఆ సమాచారాన్ని కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన బ్యాంకు.. బాండ్ల ఆల్ఫా న్యూమరిక్ నంబర్లను మాత్రం బయటపెట్టలేదు. ఏ వ్యక్తి/సంస్థ బాండ్లను ఏ పార్టీకి విరాళంగా ఇచ్చారని తెలిపే ఈ నంబర్లు లేకపోవడంపై సుప్రీంకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం బ్యాంకు తీరుపై అసహనం వ్యక్తం చేసింది.

# నేడు తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం

**● విజయవంతం చేయాలని డాక్టర్ పిడమర్తి రవి, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ విజ్ఞప్తి ● ముఖ్యఅతిథిగా తెలంగాణ తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవితో రానున్న పలువురు ముఖ్యులు**



తెలంగాణ బ్యూరో ప్రతిని హైదరాబాద్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమ్మేళనం అనగా మంగళవారం మార్చి 19 మధ్యాహ్నం 1 గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి గారు హాజరవుతారు. కావున ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు అందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నామని ఆ బి ఎస్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ తెలంగాణ తొలి చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో 2009 నుంచి ఉద్యమకారులు ,కళాకారులు, విద్యార్థులు, ఇతర వర్గాలకు చెందిన వారు పెద్ద ఎత్తున ఈ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగే సమ్మేళనానికి హాజరు కావాలని కోరారు .ఉద్యమకారులకు ఇంటి స్థలం సంబంధించి కూడా రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకుందని చెప్పారు.అందువల్ల పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమకారులు విచ్చేసి ఉద్యమకారుల సమ్మేళనమును విజయవంతం చేయాలని పిడమర్తి రవి కోరారు.

### ప్రమాణ స్వీకారానికి జైలు నుంచి

# పార్లమెంటుకు తీసుకెళ్లండి

**● రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన ఆప్ నేత సంజయ్ సింగ్ ● మద్యం కుంభకోణం కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలు ● ప్రమాణస్వీకారం కోసం మార్చి 19న తీహార్ జైలు నుంచి తీసుకెళ్లాలని ఆదేశాలు**
**● పూర్తయిన తర్వాత జైలుకు సురక్షితంగా తీసుకురావాలన్న న్యాయమూర్తి**



ఢిల్లీ: మద్యం కుంభకోణం కేసులో మనీ లాండరింగ్కు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ఆద్మీ పార్టీ నేత సంజయ్సింగ్.. ప్రస్తుతం జైల్లో ఉన్న సంగతి తెలిసిందే. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన ఆయనను ప్రమాణస్వీకారం కోసం మార్చి 19న తిహాడ్ జైలు నుంచి పార్లమెంటుకు తీసుకెళ్లాలని ఢిల్లీ కోర్టు ఆదేశించింది. ఇందుకు అవసరమైన భద్రత కల్పించాలని జైలు అధికారులకు సూచించింది. రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేయడం కోసం 19-03-2023న నిందితుడిని పార్లమెంటుకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేయండి. అది పూర్తన తర్వాత జైలుకు సురక్షితంగా తీసుకురండి అని తిహాడ్ జైలు సూపరింటెండెంట్కు ప్రత్యేక న్యాయమూర్తి ఎం.కె.నాగ్పాల్ ఆదేశాలు జారీ చేశారు. ఆ సమయంలో సంజయ్సింగ్ మొబైల్ వాడకుండా చూడటంతో పాటు ఇతర నిందితులు, సాక్షులు, మీడియాతోనూ సంభాషించకుండా చూడాలని అందులో పేర్కొన్నారు. కేవలం అతడి న్యాయవాది, కుటుంబ సభ్యులతో మాత్రమే మాట్లాడేందుకు అనుమతిచ్చారు. ఇదిలాఉంటే, ఆప్ నేత సంజయ్సింగ్ రాజ్యసభ పదవీకాలం ఈ ఏడాది జనవరి 27తో ముగిసింది. ఈ క్రమంలోనే సంజయ్ను ఆమ్ఆద్మీ పార్టీ రెండోసారి ఎంపీగా నామినేట్ చేసింది. అయితే, ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించి నమోదైన సీబీఐ కేసు ఆధారంగా దర్యాప్తు చేస్తోన్న ఈడీ.. సంజయ్సింగ్ను గతేడాది అక్టోబర్ 4న అరెస్టు చేసింది.

# పట్టు వీడం -మెట్టు దిగం

**● గజ్జల కాంతంకే పెద్దపల్లి● జనాభీష్టం కూడా అదే**
**● ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మాదిగలకు అన్యాయం చేయవద్దని, పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ టికెట్ ను సీనియర్ కాంగ్రెస్ నేత ,తెలంగాణ జేఏసీ ఉద్యమ చైర్మన్ గజ్జల కాంతంకు ఇవ్వాలని మాదిగ శక్తి వ్యవస్థాపకుడు మరియు ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం రాహుల్ గాంధీకి, మల్లికార్జున ఖర్గే కు,దీపదాస్ మున్షీ కి, సోనియాగాంధీకి ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో గజ్జల కాంతం నిర్వహించిన పాత్ర మరువలేనిదని ఆయన స్పష్టం చేశారు. ఈ టికెట్ను గజ్జల కాంతకు కాకుండా వేరే వాళ్లకు ఇస్తే సహించేది లేదని కూడా హెచ్చరించారు .మాదిగ సామాజిక వర్గానికి చెందిన అత్యధిక మంది ఓటర్లు ఇక్కడ ఉన్నారని, అదే విధంగా అసలు సిసలైన తెలంగాణ ఉద్యమ నేతగా, ప్రజా సేవకుడుగా గజ్జల కాంతం కు ప్రజల ఆమోదం ఉందని చెప్పారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం ప్రజలు కూడా గజ్జల కాంతం అభ్యర్థిత్వానికే మద్దతు ఇస్తున్నారని కూడా ఆయన స్పష్టం చేశారు. ఇది తన అభిప్రాయం కాదని, పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం ప్రజల మనోభిప్రాయం కూడా అదేనని ఆయన స్పష్టం చేశారు.

### బెంగాల్ డీజీపీ సహా 6 రాష్ట్రాల

# హోంశాఖ కార్యదర్శులపై ఈసీ వేటు

**పలువురు ఉన్నతాధికారులపై కూడా ఈసీ కొరడా.**

ఢిల్లీ: లోక్సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. మరికొన్ని రోజుల్లో లోక్సభ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరు రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులపై ఈసీ వేటు వేసింది. ఉత్తర్ప్రదేశ్, బిహార్, గుజరాత్, ఝార్ఖండ్, హిమాచల్ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులను తొలగించాలని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. వారితో పాటు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర డీజీపీపై సైతం ఈసీ వేటు వేసింది. బాధ్యతల నుంచి తప్పించాలని తాజా ఆదేశాలలో పేర్కొంది. బృహన్ముంబయి మున్సిపల్ కమిషనర్ ఇక్బాల్సింగ్ చాహల్తో పాటు అడిషనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లను సైతం బాధ్యతల నుంచి తొలగించాలని ఆదేశించింది. లోక్సభ ఎన్నికల షెడ్యూల్ రెండు రోజుల కిందట విడుదల కాగా, ఎన్నికల సంఘం పెద్ద ఎత్తున అధికారులపై చర్యలు తీసుకోవడం ఇదే తొలిసారి. వీరితోపాటు హిమాచల్ ప్రదేశ్, మిజోరం సాధారణ పరిపాలనా శాఖ కార్యదర్శులను కూడా తొలగించాలని ఎన్నికల సంఘం సోమవారం ఆదేశాలు జారీ చేసింది.ఎన్నికలకు సంబంధించిన విధుల్లో పాల్గొనే అధికారులు మూడేళ్లపాటు ఒకే చోట పనిచేసినా లేక వారి సొంత జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్నట్లయితే వేరే ప్రాంతానికి బదిలీ చేయాలని సీఈసీ రాజీవ్ కుమార్ ఇదివరకే ఆదేశాలు జారీ చేశారు. అధికారుల బదిలీకి సంబంధించి రాజీవ్ కుమార్ అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలను ఆదేశించినట్లు పీటీఐ రిపోర్ట్ చేసింది.

పలు రాష్ట్రాల్లో మునిసిపల్ కమిషనర్లు, కొందరు అడిషనల్, డిప్యూటీ కమిషనర్లు ఈసీ ఆదేశాలను పాటించలేదు. దాంతో ముంబై మున్సిపల్ కార్పొరేషన్ సంబంధిత ఉన్నతాధికారులను బాధ్యతల నుంచి తొలగించాలని ఈసీ నిర్ణయం తీసుకుంది. దీనిపై సోమవారం సాయంత్రం 6 గంటలలోపు పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. దేశ వ్యాప్తంగా 7 దశలలో లోక్సభ ఎన్నికలతో పాటు 4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, 26 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు మార్చి 16న ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఏపీ అసెంబ్లీ, లోక్ సభతో పాటు తెలంగాణ లోక్సభతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానానికి మే 13న ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ రెండు రోజుల కిందట ప్రెస్ మీట్లో తెలిపారు.





# తెలంగాణలో ప్రజావాణికి బ్రేక్

**● పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అడ్డంకిగా మారిన కోడ్**
**● జూన్ 7వ తేదీన తిరిగి ప్రారంభం**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సారథ్యాన్ని వహిస్తోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కార్యక్రమం.. ప్రజావాణి. ప్రజా సమస్యలను పరిష్కరించే క్రమంలో పాలనను వారి వద్దకే తీసుకెళ్లడంలో భాగంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో హైదరాబాద్ బేగంపేట్లోని మహాత్మా జ్యోతిబా ఫులే ప్రజా భవన్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఒక్కో రోజు ఒక్కో శాఖకు చెందిన మంత్రులు ప్రజావాణిలో పాల్గొంటారు. ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారు. వాటిని పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కొనసాగుతుంది. ఒక్కో ప్రజావాణిలో వేల సంఖ్యలో ఫిర్యాదులు అందుతుంటాయి. ధరణి పోర్టల్, పింఛన్లు, డబుల్ బెడ్ రూం.. వంటి అంశాలు ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం దృఎష్టికి తీసుకొస్తుంటారు సామాన్య ప్రజలు. వాటన్నింటినీ శాఖలవారీగా విభజించి, ఏ శాఖకు చెందిన ఫిర్యాదులు, విజ్ఞప్తులను ఆ శాఖకు పంపుతారు. వాటిని పరిష్కరించడానికి ఆయా మంత్రులు, ఆ శాఖకు సంబంధించిన అధికారులు ప్రాధాన్యత ఇస్తారు. ఈ కార్యక్రమానికి బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం దీనికి తాత్కాలింగా ఫుల్ స్టాప్ పెట్టినట్లు సమాచారం. లోక్సభ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకునట్లు చెబుతున్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగిసేంత వరకు అంటే జూన్ 7వ తేదీ వరకు ప్రజావాణి కార్యక్రమం అందుబాటులో ఉండదని అంటున్నారు. జూన్ 7వ తేదీన వునఃప్రారంభమౌతుందని తెలుస్తోంది.

### షుగర్ ఫ్యాక్టరీని

# మూసింది మీరే

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః జగిత్యాల సభలో ప్రధాని మోదీ అబద్దాలు మాట్లాడారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. పసువు సాగు పట్ల రైతులకు నమ్మకం లేదన్నారు. పసువుకు కనీస మద్దతు ధర మోదీ ఇవ్వడం లేదని అన్నారు. పసువు బోర్డు ఏర్పాటు డిమాండ్ ఎప్పటి నుంచో ఉందన్నారు. నిన్నటిదాకా అధికారంలో ఉన్నది మీరే కదా అని ప్రశ్నించారు. షుగర్ ఫ్యాక్టరీ అప్పుడే ఎందుకు ఓపెన్ చెయ్యలేదని ప్రశ్నించారు. ఐదేళ్లుగా ఏం చేశావ్ అరవింద్ అని నిలదీశారు. షుగర్ ఫ్యాక్టరీ మూతకు కారణం బీజేపీనే అని ఆరోపించారు. మీరే మూసి మీరే తెరుస్తా అంటారా. మోదీ వేషం రెండు సార్లు చూసినం అని జీవన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.



# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వల

**● రంజిత్.. దానం చేరిపోయారు ● తర్వాత లిస్టులో ఉన్నదెవరు? ● గ్రేటర్‌లో ఒక్క ఎమ్మెల్యే సీటు గెలువ లేని కాంగ్రెస్ ● పట్టు బిగించేందుకు పావులు కదుపుతున్న హస్తం నేతలు**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః గడిచిన కొంతకాలంగా ముఖ్యమంత్రి రేవంత్ నోటి నుంచి వస్తున్న మాటలు ఈ రోజు వాస్తవంగా మారాయి. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నాటి నుంచి తమ సర్కారును కూల్చేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారంటూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ తీవ్ర ఆరోపణలు చేయటం తెలిసిందే. తమ ప్రభుత్వాన్ని కూల్చాలని భావిస్తే.. తానేమిటో చూపిస్తానంటూ హెచ్చరికలు జారీ చేశారు. తమ ప్రభుత్వం కూలిపోవటం లేదని.. తాను గేట్లు తెరవాలే కానీ.. గులాబీ కారు మొత్తం ఖాళీ అయిపోవటానికి సిద్ధంగా ఉందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్..ఆయన కుటుంబ సభ్యులు.. ఒకరిద్దరు మినహా ఆ పార్టీలో మరెవరూ ఉండరంటూ వ్యాఖ్యలు చేస్తున్న రేవంత్ మాటలకు తగ్గట్లే.. పరిస్థితులు ఉన్నాయా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. ఇదిలా ఉంటే.. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాతి రోజునే మాజీ మంత్రి.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. గులాబీ పార్టీకి చెందిన చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో.. కాంగ్రెస్ పార్టీలోకి గులాబీ దండు రాక మొదలైనట్లుగా చెబుతున్నారు. లోక్ సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ ను ఖాళీ చేయటమే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతున్నట్లుగా అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్.. తాము గేట్లు ఎత్తేసినట్లుగా పేర్కొన్నారు. దీంతో.. భారీ ఎత్తున వలసలు షురూ అయినట్లేనని చెప్పక తప్పదు. గ్రేటర్ పరిధిలో ఒక్కరంటే ఒక్క ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ లో లేకపోవటం.. తాజాగా దానం కాంగ్రెస్ లో చేరటంతో గ్రేటర్ లో బోణీ కొట్టినట్లుగా చెబుతున్నారు. విశ్వసనీయ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. రానున్న కొద్ది రోజుల్లో గ్రేటర్ పరిధిలోని దాదాపు ఐదారుగురు వరకు గులాబీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరటం ఖాయమంటున్నారు.

## తెలంగాణాకు కృష్ణా నుండి సరియైన వాటా దక్కడం లేదు

**మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డి**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కృష్ణానది నుండి తెలంగాణకు దక్కాల్సిన వాట దక్కడం లేదని మాజీ మంత్రి డీకే సమరసింహా రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. 800 టీఎంసీ లలో మనకు 64 శాతం వాట రావాల్సి వుండే.తెలంగాణ వాళ్ళు ఎక్కువ నీళ్లు వాడుకుంటున్నారని కేంద్ర జలవనరుల శాఖ చెప్పడం బాధాకరం. మా జిల్లావాడే సీఎం, పార్టీ ప్రెసిడెంట్ . 100 రోజుల్లో చెయ్యాల్సిన దానికంటే ఎక్కువనే చేశాడు.చెప్పిన గ్యారంటీలన్నీ చేస్తున్నా డు. కృష్ణావాటర్ ఇష్యూ కూడా తేల్చాలి. 1990 లో నేను రెవెన్యూ మినిస్టర్ గా 29 మందిని సస్పెండ్ చెయ్యాల్సి వచ్చింది. కృష్ణా రివర్ పరివాహక ప్రాంతంలో ప్రాజెక్టులన్నీ పెండింగ్ లోవున్నాయి. వాటిని త్వరగా పూర్తిచేయాలని కోరుతున్నామని తెలిపారు.

అనంతరం సీనియర్ నేత కోదండ రెడ్డ మాట్లాడారు. కృష్ణా రివర్ బోర్డు తెలంగాణ కావాల్సినదానికంటే ఎక్కువగా వాడుకుంటుంది చెప్పడం దారుణం. మొట్టమొదటి బచావత్ ట్రిబ్యునల్ న్యాయంగా నీళ్లను పంపకం చేసిం. కానీ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ వచ్చాకా అన్ని ఇబ్బందులు వచ్చాయి. తెలంగాణకు అన్యాయం చేస్తూ పక్కరాష్ట్రాలకు ఎక్కువగా కేటాయింపులు జరిగాయి. కిరణ్ కుమార్ సీఎంగా వున్నప్పుడు మేమంతా పోరాటం చేశాం. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ నిర్ణయాన్ని సరిచేయాలని కోరాం. తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ మూడు ప్రాంతాలకు అన్యాయం జరగకుండా చూడాలని కోరామని చెప్పారు.

# హాస్టళ్లను మూసివేస్తారా?

**● బీసీలపై ఇంత నిర్లక్ష్యమా ● 10 నెలలుగా చెల్లించని బిల్లులు ● మూసివేసే దిశగా బి.సి హాస్టళ్ళు ● 8 లక్షల మంది విద్యార్థుల ఆకలి కేకలు**
**● బడ్జెటు వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్‌కు ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖ**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రభుత్వ నిర్లక్ష్యం లక్షలాది పేద పిల్లల చదువులకు ఇబ్బందిగా మారిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాలు, ధర్నాలు, రాస్తా రోకోలతో సాధించుకున్న ప్రభుత్వ హాస్టళ్లు నేడు మూతపడే స్థితికి రావడం ప్రభుత్వ నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి కృష్ణయ్య బహిరంగ లేఖ రాశారు. గత 10నెలలుగా మెస్ బిల్లులు చెల్లించక పోవడంతో హాస్టళ్ళకు సప్లయ్ చేసే నిత్యవసర వస్తువులు, కూరగాయలు, నూనెలు, పప్పులు, చికెన్, గుడ్డు ఇతర ఆహార దినుసులు వ్యాపారస్తులు ఆపివేస్తున్నారు. దీనితో హాస్టళ్ళ మూసివేసే పరిస్థితి ఏర్పడింది. కానీ రాష్ట్రంలో 700 బీసీ,1500 / హాస్టళ్ళలలో నివసించే 8లక్షల మంది మెస్ చార్జీల బిల్లులు 10 నెలలుగా పెండింగ్ లో యున్నవి పాస్ కాలేదు. అద్దె భవనాల బిల్లులు, కరెంట్ బిల్లులు చెల్లించడం లేదు. దీని మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని హాస్టళ్ళ బకాయిలు చెల్లించాలని కోరారు. వెంటనే బడ్జెటు విడుదల క్జేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. కూరగాయలు, మాసం, గుడ్ల బిల్లులు గత 10 నెలలుగా చెల్లించడం లేదు. పప్పులు, నూనెలు, ఇతర నిత్యావసర వస్తువుల బిల్లులు గత 10 నెలలుగా చెల్లించడం లేదు. దీనితో హాస్టళ్లకు కూరగాయలు, పప్పులు, గుడ్లు తదితర వస్తువులు సరఫరా చేసే కాంట్రాక్టర్లు అప్పుల పాలయ్యారు.

నిత్యావసర వస్తువులు సరఫరా బందు చేస్తామని అంటున్నారు. దీనిమూలంగా హాస్టల్లో మూసివేసే పరిస్థితి ఏర్పడింది. దాదావు రాష్ట్రంలోని మొత్తం బీసీ కాలేజీ హాస్టళ్ళు అద్దభవనాల్లో యున్నవి. 2సంత్సరాలుగా అద్దె చెల్లించడం లేదు. వీపరీత జాప్యం మూలంగా అద్దె యజమానులు భవనాలు ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారు. కావున వెంటనే అద్దె భవనాల బిల్లులు పాస్ చేయాలి. హాస్టళ్ళ కరెంట్ బిల్లులు గత 10 నెలలుగా పెండింగ్ లో యున్నవి. పరీక్ష సమయంలో హాస్టళ్ళుకు కరెంటు కట్ చేస్తే విద్యార్థులు ఎలా చదువుకుంటారు. పరీక్షలు ఎలా రాస్తారు. దీని ప్రభావం విద్యార్థుల పరీక్ష ఫలితాలపై యుంటుంది. రాష్ట్రంలో 295 బీసీ కాలేజీ హాస్టళ్లకు, 321 బీసీ గురుకుల పాఠశాలలకు ఒకదానికి కూడా సొంత భవనాలు లేవు. ఇంజనీరింగ్ / మెడిసిన్ / యం.బి.ఎ./ యం.సి.ఎ./ పి.జి./ డిగ్రీ తదితర కోర్సుల ఫీజులను ఎంత ఉంటే అంత మొత్తం ట్యూషన్ ఫీజులు, స్పెషల్ ఫీజలు ప్రభుత్వం భరించేది. కాని 2014 ప్రభుత్వం పూర్తి ఫీజుల స్కీముకు గండి కొట్టి జారీచేశారు. పెంచిన ఫీజులు కట్టలేక బి.సి విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇంజినీరింగ్ లో 35 వేల కంటే ఎక్కువ యున్న ఫీజులను కట్టే ఆర్థికస్తోమత లేక, అప్పులు పుట్టక వేలాది మంది బి.సి. విద్యార్థులు చదువు మానుకుంటున్నారు. ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు పూర్తి ఫీజులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్నారు. మైనార్టీ ముస్లింలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ జి.ఓ. జారీచేశారు. కాని బి.సి.లు ఉద్యమాలు చేస్తుంటే కూడా బి.సి. విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయడానికి జారీ చేయడం లేదు.

పూర్తి ఫీజులు మంజూరు చేస్తే అధనంగా 150 కోట్ల కంటే ఎక్కువ ఖర్చు రాదు. ఇతర కులాలకు పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ కేవలం బి.సి. విద్యార్థులకు మంజూరు చేయకపోవడం అన్యాయం కదా! బి.సి.లు చేసిన పాపం ఏమిటి? బి.సి.లలో పుట్టడమే పాపమా! బి.సి.లు పన్నులు కట్టడంలేదా! దేశ సంపద సృష్టించడం లేదా! ఎందుకింత బి.సి.ల పట్ల చిన్న చూపని కృష్ణయ్య ధ్వజమెత్తారు.

# బీఆర్ఎస్ పార్టీకే లోక్‌దళ్ మద్దతు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకే మద్దతు ఇవ్వనున్నట్లు భారత జాతీయ లోక్‌దళ్ (ఓం ప్రకాష్ చౌతాలా) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పుల్లూరి వెంకట రాజేశ్వర్ రావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. మనది లౌకిక దేశమని, మత పరమైన విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ రాజకీయ లబ్ది పొందాలని చూస్తుందన్నారు. బీజేపీ కుట్రలు, కుతంత్రాలను యువత ఛేదించాలని ఆయన పిలుపునిచ్చారు.



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :దేశంలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగిన వేళ అన్ని పార్టీలు కూడా కదనరంగంలోకి దూకాయి. ఎన్నికల రణరంగంలో చావో రేవో తేల్చుకోవడానికి సన్నద్ధమౌతున్నాయి. దీనికి అవసరమైన అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ప్రచార కార్యక్రమాల్లో తల మునకలవుతున్నాయి. ఈ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను సాధించాలనే పట్టుదలతో ఉంది తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన పట్టును నిలవుకోవడానికి అవసరమైన కసరత్తు సాగిస్తోంది. ఇందులో భాగంగా చేరికలకు గేట్లు ఎత్తేసింది. ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి నుంచి పెద్ద ఎత్తున నాయకులను ఆకర్షించడం మొదలుపెట్టింది. ఇప్పటికే బీఆర్ఎస్కు చెందిన అయిదుమంది సిట్టింగ్ ఎంపీలు పార్టీ ఫిరాయించారు. కాంగ్రెస్,బీజేపీ

# జాబితాపై కసరత్తు కొలిక్కి

కండువాలను కప్పుకొన్నారు. పెద్దపల్లి, చేవెళ్ల, వరంగల్ ఎంపీలు బీ వెంకటేష్ నేత, కే రంజిత్ రెడ్డి, పసునూరి దయాకర్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కొందరు సిట్టింగ్ ఎమ్మెల్యేలూ బీఆర్ఎస్కు గుడ్బై చెప్పారు. ఈ పరిస్థితుల్లో లోక్సభ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడున్న తన సీట్ల సంఖ్యను భారీగా పెంచుకోవడంపై దృష్టి సారించింది. తెలంగాణలో మొత్తం 17 లోక్సభ స్థానాలు ఉండగా.. అత్యధికం బీఆర్ఎస్ ఖాతాలో ఉన్నాయి. తొమ్మిది స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతోంది. నాలుగు చోట్ల బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. మరో మూడింటిని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. ఏఐఎంఐఎం ఒక స్థానాన్ని నిలబెట్టుకుంది. కాంగ్రెస్ చేతిలో ఉన్న ముడుకు మూడు లోక్సభ స్థానాలు ఖాళీ అయిన విషయం తెలిసిందే. రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తమ లోక్సభ సభ్యత్వాలకు రాజీనామా చేశారు. వీటితో పాటు అన్ని లోక్సభ నియోజకవర్గాలను గెలచుకోవడంపై కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. గెలువు గుర్రాలకు టికెట్లు ఇవ్వనుంది. ఇప్పటికే నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. మహబూబ్నగర్- వంశీ చంద్ రెడ్డి, జహీరాబాద్- సురేష్ కుమార్ షెట్కార్, నల్గొండ- కుందూరు రఘువీర్, మహబూబాబాద్- పొరిక బలరామ్ నాయక్ పేర్లు ఉన్నాయి. మిగిలిన వాటిపై పార్టీ అధిష్ఠానం ఆమోద ముద్ర వేయాల్సి ఉంది. దీనికోసం రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఢిల్లీ వెళ్లారు.



## తాడేపల్లి సీఎం కార్యాలయానికి
# పోటెత్తుతున్న వైసీపీ కీలక నేతల

**● ఏపీ సార్వత్రిక ఎన్నికలపై పలు ప్రణాళికలు ● కూటమిని ఎలా ఢీకొట్టాలనే విషయంపై చర్చోపచర్చలు ● పలువురు వైసీపీ నేతలకు దిశానిర్దేశం చేస్తున్న జగన్**



అమరావతి: ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో గెలిచేందుకు సీఎం జగన్ రెడ్డి పలు ప్రణాళికలు రచిస్తున్నారు. ఇప్పటికే సిద్ధం సభలతో మొదటి విడత ప్రచారం పూర్తి చేశారు. ఈ ప్రచారంలో పలువురు వైసీపీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. తెలుగుదేశం పార్టీ - జనసేన - బీజేపీ ప్రచారంలో దూసుకెళ్తుండటంతో జగన్లో ఓకింత భయం మొదలైంది. ఈ కూటమిని ఎలా ఢీకొట్టాలనే విషయంపై ఆందోళన చెందుతున్నారు. ప్రజాగళం సభ సూపర్ సక్సెస్గా నిలవడం.. ఈ సభలో జగన్పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రధానంగా విమర్శలు గుప్పించడంతో వైసీపీ క్యాడర్ అయోమయంలో పడింది. మోదీ రంగంలోకి దిగడంతో ఏపీలో వైసీపీ ఇక గెలవడం కష్టమేనని జగన్ రెడ్డి , ఆయన అనుచరుల్లో టెన్షన్ మొదలైంది. కూటమిని తన అంగబలంతో ఎలా ఢీకొట్టి అధికారంలోకి మరో సారి రావాలని కుటీల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం నాడు తాడేపల్లి సీఎం జగన్ క్యాంప్ కార్యాలయానికి వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్లను పిలిచి ఎన్నికలపై పలు సూచనలు చేసినట్లు తెలుస్తోంది. వైసీపీ కీలక నేతలు ఏపీ ప్రభుత్వ సలహదారు సజ్జల రామకృష్ణారెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్లు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, మిథున్ రెడ్డి, వై వీ సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డిలతో జగన్ భేటీ అయ్యారు. వీరితో పాటు పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు కూడా వచ్చారు. సీఎం మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఈ నెల 27వ తేదీ నుంచి నిర్వహిస్తున్నందున జన సమీకరణతో పాటు పలు అంశాలపై చర్చిస్తున్నారు. ఇప్పటికే వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను ప్రకటించారు. నేతల విజయానికి ఎలాంటి వ్యూహాలు అవలంభించాలనే అనే దానిపై చర్చిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను న్యూట్రల్ చేయడం, తమ అభర్థుల విజయావకాశాలు మెరుగు పరచడంపై సూచనలు చేస్తున్నారు. అభ్యర్థుల మార్పులు, చేర్పుల్లో భాగంగా పిఠాపురం సీటును వంగా గీతకు అధిష్ఠానం కేటాయించిన విషయం తెలిసిందే. అదే సీటునుంచి తాను పోటీ చేస్తానని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే ప్రకటించారు. పవన్ పోటీ చేసే పిఠాపురంపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టిపెట్టారు. పవన్ను ఎన్నికల్లో ఎలా ఢీకొట్టాలి.. కావు ఓట్లను తమ వైపునకు ఎలా తిప్పుకోవాలనే అంశాలపై కీలక నేతలతో జగన్ చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.



# మంగళగిరిని గోల్డ్ హబ్గా తీర్చిదిద్దుతా

**● స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం ● లోకేష్ సమక్షంలో 200మంది టిడిపిలో చేరిక**

మంగళగిరి నుంచి ప్రత్యేక ప్రతినిధి : మంగళగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతోంది. మంగళగిరి పట్టణ ప్రముఖ బిసి నేత ఆకురాతి నాగేంద్రం సహా 200 కుటుంబాలు యువనేత నారా లోకేష్ సమక్షంలో సోమవారం ఉండవల్లి లోని నివాసంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారందరికి యువనేత నారా లోకేష్ పసువు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాగేంద్రంతో పాటు గోలి నాగార్జున, కొల్లి వెంకటరమణ, కాసుల వేణు, కాటాబత్తుల విజయ్, పెంటపాటి రవి, మునగాల శ్రీనివాస్, వద్ది వసంత, ఆకురాతి శ్రీను, చీవురి వెంకటేశ్వరరావు, నాగులపల్లి వెంకటరత్నం తెలుగుదేశం పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ బంగారు నగల పేరు చెబితే మంగళగిరి గుర్తొచ్చేవిధంగా మంగళగిరి ప్రాంతాన్ని గోల్డ్ హబ్ గా తీర్చిదిదుతామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరిలో స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకుంటాం అని చెప్పారు. కోవిడ్ సమయంలో మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు అనేక విధాలుగా సేవ చేశామని, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ 29 సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు.

గతంలో మంగళగిరికి ఐటీ కంపెనీలు తీసుకువచ్చానని, మళ్లీ అధికారంలోకి వచ్చాక పెద్దఎత్తున ఐటి కంపెనీలు తెచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానని చెప్పారు. చేనేతలను అన్నివిధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి ఇచ్చిన అన్ని హామీలన్నీ నెరవేర్చి తీరుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య, తమ్మిశెట్టి జానకీదేవి, దామర్ల రాజు, షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, జగ్గారవు రాము, మంద్రు రాము, చిలకా వెంకటేశ్వరరావు, గుంటి నాగరాజు, వంగర రమేష్, కాశిన కొండలు, వడిశ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భువనమ్మ వచ్చింది.. భరోసా ఇచ్చింది

**● నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమంపై పాట ఆవిష్కరణ**
**● పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆవిష్కరించిన టీడీపీ నేతలు**



అమరావతి బ్యూరో ప్రతినిధి : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేస్తున్న నిజం గెలవాలి కార్యక్రమం పై పార్టీ నాయకులు దారపనేని నరేంద్ర, పెద్ది వంశీ ఆధ్వర్యంలో రూపొందించిన భువనమ్మ వచ్చింది-భరోసా ఇచ్చింది అనే పాటను పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ నేతలు ఆవిష్కరించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో పార్టీ కార్యకర్తలు మనస్తాపానికి గురై 206మంది మృతిచెందారు. వారి కుటుంబాలను నారా భువనేశ్వరి నిజం గెలవాలి పేరుతో పరామర్శించి, వారిని ఆదుకుంటున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ నాయకులు రూపొందించిన పాటను పార్టీ సీనియర్ నాయకులు ఎం.ఏ.షరీఫ్, టీడీ జనార్ధన్, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, బీ.టీ.నాయుడు, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, నీలాయపాలెం విజయ్ కుమార్, మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి, నాదెండ్ల బ్రహ్మంచౌదరి తదితరులు ఆవిష్కరించారు. కుటుంబ పెద్దలను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న పార్టీ కార్యకర్తల కుటుంబాల్లో నిజం గెలవాలి కార్యక్రమాన్ని చేస్తున్న భువనమ్మ భరోసానిస్తూ ముందుకు సాగుతున్నారు. భువనమ్మ వచ్చింది-భరోసా ఇచ్చింది పాట ఆవిష్కరణ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా 206మంది కార్యకర్తలు చంద్రబాబు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక గుండెపోటుతో మృతిచెందారు. ఇప్పటి వరకు నారా భువనేశ్వరి 33రోజుల్లో, 10 విడతలుగా, 20 పార్లమెంటు నియోజకవర్గాలు, 66అసెంబ్లీ నియోజకవర్గాల్లో, 6,092కిలోమీటర్ల సుదీర్ఘ ప్రయాణం చేసి 149మంది కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, వారికి ఆర్థికసాయం అందించి వారిలో మనోధైర్యాన్ని నింపారు. చదువుకుంటున్న కార్యకర్తల కుటుంబాల్లో కొంతమందికి ఎన్టీఆర్ ట్రస్టులో చదువుకునేందుకు పూర్తిబాధ్యతలను భువనేశ్వరి చేపట్టారు. మీకు కష్టం వస్తే పార్టీ మీకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందనే నమ్మకాన్ని కార్యకర్తల కుటుంబాల్లో నింపారు. మిగిలిన కుటుంబాలను కూడా భువనేశ్వరి పరామర్శించి మీకు నేనున్నానంటూ ముందుకు కదులుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పరుచూరి కృష్ణ, వల్లూరి కిరణ్, ఎస్.పి.సాహెబ్ తదితరులు పాల్గొన్నారు



# గ్రూప్-1 మెయిన్స్ రద్దుపై హైకోర్టులో అప్పీల్

**అత్యవసర విచారణకు ఆమోదం**

అమరావతి... 2018 గ్రూప్-1 మెయిన్స్ రద్దును సవాల్ చేస్తూ హైకోర్టులో ఏపీ ప్రభుత్వం, ఏపీపీఎస్సీ అప్పీల్ చేశాయి. ఇటీవలే సింగిల్ జడ్జి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ తీర్పునిచ్చాయి. అయితే ఈ అప్పీల్ ను స్వీకరించిన హైకోర్టు అత్యవసర విచారణ కింద దీన్ని విచారించనున్నట్లు తెలిపింది. ఏపీ ప్రభుత్వం, ఏపీపీఎస్సీ చేసిన అప్పీల్ పై మంగళవారం విచారణ జరుపుతామని ఏపీ ధర్మాసనం స్పష్టం చేసింది. 2018 నాటి గ్రూప్-1 నోటిఫికేషన్ (27/2018)ను ఏపీ హైకోర్టు ఇటీవలే రద్దు చేసింది. ఇరువైపులా వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలో జవాబుపత్రాల మూల్యాంకనం సరిగ్గా జరగలేదని తేల్చిచెప్పింది. రెండోసారి, మూడోసారి ఏపీపీఎస్సీ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మూల్యాంకనంలో కూడా అవకతవకలు ఉన్నట్లు ధర్మాసనం గుర్తించింది. ఈ రెండూ పేపర్ల మూల్యాంకనంలో సరైన పద్ధతులు అనుసరించిన చట్టవిరుద్ధమని చెప్తూ.. 2022 మే 26న ఏపీపీఎస్సీ జారీ చేసిన జాబితాను రద్దు చేసింది. తాజాగా నిబంధనలకు అనుగుణంగా ప్రధాన పరీక్షలు నిర్వహించాలని ఆదేశించింది. అప్పట్లో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను ఏపీ ప్రభుత్వం, ఏపీపీఎస్సీ నిర్వహించింది. అయితే జవాబు పత్రాల ముల్యాంకనం మాన్యువల్ పద్ధతిలో రెండు సార్లు చేసి తమకి కావాల్సిన వారిని ప్రభుత్వం ఎంపిక చేసుకుని ఫలితాలు ప్రకటించిందంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఈ కేసును విచారించిన హైకోర్టు ధర్మాసనం మెయిన్స్ పేపర్లను పలుమార్లు మూల్యాంకనం చట్టవిరుద్ధమని ఏపీపీఎస్సీ విడుదల చేసిన జాబితాను రద్దు చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం, ఏపీపీఎస్సీ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అప్పీల్ చేశారు. అయితే ఈ అప్పీల్ ను హైకోర్టు అత్యవసర విచారణ కింద మంగళవారం విచారించనున్నట్లు వెల్లడించింది. 167 గ్రూప్-1 పోస్టుల భర్తీకి 2018లో ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే హైకోర్టు ప్రభుత్వం విడుదల చేసిన మెయిన్స్ జాబితాను రద్దు చేసింది. దీంతో అప్పట్లో ఉద్యోగాలు పొందినవారు ఒక్కసారిగా ఆందోళ చెందారు. ఈ నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు పొందిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇదివరకే రాష్ట్ర ప్రభుత్వం వారికి హామీ ఇచ్చింది. ఉద్యోగుల ప్రయోజనాల కోసం తాము సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై అప్పీల్ కు వెళ్తామని గతంలోనే స్పష్టం చేసింది.

# తెలంగాణలో మహిళా ఓటర్లే అధికం

**31 లక్షల ఓటర్లు ఉన్న అతిపెద్ద లోక్సభ సీటుగా మల్కాజ్గిరి రికార్డు**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: దేశంలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగిన వేళ.. అన్ని పార్టీలు కూడా కదనరంగంలోకి దూకాయి. ఎన్నికల రణరంగంలో చావో రేవో తేల్చుకోవడానికి సన్నద్ధమౌతున్నాయి. దీనికి అవసరమైన అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటోన్నాయి. ప్రచార కార్యక్రమాల్లో తల మునకలవుతున్నాయి. తెలంగాణలో మొత్తం 17 లోక్సభ స్థానాలు ఉండగా.. అత్యధికం బీఆర్ఎస్ ఖాతాలో ఉన్నాయి. తొమ్మిది స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతోంది. నాలుగు చోట్ల బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. మరో మూడింటిని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. ఏఐఎంఐఎం ఒక స్థానాన్ని నిలబెట్టుకుంది. కాంగ్రెస్ చేతిలో ఉన్న మూడుకు మూడు లోక్సభ స్థానాలు ఖాళీ అయిన విషయం తెలిసిందే. రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. తమ లోక్సభ సభ్యత్వాలకు రాజీనామా చేశారు. ఈ 17 లోక్సభ స్థానాల కోసం మే 13వ తేదీన ఒకే విడతలో పోలింగ్ జరుగనుంది. జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. ఈ పరిస్థితుల్లో తెలంగాణలో ఉన్న మొత్తం ఓటర్ల వివరాలు విడుదల అయ్యాయి. ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్.. వీటిని విడుదల చేశారు. మొత్తం ఓటర్ల సంఖ్య, అందులో వురుష ఓటర్లు, మహిళ ఓటర్ల సంఖ్య, పోలింగ్ బూత్, ఎన్ని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు అవసరమౌతాయి?.. వంటి వివరాలు ఇందులో ఉన్నాయి. దీని ప్రకారం చూసుకుంటే తెలంగాణలో ఉన్న మొత్తం ఓటర్ల సంఖ్య 3,30,00,088. ఇందులో వురుష ఓటర్లు 1,64,10,227 మంది ఉన్నారు.

మహిళా ఓటర్ల సంఖ్య 1,65,87,134. జెండర్ రేషియో 1,011గా నమోదైంది. అంటే ప్రతి వెయ్యిమంది వురుష ఓటర్లకు 1,011 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ట్రాన్స్జెండర్ల ఓట్ల సంఖ్య 2,727. 85 సంవత్సరాలకు పైనున్న వయస్సు గల ఓటర్లు 1,94,082 మంది ఉన్నారు. ఈ ఎన్నికల్లో వారందరూ ఇంట్లో నుంచే ఓటు వేసే అవకాశం ఉంది. 3,403 మంది ఎన్నారై, 5,26,340 మంది పీడబ్ల్యూడీ ఓటర్లు ఉన్నారు. 18 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ఓటర్లు 8,67,717 మంది. ఇందులో వురుషులు- 4,82,688, మహిళలు- 3,84,932, ట్రాన్స్జెండర్లు- 97 మంది. ఈవీఎంలల్లో బ్యాలెటింగ్ యూనిట్లు- 57,048, కంట్రోలింగ్ యూనిట్లు 44,569, వీవీప్యాట్స్- 48,134 అవసరమౌతాయి. తెలంగాణలో ఉన్న మొత్తం లోక్సభ స్థానాల సంఖ్య 17 కాగా.. ఇందులో జనరల్- 12, ఎస్సీ రిజర్వ్డ్-3, ఎస్టీ రిజర్వ్డ్-2. అత్యంత తక్కువ విస్తీర్ణం గల లోక్సభ నియోజకవర్గం హైదరాబాద్. అతిపెద్ద స్థానం.. ఆదిలాబాద్. ఓట్ల పరంగా చూసుకుంటే అతి తక్కువ ఓటర్లు ఉన్న లోక్సభ నియోజకవర్గం- మహబూబాబాద్. ఇక్కడ 14,23,319 మంది ఓటర్లు ఉన్నారు. అతిపెద్ద స్థానం- మల్కాజ్గిరి. ఇక్కడ ఏకంగా 31,49,416 మంది ఓటర్లు ఉన్నారు. 2004లో తెలంగాణ వరకు నమోదైన పోలింగ్ శాతం 69.95గా నమోదైంది. 2009లో- 72.70 శాతంగా నమోదైంది. ఆ తరువాత క్రమంగా పోలింగ్ శాతం తగ్గుతూ వచ్చింది. 2014లో 68.77, 2019లో 62.72 శాతం మేర ఓట్లు పోల్ అయ్యాయి.

# ఎమ్మెల్సీ కవిత ఆస్తుల అటాచ్

**ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడి సంచలనం**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన భారత్ రాష్ట్ర సమితి శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత విచారణను ఎదుర్కొంటున్నారు. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారుల కస్టడీలో ఉన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు ఢిల్లీ రోస్ అవెన్యూ న్యాయస్థానం ఆమెకు రిమాండ్ విధించింది. ఈ కేసులో కవిత భర్త దేవనపల్లి అనిల్ కుమార్ కూడా ఈడీ రాడార్లోకి వెళ్లిన విషయం తెలిసిందే. ఆయనకూ ఈడీ అధికారులు నోటీసులను జారీ చేశారు. ఆయనతో పాటు మరో నలుగులు తాజాగా ఈడీ నుంచి నోటీసులను అందుకున్న వారిలో ఉన్నారు. కవిత కార్యాలయంలో ప్రజా సంబంధాల అధికారిగా పని చేస్తోన్న రాజేష్, మరో ముగ్గురికి ఈ నోటీసులు అందాయి.

ఈ కేసులో ముమ్మర దర్యాప్తు సాగిస్తోన్న ఈడీ అధికారులు మరో అడుగు ముందుకేశారు. కవితకు చెందిన ఆస్తులను అటాచ్ చేశారు. వాటి విలువ 128.79 కోట్ల రూపాయలు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవిత పాత్ర ఉన్నట్లు ఈడీ అధికారులు గుర్తించారు. అందుకే ఆస్తులను అటాచ్ చేశారు. దీనిపై ఓ అధికారిక ప్రకటనను విడుదల చేశారు ఈడీ అధికారులు. ఆమ్ ఆద్మీ పార్టీ అధికారులకు 100 కోట్ల రూపాయల మేర ముడుపులను బదలాయించడంలో కవిత ప్రమేయం ఉన్నట్లు నిర్ధారించామని ఈడీ అధికారులు వెల్లడించారు.

# పోలీస్ శాఖ బరితెగించి ప్రవర్తిస్తోంది

**● వైసీపి కోసం దొంగ ఓట్లలో కూడా పాత్రధారులు ● ఎన్నికల కోడ్ వచ్చినా కేవలం ప్రతిపక్షాలను మాత్రమే టార్గెట్ ● ఇప్పటికే అధికార వైసీపీ అరాచకాలపై పోలీస్ బాస్ ప్రేక్షక పాత్ర ● టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య**



అమరావతి... అధికార వైసీపీ అరాచకాలను పట్టించుకోకుండా కేవలం ప్రతిపక్షాలను మాత్రమే టార్గెట్ చేస్తుండటంపై.. పోలీస్ శాఖ మీద టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా పోలీస్ శాఖ బరితెగించి ప్రవర్తిస్తోందని మండిపడ్డారు. ప్రజాగళం సభకు ( ) సెక్యూరిటీ అరేంజ్మెంట్స్ చేయమని తాము 12వ తేదీన కోరామని.. అయితే లక్షలాది మంది జనం వచ్చిన ఆ సభను చిన్నాభిన్నం చేసేందుకు పోలీసులు ప్రయత్నించారని ఆరోపించారు. తన ప్రోటోకాల్ పక్కనపెట్టి మరీ విద్యుత్ పోల్స్ ఎక్కిన వాళ్లను కిందకు దిగమని ప్రధాని నరేంద్ర మోదీ కోరారని.. దీన్ని బట్టి ఆ సభలో పోలీసులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించారో అర్థం చేసుకోవచ్చని తూర్పారపట్టారు. రాజేంద్రనాథ్ రెడ్డీ.. మీకు డీజీపీగా ఉండే అర్హత ఉందా? అని వర్ల రామయ్య ప్రశ్నించారు. గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు.. సెక్యూరిటీ ఏర్పాట్లు చూడటంలో పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఒక పోలీసు అధికారిగా కాకుండా వైసీపీ కార్యకర్తలా వ్యవహరిస్తున్నాడని నిప్పులు చెరిగారు. ఇంటెలిజెన్స్ డీజీ సీతారామాంజనేయులు పోలీస్ అధికారిగా వ్యవహరించే తీరు ఇదేనా? అని నిలదీశారు. ఈ నలుగురు ఎన్నికల విధుల్లో ఉంటే ఎన్నికలు సజావుగా సాగవన్న ఆయన.. వీరిని ఎన్నికల విధుల నుంచి తొలగించాలని తాము ఎలక్షన్ కమిషన్ (ఈసీ)ని కోరామని అన్నారు. వీళ్లు వైసీపీ కోసం దొంగ ఓట్లు కూడా వేయిస్తారని వ్యాఖ్యానించారు. ప్రధాని పాల్గొన్న సభలో కరెంట్ పోయినా పోలీసులు పట్టించుకోరా? అని అడిగారు. ఐజీ కంటే కానిస్టేబుల్ చాలా బాగా డ్యూటీ చేస్తాడని వర్ల రామయ్య కౌంటర్లు వేశారు. ఇదే సమయంలో బీజేపీ నేత పాతూరి నాగభూషణం కూడా పోలీస్ శాఖపై ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ వచ్చిన సభకు ట్రాఫిక్ ఆగిపోయిందని, తాము పాస్లు అడిగితే ఇవ్వలేదని, ఢిల్లీ నుంచి ఎస్పీజీతో ఫోన్ చేయిస్తే పాస్లు ఇచ్చారని చెప్పారు. ఆరుగురు మహిళలకు మోదీ సన్మానం చేద్దామనుకుంటే.. అందుకు అనుమతి ఇవ్వలేదన్నారు. రానున్న రోజుల్లోనూ మోదీ, అమిత్ షా సభలు రాష్ట్రంలో జరగనున్నాయని.. ఇలాంటి సంఘటలు వునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. మరోవైపు.. మోదీ సభకు భద్రతా పరంగా జాగ్రత్తలు తీసుకోవడంలో పోలీసులు విఫలమయ్యారని జనసేన నేత బండ్రెడ్డి రామకృష్ణ ఫైర్ అయ్యారు. తాము ముందుగానే చెప్పినా పట్టించుకోలేదని.. పల్నాడు ఎస్పీ రవిశంకర్ సభకు రాలేదని, ఆఫీస్లోనే కూర్చున్నారని చెప్పుకొచ్చారు.



**వైసీపీకి ఓటు వేయాలని వాలంటీర్ల ప్రచారం**

విశాఖపట్నం: ఏపీలో వైసీపీ నేతలు, వాలంటీర్లు ఎన్నికల సంఘం ఆదేశాలను ఉల్లంఘించారు. వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి వైసీపీకి, వైఎస్ జగన్కు ఓటు వేయాలని ప్రచారం చేస్తూ కనిపించారు. విశాఖపట్నం జిల్లాలోని గొలుగొండ మండలంలో వాలంటీర్లు వైఎస్ జగన్ పార్టీ తరఫున ప్రచారం చేయడంతో ఈసీ నిబంధనల ఉల్లంఘన జరిగింది. రెండు రోజుల కిందట (మార్చి 16న) కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన సమయంలోనూ వాలంటీర్లను ఎన్నికల ప్రక్రియలో భాగం చేయవద్దని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. అనంతరం ఏపీ

# ఈసీ ఆదేశాలు బేఖాతర్

ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్కుమార్ మీనా సైతం వాలంటీర్ల పాత్రపై క్లారిటీ ఇచ్చారు. ఏపీ ప్రభుత్వం నియమించిన గ్రామ, వార్డు వాలంటీర్లు ప్రభుత్వంలో భాగమే కనుక వారు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు గుర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాలంటీర్లను ఎన్నికల విధుల్లోకి తీసుకోవద్దని ఈసీఐ నుంచి తమకు స్పష్టమైన ఆదేశాలు వచ్చాయని ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులలో టీచర్లకు మినహాయింవు ఉందని, ఎన్నికల విధుల్లో దాదావు 60 శాతం వారే ఉంటారని చెప్పారు. అందుకే టీచర్లు లేకుండా ఎన్నికల ప్రక్రియ అంత తేలిక కాదన్నారు.

ఒకవేళ గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని ఎన్నికల విధుల్లోకి తీసుకుంటే కేవలం ఓటర్ల వేలికి ఇంకు వేయడానికి పరిమితం చేస్తామని ఏపీ సీఈఓ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం వాలంటీర్లను ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని హెచ్చరించినా, ఈసీ ఆదేశాలను ఏపీలో వాలంటీర్లు బేఖాతరు చేస్తున్నారు. పైగా ఇంటింటి ప్రచారానికి వెళ్లి వైఎస్ జగన్కు, వైసీపీకి ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నారు. జగనన్నను గెలిపించుకోవాలని తాము ప్రచారం చేస్తున్నామంటూ ప్రచారానికి వెళ్లిన వాలంటీర్లు బహిరంగంగానే చెబుతున్నారు. వాలంటీర్ల మాటలు విని స్థానికులు కంగుతిన్నారు. ప్రభుత్వం అందించిన పథకాలు, చేస్తున్న సంక్షేమం గురించి ప్రచారం చేయవచ్చు కానీ, పార్టీకి ఓటు వేయాలని ప్రచారం చేసే హక్కు మీకు లేదంటూ వాలంటీర్లను స్థానికులు నిలదీశారు.

ఏ కుటుంబానికి ఎంత లబ్ధి జరిగిందో చెప్పడంతో పాటు, ఫోన్ ద్వారా లబ్ధిదారుల ఫొటోలు తీసి, సేవ్ చేస్తున్నారు. తమ ఫొటోలు ఎందుకు తీస్తున్నారని సైతం అక్కడి ప్రజలు వాలంటీర్లను ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లను నిఘా వ్యవస్థలా వినియోగించుకుంటుందని, వారికి ప్రజల డేటా ఎందుకు ఇవ్వాలని గతంలో పవన్ కళ్యాణ్, టీడీపీ నేతలు ప్రశ్నించారు.

వాలంటీర్లను ప్రభుత్వ సొమ్ముతో పోషించి, వైసీపీ పార్టీ తరఫున ప్రచారం చేయిస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపించాయి. గతంలో ఈ విషయం హైకోర్టు వరకు వెళ్లగా.. వాలంటీర్లు ప్రభుత్వ పనులు మాత్రమే చేయాలని, పార్టీలకు సంబంధించిన పనుల్లో వారు జోక్యం చేసుకోకుండా చూడాలని సైతం కోర్టు ఆదేశించింది. వాలంటీర్లకు జీతాలు, వారి విధులు, ఏ అంశాల మేరకు వారిని నియమించారని సైతం గతంలో హైకోర్టు ఏపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. తాజాగా ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ వాలంటీర్ల అంశం అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ, జనసేన మధ్య మరోసారి వివాదంగా మారనుంది.

## సందేహాల నివృత్తికి
# వ్యవసాయ శాఖ చొరవ

**సద్వినియోగం చేసుకోవాలని రైతాంగానికి విజ్ఞప్తి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ద్వారా రైతులకు రైతు వేదికలలో నుండి శాస్త్రవేత్తలు ఇచ్చే సూచనలు సలహాలను విని వారి సమస్యలను నివృత్తి చేసుకునేందుకు 110 రైతు వేదికలలో వీడియోకాన్ సిస్టం ఏర్పాటు చేయడమైనది .ప్రతి మంగళవారము ఈ రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 గంటల నుండి 11:30 వరకు నేరుగా వీక్షించే అవకాశం కలగజేశారు . బుధవారం 19వ తేదీ నాడు ఉదయం 10 గంటలకు రైతు నేస్తం కార్యక్రమ ప్రారంభమవుతుంది .ఈ వారం వరిలో ప్రస్తుతం పాటించవలసిన మెళుకువలు మీద డాక్టర్ బి. శ్రీనివాస్ జగిత్యాల నుండి వారి సూచనలను రైతులకు అందజేస్తారు. అనంతరం ఆయిల్ పాము సాగులో తీసుకోవలసిన మెలకువలను గురించి డాక్టర్ రాజశేఖర్ గారు శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం డీన్ రైతులకు సూచనలు సలహాలు ఇస్తారు. వేసవిలో సాగు చేసే కూరగాయలు వాటిపై వాడే పురుగుమందులు అవశేషాల గురించి రైతులకు వివరిస్తారు ఈ కార్యక్రమము డాక్టర్ కే. కవిత రైతుల సందేహాలకు సమాధానం ఇస్తారు. రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి. గోపి పాల్గొంటారు . అందువల్ల రైతులు తమ తమ రైతు వేదికల నుండి ఈ సదవకాశాన్ని వినియోగించవలసిందిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

# రష్యా అధ్యక్షుడిగా మరోసారి
# వ్లాదిమిర్ పుతిన్



● 87.97 శాతం ఓట్లతో విజయం ● పుతిన్‌పై పోటీకి దిగిన స్నేహపూర్వక పార్టీల అభ్యర్థులు ● ఉక్రెయిన్ యుద్ధంపై, పుతిన్‌పై ఒక్క విమర్శ కూడా చేయని వైనం

**వ్లాదిమిర్ పుతిన్.. రష్యా అధ్యక్షుడే కాదు, ప్రపంచ వ్యాప్తంగా అత్యంత శక్తివంతమైన నాయకుల్లో ఒకరు. ఆయన మాత్రమే స్ట్రాంగ్ కాదు.. ఆయన నిర్ణయాలు కూడా చాలా కఠినంగా ఉంటాయి. ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తాయి. ఇందుకు నిదర్శనమైన ఘటనలు పూర్వం అనేకం ఉన్నప్పటికీ.. తాజాగా ఉక్రెయిన్‌పై దాడిని ఆయనను నియంతగా మార్చేస్తోంది. అవును.. రష్యా అధ్యక్షుడు పుతిన్ మరో నియంతగా పరిణమిస్తున్నారంటూ యావత్ ప్రపంచం నిందిస్తోంది. దానికి కారణం ఉక్రెయిన్‌పై యుద్ధమే అని ప్రాథమికంగా చెప్పవచ్చు. ప్రభుత్వ పాలనలోనే కాకుండా అన్ని అంశాల్లోనూ కఠినంగా, వ్యూహాత్మకంగా వ్యవహరించే పుతిన్ గురించి కీలక వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం**





రష్యా అధ్యక్షుడిగా వ్లాదిమిర్ పుతిన్ మరోసారి ఎన్నికయ్యారు. శుక్రవారం ప్రారంభమై ఆదివారం వరకు మూడు రోజులపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో ఆయన 87.97 శాతం ఓట్లతో విజయం సాధించారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పోలింగ్ జరిగింది. ఉక్రెయిన్ యుద్ధ ప్రభావిత ప్రాంతంలో ఆన్‌లైన్ ఓటింగ్‌కు అవకాశం కల్పించారు. 60 శాతానికి మించి పోలింగ్ శాతం నమోదయింది. పుతిన్‌పై మూడు స్నేహపూర్వక పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటీకి దిగారు. ఈ ముగ్గురు వ్యక్తులు గత 24 ఏళ్ల పుతిన్ పాలనపై, ఉక్రెయిన్ యుద్ధంపై చిన్న విమర్శ కూడా చేయకపోవడం గమనార్హం. అత్యంత కఠినమైన ఆంక్షల మధ్య ఈ ఎన్నికలు జరిగాయి. ఉక్రెయిన్ యుద్ధం, పుతిన్‌పై బహిరంగ విమర్శలు చేయకుండా ఆంక్షలు విధించారు. పుతిన్‌కు రాజకీయ శత్రువైన అలెక్సీ నవ ల్‌నీ గత నెలలో చనిపోయిన నేపథ్యంలో ఎన్నికలు జరిగాయి. ఇక పుతిన్‌ను విమర్శించిన వారిలో చాలా మంది జైలులో ఉండగా.. కొందరు విదేశాల్లో తలదాచుకుంటున్నారు.

### మూడో ప్రపంచ యుద్ధం ముప్పు

అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికైన తర్వాత పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా, నాటో మిలిటరీ కూటమి మధ్య యుద్ధం జరిగితే మూడో ప్రపంచ యుద్ధం ముప్పు ఉంటుందని హెచ్చరించారు. ఈ యుద్ధాన్ని ఎవరూ కోరుకోవడం లేదని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచంలో అన్నీ సాధ్యమేనని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం చేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై చర్చించేందుకు ఫ్రాన్స్‌తో పాటు ఇంగ్లండ్‌ను ఎంచుకున్నామని పుతిన్ తెలిపారు.

### చైనా బాటలోనే

నిజానికి రష్యా రాజ్యాంగం ప్రకారం అధ్యక్ష పదవిలో రెండు పర్యాయాలకు మించి కొనసాగటానికి వీలులేదు. ఈ కారణంతో 2008లో అధ్యక్ష పదవి నుంచి దిగినప్పటికీ, ప్రధాన మంత్రి పదవి చేపట్టి తన చెప్పుచేతల్లో ఉండే మెద్వెదేవ్‌ను అధ్యక్షుడిగా ఎన్నియ్యేట్లు చక్రం తిప్పాడు పుతిన్. అలా తన హవా తగ్గకుండా చూసుకున్నాడు. అయితే, పదవీకాంక్షతో రగిలిపోయిన పుతిన్.. ఆ సమయంలో అధ్యక్షుడి పదవీకాలాన్ని నాలుగేళ్ల కాలం నుంచి ఆరేండ్లకు పెంచుతూ రాజ్యాంగ సవరణ తీసుకువచ్చారు. 2012 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో పుతిన్ మరోసారి అధ్యక్షుడు కాగా.. మెద్వెదేవ్ ప్రధానిగా ఎన్నికయ్యారు. అనంతరం దేశంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలతో అధ్యక్షుడిగా పుతిన్ మరింతగా బలపడిపోయారు. 2021లో జరిగిన ఎన్నికల్లో పుతిన్‌కు చెందిన అధికార యునైటెడ్ రష్యా పార్టీ భారీ విజయం సాధించింది. 450 స్థానాలున్న రష్యన్ డ్యూమా (పార్లమెంటు దిగువ సభ)లో పాలక పార్టీకి మూడింట రెండొంతుల మెజార్టీ లభించింది. మొత్తం పోలైన ఓట్లలో అధికార పార్టీ 49.8శాతం దక్కించుకోగా, 19 శాతం ఓట్లతో రెండో స్థానంలో నిలిచింది రష్యా కమ్యూనిస్ట్ పార్టీ. పుతిన్ అధ్యక్ష పదవీకాలం 2024కి ముగియనుంది, కానీ అధికారం నుంచి వైదొలగడానికి ఇష్టపడని పుతిన్, మరో 12ఏళ్లు తానే అధ్యక్షుడిగా కొనసాగేందుకు వీలుగా చేసిన రాజ్యాంగ సవరణను తీసుకొచ్చారు. 2020 మార్చిలోనే రష్యా పార్లమెంట్తో ఆమోద ముద్ర వేయించుకున్నారు. ఈ సవరణలకు 383 అనుకూల ఓట్లు రాగా, వ్యతిరేకంగా ఒక్క ఓటు కూడా పడకపోవడం గమనార్హం. 43 మంది పార్లమెంట్ సభ్యులు హాజరు కాలేదు. ఈ రాజ్యాంగ సవరణతో పుతిన్ 2036 వరకు రష్యా అధ్యక్షుడి పదవిలో కొనసాగే అవకాశం ఉంది. మొత్తానికి పుతిన్ కూడా చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ మార్గంలో తాను శాశ్వత అధ్యక్షుడిగా ఉండాలని భావిస్తున్నారు.



### ప్రతిపక్షం ఉందా..?

రాజకీయంగా తనకు అడ్డు ఉండొద్దనే ఉద్దేశంతో విపక్షాల పట్ల క్రూరంగా వ్యవహరించారు పుతిన్. దేశంలో ప్రతిపక్ష పార్టీలు బలపడకుండా అణచివేత విధానాలు అవలంబించాడు. గత ఎన్నికల్లో అధికార పార్టీ రిగ్గింగ్‌కు పాల్పడినట్టు ప్రతిపక్ష పార్టీలు తీవ్ర ఆరోపణలు చేశాయి. కానీ, అవేవీ లెక్కకు రాలేదు.

ప్రస్తుతం రష్యా కమ్యూనిస్ట్ పార్టీ దేశంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉంది. కానీ అనేక సందర్భాల్లో ఇది పుతిన్‌కు మద్దతుగా నిలుస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో పుతిన్పై వ్యతిరేకత పెరిగినట్లు సూచనలు కనిపిస్తున్నాయి. రష్యా ఆఫ్ ద ఫ్యూచర్ పార్టీకి చెందిన అలెక్సీ నావల్నీ దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు బలమైన ప్రత్యర్థిగా మారాడు. అన్ రిజిస్టర్డ్ పార్టీగా ఉండి పార్లమెంటులో ప్రాతినిధ్యం లేనప్పటికీ పుతిన్‌కు కంటిలో నలుసులా మారింది నావల్‌నీ పార్టీ. ఈ క్రమంలోనే 2020 అగస్టులో ప్రతిపక్ష నేత నావల్‌నీపై విషప్రయోగం జరిగినట్టుగా ఆరోపణలు వచ్చాయి. సైబీరియా నుంచి మాస్కోకి తిరిగివస్తుండగా, మార్గమధ్యంలో విమానంలో బాత్రూంకి వెళ్లి అపస్మారకస్థితిలో కింద పడిపోయాడు నావల్‌నీ. నావల్‌నీ ప్రయాణిస్తున్న విమానం ఓమ్స్కు నగరంలో ఎమర్జెన్సీ ల్యాండ్ అయ్యింది. అపస్మారకస్థితిలో ఉన్న నావల్‌నీకి వెంటిలేటర్ ద్వారా చికిత్స అందించారు వైద్యులు. నావల్‌నీ బోర్డింగ్ సమయంలో ఎయిర్‌పోర్టులో టీ తాగారని, ఆ టీలోనే విషం కలిపి ఉంటారని అనుమానాలు వ్యక్తమయ్యాయి. నావల్‌నీపై నాడీ వ్యవస్థను దెబ్బ తీసే నోవిచోక్ విష ప్రయోగం కచ్చితంగా జరిగిందనీ, అతన్ని హతమార్చడానికి ప్రయత్నించారనీ, ఈ చర్యలను ఖండిస్తున్నామని జర్మన్ ఛాన్సలర్ ఏంజెలా మెర్కల్ ప్రకటించారు.

### బలమైన నేతగా ఎదిగిన అలెక్సీ నావల్‌నీ...

అవినీతి వ్యతిరేక ఉద్యమాలతో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల్లో బలమైన నేతగా ఎదిగారు అలెక్సీ నావల్‌నీ. అధ్యక్షుడు పుతిన్‌పై అవినీతి ఆరోపణలు చేస్తూ పలుమార్లు జైలుకు కూడా వెళ్ళాడు. ఇక ప్రత్యర్థులు నావల్‌నీపై పలుమార్లు దాడులు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. గతంలో కూడా ఒకసారి నావల్‌నీపై విష ప్రయోగం జరిగింది. అధ్యక్షుడు పుతిన్ విష ప్రయోగం చేయించారని పలువురు అనుమానం వ్యక్తం చేశారు. ఆ సమయంలో నావల్‌నీని జర్మనీకి తరలించి చికిత్స అందించారు అధికారులు. 17 జనవరి, 2012న మాస్కోకు తిరిగి వచ్చాడు అలెక్సీ నావల్నీ. అయితే, ఇటీవల ఉగ్రవాద, మనీ లాండరింగ్ కేసులలో అలెక్సీ నావల్‌నీని రష్యా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జైలు జీవితం గడుపుతున్న నావల్నీ ఆరోగ్యం క్షీణించినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి.

### విమర్శకులపై విష ప్రయోగం..

గతంలో కూడా రష్యా ప్రభుత్వాన్ని విమర్శించిన కొందరిపై విష ప్రయోగాలు జరిగాయి. 2018 లో రష్యా గూఢచారి సెర్గై స్క్రిపల్, అతని కూతురిపై కూడా ఈ విష ప్రయోగం జరిగింది. అలాగే రష్యా ఇంటెలిజెన్స్ సేవలను తీవ్రంగా విమర్శించిన ప్యోటర్ వెర్జిలోవ్‌పై కూడా అదే సంవత్సరం నోవిచోక్ విష ప్రయోగం జరిగింది. వీరంతా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఇదంతా పుతిన్ డైరెక్షన్‌లోనే జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. ఈ సంఘటలన ఆధారంగా పుతిన్ ఒక నియంతగా పరిణమిస్తున్నారని అంటున్నారు విశ్లేషకులు.

### పదేళ్లలో పుతిన్ రష్యా రూపురేఖలే మార్చేశారు

ఒకానొక సమయంలో రష్యాను అమెరికా నేతృత్వంలోని సైనిక సంస్థ నాటోలో భాగం చేసేందుకు పుతిన్ మానసికంగా సిద్ధమైనట్లు చెబుతున్నారు. కానీ నాటోలో రష్యాకు ఆశించిన గౌరవం లభించదని భావించినప్పుడు, పుతిన్ తన దేశాన్ని తిరిగి పాత వైభవానికి తీసుకురావడానికి కృషి చేయడం ప్రారంభించాడు. కేవలం పదేళ్లలో రష్యా రూపురేఖలు మార్చేసి అమెరికాకు సైనికాధికారంతో సవాల్ విసరడం మొదలుపెట్టాడు.

## పుతిన్ ప్రస్థానం..



వ్లాదిమిర్ పుతిన్ 7 అక్టోబర్ 1952లో రష్యాలోని సెయింట్ పీటర్‌సన్‌బర్గ్‌లో జన్మించారు. ఆయన తండ్రి రెండో ప్రపంచ యుద్ధంలో సబ్‌మెరైన్‌లో పనిచేసేవారు. తల్లి ఫ్యాక్టరీలో కార్మికురాలు. 1990 వరకు ఆ దేశ గూఢచార సంస్థ 'కేజీబీ'లో పనిచేశారు. సోవియన్ యూనియన్ పతనానంతరం రష్యా రాజకీయాల్లోకి ప్రవేశించారు.
1999లో బోరిస్ ఎల్సిన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఏడాది పాటు రష్యా ప్రధాన మంత్రిగా పనిచేశారు. 2000లో అధ్యక్ష పదవిని అధిరోహించారు. 2008 వరకు రెండు సార్లు ఈ పదవిలో ఉన్నారు. ఏ నాయకుడూ రెండు పర్యాయాలు వరుసగా అధ్యక్ష పదవిలో కొనసాగరాదన్న రష్యా రాజ్యాంగ నిర్దేశాన్ని అధిగమించడానికి 2008 ఎన్నికల్లో ప్రధానమంత్రి పదవిని చేపట్టారు. మళ్లీ 2012 ఎన్నికల్లో మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.
మూడోసారి పదవీకాలంలోనే 2014లో ఉక్రెయిన్‌పై సైనిక చర్య చేపట్టి, క్రిమియాను జనవాక్య సేకరణ(రెఫరెండం) సాకుతో రష్యాలో కలిపేసుకున్నారు. 2018 ఎన్నికల్లో నాలుగోసారి మళ్లీ భారీ మెజారిటీతో గెలిచారు. అనంతరం రష్యా అధ్యక్షుడి పదవీకాలంపై పరిమితులను తొలగించేసుకున్నారు. 2036 వరకు తానే అధ్యక్షుడిగా కొనసాగేలా రాజ్యాంగంలో మార్పులు చేసుకొన్నారు. 2013- 2016 సమయంలో పుతిన్.. నాలుగు సార్లు ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన వ్యక్తిగా ఎన్నికయ్యారు. ఎదుటివారిని ఆత్మరక్షణలోకి నెట్టేయడంలో ఆయన దిట్ట. మొదట్లో చెచెన్ వేర్పాటు వాదులను పుతిన్ అణచివేసిన తీరు ప్రజలను ఆకట్టుకుంది. 2012 మే 7 నుంచి రష్యా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. గతంలో 2000 నుంచి 2008 వరకు అధ్యక్షుడిగా, 2008 నుండి 2012 వరకు రష్యా ప్రధాన మంత్రిగా పనిచేశారు. అధ్యక్షుడు కాక ముందు బోరిస్ యెల్ట్సిన్ హయాంలో 1999 నుండి 2000 వరకు ప్రధానిగా పని చేశాడు పుతిన్.

### అత్యధిక కాలం అధికారంలో ఉన్న నాయకుడు

అతను ఇప్పుడు రష్యా 200 సంవత్సరాల చరిత్రలో ఎక్కువ కాలం పనిచేసిన నాయకుడిగా జోసెఫ్ స్టాలిన్‌ను అధిగమించాడు. ఉక్రెయిన్ యుద్ధంలో మూడో సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా రష్యాలో 2024 ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికలకు ముందు, పుతిన్ రష్యా ప్రజలను అస్తిత్వ ముప్పు అని పిలిచారు రష్యా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడంలో పుతిన్ విజయం సాధించారు. అతను ఈ ఎన్నికలలో కఠినమైన పోటీని ఎదుర్కోలేదు. చాలా తక్కువ మద్దతుతో ముగ్గురు అభ్యర్థులను ఎదుర్కొన్నాడు. వారు నికోలాయ్ ఖరిటోనోవ్, లియోనిడ్ స్టట్‌లస్కి, వ్లాడిస్లావ్ డావ్‌నోకోవ్ పోటీ పడ్డారు. శుక్ర, శనివారాల్లో చాలా చోట్ల పుతిన్‌కు వ్యతిరేకంగా నిరసనలు, బ్యాలెట్ పేపర్లను పాడు చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. ఆదివారం కూడా కొన్ని చోట్ల పుతిన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

### పోటీలో బలమైన అభ్యర్థి లేకపోవడంతో

రష్యాలోని మొత్తం 114.2 మిలియన్ల ఓటర్లలో 63 శాతం మంది శుక్రవారం, శనివారాల్లో ఓటు వేశారు. ఆదివారం, దివంగత అలెక్సీ నవల్‌నీ భార్య, అతని మద్దతుదారులు పుతిన్‌కు వ్యతిరేకంగా నూన్ అనే నినాదాన్ని లేవనెత్తడం ద్వారా నిరసన ఓటింగ్కు పిలుపునిచ్చారు. అయితే పోటీలో బలమైన అభ్యర్థి లేకపోవడంతో, ఈ పిలుపు పుతిన్‌కు గణనీయమైన నష్టాన్ని కలిగించింది. ఆదివారం మధ్యాహ్నం పోలింగ్ కేంద్రాల వద్ద యువకుల రద్దీ కనిపించింది. భారతదేశం, ఆస్ట్రేలియా, జపాన్, అర్మేనియా, కజకిస్తాన్, జార్జియా, ఇతర దేశాలలోని రష్యన్ రాయబార కార్యాలయాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లలో కూడా ఇలాంటి ఓటర్లు కనిపించారు. మొత్తం 80 లక్షల మంది ఆన్‌లైన్‌లో ఓటు వేశారు.



### 2030 వరకు అత్యున్నత పదవిలో

రష్యా రాజ్యాంగం ప్రకారం ఎన్నికైన అధ్యక్షుడు 6 ఏళ్ల పాటు అధికారంలో ఉంటారు. దీంతో 2024లో పుతిన్ మళ్లీ ఎన్నిక కావటంతో 2030 వరకు అత్యున్నత పదవిలో కొనసాగుతారు. 2021లో రష్యా ప్రజలు కేవలం రెండుసార్లు మాత్రమే అధ్యక్ష పదవికి పోటీ పడేలా చట్టంపై పుతిన్ సంతకం చేశారు. అయితే ఈ చట్టం ప్రకారం పుతిన్ మరో రెండుసార్లు పోటీ చేసే అవకాశం ఏర్పడింది.

## ఐపీఎల్‌కు కొత్త జెర్సీతో బరిలోకి దిగుతున్న గుజరాత్




ఈ ఏడాది గుజరాత్ టైటాన్స్ (జీటీ) కొత్త జెర్సీతో బరిలోకి దిగనుంది. 2024 ఐపీఎల్ సీజన్ తాలూకు కొత్త జెర్సీ వీడియోను ఎక్స్ (గతంలో ట్విటర్) ద్వారా తాజాగా విడుదల చేసింది. ఈ 17వ సీజన్లో గుజరాత్ మార్చి 24న అహ్మదాబాద్లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ముంబైతో జరిగే మ్యాచ్తో తన జర్నీని ప్రారంభించనుంది. అలాగే కొత్త సారథి శుభమాన్ గిల్ నేతృత్వంలో గుజరాత్ ఆడనుంది.
ట్రేడింగ్లో భాగంగా హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్కు వెళ్లిపోవడంతో గిల్కు కెప్టెన్సీ దక్కిన విషయం తెలిసిందే.
కాగా, పాండ్యా సారథ్యంలో గుజరాత్ 2022లో టైటిల్ గెలిచింది. ఆ తర్వాత గతేడాది ఫైనల్కి వెళ్లింది. కానీ, చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ఓటమితో రెండోసారి టైటిల్ చేజార్చుకుంది. ఫైనల్లో ఓటమితో రన్నరప్తో సరిపెట్టుకుంది. ఇదిలాఉంటే.. దుబాయి వేదికగా జరిగిన మినీ వేలంలో జీటీ.. ఆఫ్గాన్ ఆల్రౌండర్ అజ్మతుల్లా ఓమర్జై, ఆస్ట్రేలియా ఆటగాడు స్పెన్సర్ జాన్సన్లను కొనుగోలు చేసింది. అలాగే ఇప్పటికే గుజరాత్ బ్యాటింగ్ లైనప్ కూడా చాలా స్ట్రాంగ్గానే ఉంది. గిల్, కేన్ విలియమ్సన్, డేవిడ్ మిల్లర్, సాయి సుదర్శన్, వృాఎద్ధిమాన్ సాహా, విజయ్ శంకర్, షారూఖ్ ఖాన్ లాంటి ఆటగాళ్లు జీటీలో ఉన్నారు. అయితే, కీలక బౌలర్ మహ్మద్ షమీ జట్టుకు దూరం కావడం గుజరాత్కు ఇబ్బంది కలిగించే విషయం.
2024 ఐపీఎల్కు గుజరాత్ టైటాన్ స్క్వాడ్ ఇదే..
డేవిడ్ మిల్లర్, శుభమాన్ గిల్ (కెప్టెన్), కేన్ విలియమ్సన్, మాథ్యూ వేడ్, వృాఎద్ధిమాన్ సాహా, సాయి సుదర్శన్, విజయ్ శంకర్, షారూఖ్ ఖాన్, అభినవ్ మనోహార్, దర్శన్ నలకండే, జయంత్ యాదవ్, రాహుల్ తేవాటియా, నూర్ అహ్మద్, సాయి కిశోర్, రషీద్ ఖాన్, జాషువా లిటిల్, ఉమేష్ యాదవ్, సుశాంత్ మిశ్రా, కార్తీక్ త్యాగి, మానవ్ సుత్రా, స్పెన్సర్ జాన్సన్, రాబిన్ మింజ్, మోహిత్ శర్మ, అజ్మతుల్లా ఓమర్జై.

# లక్నో ఫ్రాంచైజీకి గుడ్ న్యూస్



ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభానికి ముందు లక్నో సూపర్ జెయింట్స్ అభిమానులకు గుడ్ న్యూస్. ఆ జట్టు కెప్టెన్ కేఎల్ రాహుల్ అందుబాటులోకి వచ్చాడు. కుడి తొడ కండరాల నొప్పితో బాధపడుతున్న అతను పూర్తిగా కోలుకున్నాడు. దాంతో ఐపీఎల్ 2024 సీజన్ ఆడేందుకు బీసీసీఐ మెడికల్ టీమ్ అతనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.
ప్రస్తుతం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ఉన్న రాహుల్.. మ్యాచ్ ఫిట్నెస్ సాధించాడు. ఎన్సీఏ మెడికల్ టీమ్ పెట్టిన ఫిట్నెస్ టెస్ట్లో అతను పాసయ్యాడు. దాంతో అతనికి ఐపీఎల్ ఆడే అనుమతి లభించింది. అయితే ఆరంభ మ్యాచ్లో అతను వికెట్ కీపింగ్ చేయవద్దని, కేవలం స్పెషలిస్ట్ బ్యాటర్గా మాత్రమే జట్టులో కొనసాగాలని సూచించింది.
ఆ ఒక్కటి తప్పా..
వికెట్ కీపింగ్ చేస్తే గాయం మళ్లీ తిరగబెట్టే అవకాశం ఉందని హెచ్చరించింది. 'కేఎల్ రాహుల్ పూర్తి ఫిట్నెస్ సాధించాడు. మరో రెండో రోజుల్లో అతను లక్నో ఫ్రాంచైజీతో కలవనున్నాడు. అతను తొడ కండరాల నొప్పితో బాధపడ్డాడు. ఇంజెక్షన్ల సాయంతో ఆటను కొనసాగించాడు. అనంతరం ఎన్సీఏలో చేరి రిహాబిలిటేషన్ తీసుకున్నాడు.
ప్రస్తుతం అతను ఫిట్గా ఉన్నాడని ఎన్సీఏ డిక్లేర్ చేసింది. కొద్ది రోజుల వరకు కీపింగ్ చేయవద్దని సూచించింది.'అని ఓ అధికారి మీడియాకు తెలిపారు.
ఇంగ్లండ్తో టెస్ట్ సిరీస్లో భాగంగా హైదరాబాద్ టెస్ట్లో తొడ కండరాల్లో నొప్పి ఉన్నట్లు రాహుల్.. ఫిజియోలకు ఫిర్యాదు చేశాడు. దాంతో అతన్ని సిరీస్ నుంచి తప్పించి ఎన్సీఏకు పంపించారు.
ఐపీఎల్కు ముందు..
గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇంగ్లండ్తో చివరి నాలుగు టెస్టకు రాహుల్ దూరమయ్యాడు. దాంతో ఐపీఎల్ 2024 సీజన్ ఆడటం కూడా కష్టమేననే అభిప్రాయం వ్యక్తమైంది. చివరి టెస్టు ముందు 90 శాతం ఫిట్నెస్ సాధించినా.. బీసీసీఐ అతన్ని ఆడించే ప్రయత్నం చేయలేదు. ఎక్స్పర్ట్ ఓపినియన్ కోసం ఇంగ్లండ్ పంపించింది.
ఇక కేఎల్ రాహుల్తో పాటు వెన్ను నొప్పితో బాధపడుతున్న శ్రేయస్ అయ్యర్కు కూడా ఐపీఎల్ ఆడేందుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. రంజీ ట్రోఫీ ఫైనల్లో అయ్యర్కు వెన్ను నొప్పి తిరగబెట్టింది. దాంతో అతని చివరి రెండు రోజులు మైదానంలోకి అడుగుపెట్టలేదు. ఎన్సీఏలో చేరి చికిత్స తీసుకున్నాడు. పూర్తి ఫిట్నెస్ సాధించడంతో అతను కేకేఆర్ జట్టుతో కలిసాడు.
మార్చి 22న ఐపీఎల్ 2024 సీజన్కు తెరలేవనుండగా.. మార్చి 24న రాజస్థాన్ రాయల్స్తో లక్నో సూపర్ జెయింట్స్ తమ క్యాంపైన్ను ప్రారంభించనుంది.

# ప్రతిష్ఠాత్మకమైన లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్



లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ మూస పద్ధతులను బద్దలు కొట్టి, పరిమితులను అధిగమించి, శ్రేష్ఠతను పునర్నిర్వచించిన అద్భుతమైన మహిళల అత్యుత్తమ విజయాలను సెలబ్రేట్ చేసుకుంటుంది. ఈ ట్రయల్బ్లేజర్లు, ప్రత్యేకించి క్రీడా రంగంలో, చరిత్రలో చెరగని ముద్ర వేయడంతో పాటు, గొప్పతనాన్ని కోరుకునేలా మరియు నిబంధనలను సవాలు చేసేలా ఇతరులను ప్రేరేపించారు.
లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి అద్భుతమైన విజయాలను ప్రదర్శిస్తూ వారి మార్గదర్శక స్ఫూర్తిని గౌరవిస్తుంది. వారి కథలు ఆశ మరియు సాధికారత యొక్క దీపస్తంభాలుగా పనిచేస్తాయి, ఒకరి అభిరుచులను కొనసాగించడంలో మరియు ప్రపంచంలోని మార్పు కోసం సరిహద్దులు ఉండవని మనకు గుర్తు చేస్తాయి. ఆసియా క్రీడలు 2022లో టేబుల్ టెన్నిస్లో పతకం గెలిచిన మొదటి భారతీయ మహిళల డబుల్స్ జంటగా అయ్హికా ముఖర్జీ మరియు సుతీర్థ ముఖర్జీ నిలిచారు. ఆ తర్వాత ప్రపంచ నం.2, 4లో ఉన్న చైనా జోడీ చెన్ మెంగ్, వాంగ్ యిదీలపై చారిత్రాత్మక విజయంతో వీరిద్దరూ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. షాట్పుటర్ కిరణ్ బలియన్ 2022 ఆసియా షాట్పుట్ విభాగంలో క్రమశిక్షణలో భారతదేశానికి మొదటి పతకాన్ని సాధించాడు. ఫీల్డ్ ఈవెంట్లో ఆమె సాధించిన కాంస్య పతకం 1951 ఆసియా క్రీడల ప్రారంభ తర్వాత భారతదేశం యొక్క మొదటి షాట్ పుట్ పతకం.
2022 ఆసియా క్రీడల్లో పతకం సాధించిన తొలి భారతీయ 100 మీటర్ల

## అద్భుతమైన మహిళా రికార్డ్ హోల్డర్స్

హర్డిలర్గా జ్యోతి యర్రాజీ నిలిచింది. జాతీయ రికార్డు హోల్డర్ 12 నిమిషాల 91 సెకన్ల టైమింగ్తో రజత పతకాన్ని కైవసం చేసుకుంది.
సిఏ భవానీ దేవి 2023లో కాంస్య పతకాన్ని గెలుచుకోవడం ద్వారా ఆసియా ఫెన్సింగ్ ఛాంపియన్షిప్లో పతకం సాధించిన తొలి భారతీయ ఫెన్సర్గా నిలిచింది. క్వార్టర్-ఫైనల్స్లో, దేవి జపాన్కు చెందిన మిసాకి ఎమురాపై 15-10తో చెప్పుకోదగ్గ స్కోరు సాధించి ఉజ్బెకిస్థాన్కు చెందిన జైనాబ్ దైబెకోవాతో సెమీ-ఫైనల్కు చేరుకుంది.
భారత మహిళల కబడ్డీ జట్టు ఫైనల్లో చైనీస్ తైపీని ఓడించి ఆసియా క్రీడల్లో తమ విభాగంలో మూడుసార్లు బంగారు పతకాన్ని గెలుచుకున్న మొదటి జట్టుగా నిలిచింది. ఈ జట్టు గతంలో 2010, 2014లో పతకాలు సాధించింది. సుక్రతి సక్సేనా, రూపమ్ దేవేది, స్వరాంజలి సక్సేనా మరియు అపలా రాజ్వంశీ మహిళల బృాఎందం ద్వారా నాలుగు చక్రాల వాహనంలో అత్యంత వేగవంతమైన గోల్డెన్ క్వాడ్రిలేటరల్ యాత్రను సాధించారు. వారు 6 రోజుల, 14 గంటల, 5 నిమిషాల్లో 6,263 కి.మీ.ను పూర్తి చేశారు. ఈ యాత్ర మే 10, 2023 ఉదయం 1:35 గంటలకు, ఇండియా గేట్, న్యూఢిల్లీ నుండి ప్రారంభమై, మే 16, 2023న, సాయంత్రం 4:30 గంటలకు న్యూ దిల్లీలోని సుబ్రొటో పార్క్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్లో ముగిసింది.
30 సంవత్సరాలకు పైగా, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ అన్ని వర్గాల భారతీయుల చాతుర్యం, ప్రతిభ మరియు విజయాల యొక్క మనోహరమైన చరిత్రగా ఉంది. ఈ విజేతలలో, మహిళలు అసాధారణమైన ఆశయం మరియు అత్యుత్తమ అంకితభావంతో ముందుండి నడిపించారు, స్ఫూర్తితో మరియు స్ఫూర్తిదాయకమైన దృాఎఢమైన ఛాంపియన్లుగా ప్రకాశించారు. హద్దులు దాటి, అసాధారణమైన విజయాలను ప్రదర్శించిన మహిళా రికార్డ్ హోల్డర్లందరికీ మా హృాఎదయపూర్వక అభినందనలు మరియు కృాఎతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని వత్సల కౌల్ బెనర్జీ, కన్సల్టింగ్ ఎడిటర్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు పబ్లిషర్, హచెట్ ఇండియా అన్నారు.

### విజయవంతంగా ముగిసిన హ్యుందాయ్ మోటార్

# ఇండియా బ్లైండ్ క్రికెట్ సమర్థ్ ఛాంపియన్‌షిప్






గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హ్యుందాయ్ చొరవతో సమర్థ్ ఆధ్వర్యంలో ఐదు మ్యాచ్ల అంతర్జాతీయ ద్వైపాక్షిక అంధుల టి20 క్రికెట్ సిరీస్ - సమర్థ్ ఛాంపియన్షిప్ ముగింపును ప్రకటించింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ ఎన్జిఓ భాగస్వామి, 'సమర్థనం ట్రస్ట్ ఫర్ ది డిసేబుల్డ్', 'క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ ఇండియా' భాగస్వామ్యంతో, ఐదు మ్యాచ్ల సిరీస్లో అసాధారణ పరుగుల వేట, బౌలింగ్లో కొన్ని మరవురాని క్షణాలు జరిగాయి. మరియు రెండు జట్లచే ఫీల్డింగ్ ప్రయత్నాలు.భారత పురుషుల అంధుల క్రికెట్ జట్టు మొత్తం ఐదు మ్యాచ్లో శ్రీలంక పురుషుల అంధుల క్రికెట్ జట్టును ఓడించి సిరీస్లో ఆధిపత్యం చెలాయించింది. వికలాంగుల కోసం అవగాహన, చైతన్యం మరియు మరింత సమగ్ర సమాజాన్ని సృాఎష్టించడం ఈ చొరవ యొక్క లక్ష్యం.ముగింపు వేడుకలో హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఎండి సిఈఓ ఉన్ సూ కిమ్ మాట్లాడుతూ, హ్యుందాయ్ మోటార్ ఇండియాలో, 'మానవత్వం కోసం పురోగతి' యొక్క ప్రపంచ దృాఎష్టికి మా నిబద్ధతలో మేము స్థిరంగా ఉన్నాము. వికలాంగుల కోసం మరింత సమగ్ర సమాజాన్ని సృాఎష్టించే లక్ష్యంతో గత సంవత్సరం మేము 'సమర్త్ బై హ్యుందాయ్' కార్యక్రమాన్ని ప్రారంభించాము. క్రికెట్ సిరీస్ చొరవ వికలాంగులకు అవగాహన పెంచడానికి మరియు సాధికారతను సులభతరం చేయడానికి మా అంకిత ప్రయత్నాలను సూచిస్తుంది. భారతీయులకు క్రికెట్ కేవలం క్రీడల కంటే ఎక్కువ కాబట్టి, ఇది ఐక్యత యొక్క సాంస్కృాఎతిక శక్తి, కాబట్టి మేము వికలాంగుల కోసం సామాజిక సమానత్వాన్ని మరింత ప్రోత్సహించడానికి బ్లైండ్ క్రికెట్ని ఎంచుకున్నాము. మేము భారతదేశం యొక్క సమగ్ర అభివృాఎద్ధికి ప్రాధాన్యతనిస్తూనే ఉన్నందున, మా సామాజిక ప్రయత్నాల ద్వారా మరింత దయగల సమాజాన్ని పెంపొందించడం ద్వారా వికలాంగులకు మద్దతు ఇవ్వడం మా లక్ష్యం. ఇంత గొప్ప ప్రదర్శన చేసినందుకు భారత పురుషుల అంధుల క్రికెట్ జట్టును మేము అభినందిస్తున్నామన్నారు. ముగింపు వేడుకకు ప్రత్యేక అతిథిగా భారత పురుషుల క్రికెట్లో మాజీ ఫాస్ట్ బౌలర్ ప్రవీణ్ కుమార్ మరియు మాజీ భారత క్రికెటర్ కోచ్ మరియు 1983 ప్రపంచ కప్ విజేత భారత జట్టు సభ్యుడు మదన్ లాల్ శర్మ హాజరయ్యారు.
1వ మరియు 2వ మ్యాచ్లలో వరుసగా 132 పరుగులు మరియు 134 పరుగుల భారీ పరుగుల తేడాతో విజయం సాధించిన టీమ్ ఇండియా మొత్తం సిరీస్లో ఆధిపత్యం చెలాయించింది మరియు 3వ మ్యాచ్లో 7 వికెట్ల తేడాతో భారీ విజయంతో విజయ పరంపరను కొనసాగించింది.
సమర్థ్ ఛాంపియన్షిప్లోని 4వ టీ20లో, టీం ఇండియా 8 వికెట్ల తేడాతో శ్రీలంకను ఓడించింది మరియు ఈ తిరుగులేని ఆధిక్యాన్ని అనుసరించి, ఫైనల్ మ్యాచ్లో టీమ్ ఇండియా మొత్తం 227 పరుగులతో 90 పరుగుల తేడాతో టీమ్ శ్రీలంకను ఓడించింది.

### ఐపీఎల్ ఓపెనింగ్ మ్యాచ్ టికెట్ల కోసం

# అశ్విన్ తంటాలు..!



మరో నాలుగు రోజుల్లో ఐపీఎల్ 2024 ప్రారంభం కానుంది. ఈ నెల 22వ తేదీన జరిగే ప్రారంభ మ్యాచ్లో చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనున్నాయి. తాజాగా ఈ మ్యాచ్కు సంబంధించిన ఆన్లైన్ టికెట్ బుకింగ్స్ మొదలవగా భారీ డిమాండ్ నెలకొంది. అయితే, ప్రారంభోత్సవ వేడుకతో పాటు మ్యాచ్ను ప్రత్యక్షంగా చూడాలని తన పిల్లలు కోరుకుంటున్నట్లు రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ రవిచంద్రన్ అశ్విన్ ట్వీట్ చేశాడు. కానీ, విపరీతమైన డిమాండ్ కారణంగా టికెట్స్ దొరకలేదని వాపోయాడు. ఈ విషయంలో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) యాజమాన్యం కల్పించుకుని సాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు. ఇక అశ్విన్ విజ్ఞప్తిపై సీఎస్కే యాజమాన్యం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. కాగా, అశ్విన్ ఇంతకుముందు చాలా ఏళ్లు చెన్నై జట్టుకే ఆడిన విషయం తెలిసిందే. సీఎస్కే వదిలిపెట్టడంతో రాజస్థాన్ రాయల్స్కు మారాడు.

### ఆర్సీబీ విజయంపై విజయ్ మాల్యా ట్వీట్..

## అమ్మాయిలు సాధించారు.. 'కంగ్రాట్స్'..!



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాజీ ఓనర్ విజయ్ మాల్యా.. ఆదివారం డబ్ల్యూపీఎల్ 2024 టైటిల్ సాధించిన అమ్మాయిలకు సోషల్ మీడియా వేదికగా కంగ్రాట్స్ చెప్పాడు. స్మృాఎతి మంధాన సారథ్యంలో జట్టు అద్భుతం చేసిందని, సభ్యులందరికీ విషెస్ తెలియజేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్ను ఎనిమిది వికెట్ల తేడాతో ఆర్సీబీ చిత్తుచేసి కప్ గెలవడం పట్ల మాల్యా హర్షం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా తన సోషల్ మీడియా పోస్టులో.. డబ్ల్యూపీఎల్ టైటిల్ గెలిచినం దుకు ఆర్సీబీ మహిళల జట్టుకు హృాఎదయపూర్వక శుభాకాంక్షలు. ఇక చాలాకాలంగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ టైటిల్ కూడా ఈసారి ఆర్సీబీ పరుషుల జట్టు గెలిస్తే బాగుంటుంది. ఒకే ఏడాది డబుల్ టైటిల్ సాధించినట్లు అవుతుంది. గుడ్లక్ అని రాసుకొచ్చాడు. ఇదిలాఉంటే.. బెంగళూరు మహిళల జట్టు కప్పు గెలవడం పట్ల ఆర్సీబీ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. 16 ఏళ్ల ఎదురు చూపులకు అమ్మాయిలు తెరదించారని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ ఏడాది ఆర్సీబీ ఐపీఎల్ టైటిల్ కూడా గెలవాలని కోరుకుంటున్నారు.

# బంగ్లాదేశ్ ఆటగాళ్ల ఎటకారం




బంగ్లాదేశ్ వర్సెస్ శ్రీలంక మధ్య వైరం కొనసాగుతూనే ఉంది. ఇరు జట్ల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. నిదహాస్ ట్రోఫీలో నాగినీ డ్యాన్స్తో మొదలైన వీరి వాగ్వాదం.. వన్డే ప్రపంచకప్లో టైమ్డ్ ఔట్ రూల్తో మరింత జఠిలమైంది. భారత్ వర్సెస్ పాకిస్థాన్ సమరంలా.. హైటెన్షన్తో ఇరు జట్లు తలపడుతున్నాయి.తమ ఆట కంటే ఎటకారంతోనే అభిమానులను అలరిస్తున్నాయి. ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న బంగ్లాదేశ్ జట్టు.. మూడు టీ20ల సిరీస్ను 1-2తో కోల్పోయింది. బంగ్లాదేశ్ పరాజయాన్ని ఎగతాళి చేస్తూ శ్రీలంక ఆటగాళ్లు టైమ్డ్ ఔట్ సెలెబ్రేషన్స్ చేసుకున్నారు. అప్పట్లో ఈ వీడియో నెట్టింట వైరల్గా మారింది. ఇదే పర్యటనలో శ్రీలంకతో మూడు వన్డేల సిరీస్ను బంగ్లాదేశ్ 2-1తో కైవసం చేసుకుంది. ఈ విజయంతో బంగ్లాదేశ్ ఆటగాళ్లు రెచ్చిపోయారు. శ్రీలంక ఆటగాళ్ల ఎగతాళిని తమదైన శైలిలో తిప్పికొట్టారు. టైమ్డ్ ఔట్ సెలెబ్రేషన్స్కు కౌంటర్గా బ్రోకెన్ హెల్మెట్ సెలెబ్రేషన్స్ చేసుకున్నారు. వన్డే సిరీస్ ట్రోఫీ అందుకున్న తర్వాత ఆ జట్టు సీనియర్ బ్యాటర్ ముష్ఫికర్ రహీమ్.. హెల్మెట్ తీసుకొచ్చి బ్రోకెన్ హెల్మెట్ సెలెబ్రేషన్స్ చేసుకున్నాడు.
ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్గా మారింది. బంగ్లాదేశ్ ఆటగాళ్ల ఎటకారం మాములుగా లేదంటూ.. ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.
టైమ్డ్ ఔట్ సెలెబ్రేషన్స్ అంటే..?
భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ 2023లో శ్రీలంక వెటరన్ బ్యాటర్ ఏంజెలో మాథ్యూస్ టైమ్డ్ ఔట్గా వెనుదిరిగాడు. ఓ బ్యాటర్ ఔట్ అయిన తర్వాత నిర్ణీత సమయంలో అతను మరో బంతిని ఎదుర్కోకపోవడంతో అప్పటి బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్ హసన్ అంపైర్కు ఫిర్యాదు చేశాడు.
ఫీల్డ్ అంపైర్ రూల్స్ ప్రకారం మాథ్యూస్ను టైమ్డ్ ఔట్గా ప్రకటించారు. దాంతో ఒక్క బంతి కూడా ఎదుర్కోకుండా టైమ్డ్ ఔట్ అయిన తొలి బ్యాటర్గా మాథ్యూస్ చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. హెల్మెట్ స్ట్రిప్ ఊడిపోయిందని, దాంతోనే ఆలస్యమైందని మాథ్యూస్ వివరణ ఇచ్చుకున్నా లాభం లేకపోయింది. అప్పీల్ను వెనక్కి తీసుకోవాలని షకీబ్ అల్ హసన్ రిక్వెస్ట్ చేసినా అతను పట్టించుకోలేదు. అప్పట్లో ఈ టైమ్డ్ ఔట్పై తీవ్ర దుమారం రేగింది. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని శ్రీలంక ఆటగాళ్లు ఆరోపించారు. ఐసీసీకి కూడా ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే బంగ్లాదేశ్పై టీ20 సిరీస్ విజయానంతరం మాథ్యూస్ టైమ్డ్ ఔట్ సెలెబ్రేషన్స్ చేసుకున్నాడు.

# త్వరలో కార్తికేయ3



హీరో నిఖిల్ సిద్ధార్థ్ తెలుగు, హిందీ భాషల్లో సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ హిట్ అయిన కార్తికేయ 2తో దేశ వ్యాప్తంగా పావులారిటీ సంపా దించుకున్నారు. అప్పటి నుంచి కార్తికేయ 3కి సంబంధించిన అప్‌డేట్స్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా నిఖిల్ కార్తికేయ 3ను అఫీషియల్ గా కన్ఫర్మ్ చేశారు. దర్శకుడు చందూ మొండేటి అడ్వెంచరస్ థ్రిల్లర్ మూడవ ఫ్రాంచైజీకి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్‌పై పని చేస్తున్నారు. ఇది త్వరలో ప్రారంభం కానుంది. కార్తికేయ 3 స్పాన్, స్కేల్ పరంగా చాలా బిగ్గర్ గా ఉండబోతోంది. త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తారు. ప్రస్తుతం నిఖిల్ నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'స్వయంభూ' శరవేగంగా షూటింగ్ జరువుకుంటుంది.

# 26న మగధీర రీ-రిలీజ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ వుట్టినరోజు సందర్భంగా రామ్ చరణ్ ఫ్యాన్స్ అందరికీ ఒక రోజు ముందే పండగ రాబోతుంది. తెలుగు సినిమా ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసి తెలుగు వాడి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించి, దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వంలో రూపొందించిన మెగా బ్లాక్ బస్టర్ మగధీర చిత్రం మార్చి 26న థియేటర్లలో రీ రిలీజ్ కాబోతోంది. ఈ సందర్భంగా పంపిణీదారులు శ్రీ విజయలక్ష్మి ట్రేడర్స్ అధినేత యర్రంశెట్టి రామారావు, అరిగెల కిషోర్ బాబు మాట్లాడుతూ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో అత్యధిక థియేటర్లలో రెండు తెలుగు రాష్ట్రాల్లో రీ రిలీజ్ చేస్తున్నాం. మమ్మల్ని ప్రోత్సహించి మాకు రీ రిలీజ్ చేసే అవకాశం కల్పించిన మెగా ప్రొడ్యూసర్ శ్రీ అల్లు అరవింద్ గారికి కృాఎతజ్ఞతలు. తెలుగు ప్రేక్షకులు మెగా అభిమానులు ఈ చిత్రాన్ని ఆదరించి మరోసారి ఘన విజయాన్ని అందించి రామ్ చరణ్ కు బర్త్ డే గిఫ్ట్ ఇస్తారని కోరుకుంటున్నాం అన్నారు.

# హను-మ్యాన్ స్ట్రీమింగ్



తెలుగువారికే కాదు అన్ని భాషల వారికి వైవిధ్యమైన కథలను అందించడంలో ముందు ఉంటుంది ఓటీటీ ప్లాట్ ఫామ్ 5. ఇప్పుడు పాన్ ఇండియా రేంజ్‌లో సెన్సేష్న బ్లాక్ బ్బ మూవీగా నిలిచిన హను-మ్యాన్‌ను స్ట్రీమింగ్ చేస్తోంది. వెర్సైల్ యంగ్ డైరెక్ట్ ప్రాంత్ వ్మ ర్మ్యంలో కె.నిరంజ్న రెడ్డి నిర్మాత్గా ఈ ఏడాది సంక్రాంతి సంద్భంగా జ్వి 12న విడుద్లైన హను-మ్యాన్ చిత్రం ఎవ్రూ ఊహించ్ని స్పెస్‌ను సొంతం చేసుకుంది. పాన్ ఇండియా లెవ్లో రూ.300 కోట్ల్ను అందుకుంది. థియేట్ర్స్‌లో హను-మ్యాన్ సినిమాను ఎంజాయ్ చేసిన ఆడియెన్స్ ఓటీటీలో ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఆస్తిగా ఎదురు చూద్సాగారు. అంద్రి వెయిటింగ్‌కు జీ5 ఇప్పుడు తెర దించేసింది. ఈ ఎగ్జ్యిటింగ్ చిత్రాన్ని ఆడియెన్స్‌కు అందిస్తోంది. ప్రంచంలోనే తొలి సూప్ర హీరో ఎవ్రంటే వెంట్నే వినిపించే పేరు హనుమాన్. కానీ దైవ్న్ని ఎదిరించేలా తాను ఎద్గాల్ని, ప్ఞంద్రూ త్న్ను సూప్ర హీరోగా చూడాల్ని భావించిన ఓ వ్ల్ను (విన్య వ్మ్).. కృాఎత్రిమంగా శక్తిని సంపాదించుకునే పనుల్లో బిజీగా ఉంటాడు. అదే స్యంలో అంజ్నాద్రి ప్రాంతంలో ఉండే హ్నుమంతు (తేజ స్జ) అల్లి చిల్లా తిరుగుతుంటాడు.

# బచ్చలమల్లి సరికొత్త కథతో డిఫరెంట్ జోనర్ సినిమా - రాజేష్ దండా



పంపిణీదారుని కంటే నిర్మాతగా ప్రయాణం బాగుందనీ, నచ్చిన కథతో ప్రయాణం చేసే వెసులుబాటు నిర్మాతగా వుందని సక్సెస్ ఫుల్ నిర్మాత రాజేష్ దండా తెలియ జేస్తు న్నారు. నేను పంపిణీదారుడిగా వున్నప్పుడే సందీప్ కిషన్, అల్లరి నరేష్ నన్ను నమ్మారు. అలా నాతో జర్నీ చేస్తున్నారు. వారితో మరలాసినిమాలు తీయడానికి కారణమదే అంటూ హాస్య మూవీస్ అధినేత రాజేష్ దండా అన్నారు. హాస్య మూవీస్ పతాకంపై పలు సినిమాలు నిర్మిస్తున్నారు. మార్చి 19 న రాజేష్ దండా వుట్టినరోజు. ఈ సందర్భంగా సినిమా నిర్మాణంలోనూ, భవిష్యత్ సినిమాల గురించి పలు విషయాలను పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. స్వామిరారా చిత్రంతో పంపిణీదారునిగా మొదలయి దాదావు 82 సినిమాలను విడుదల చేశా. ఒక్క క్షణం, నాంది సినిమాలకు సహ నిర్మాతగా పనిచేశా. అనిల్ సుంకరతో ప్రయాణం సాగిస్తూ ఊరి పేరు భైరవ కోన, సామజవర గమన వంటి సినిమాలను నిర్మించా. అవి హిట్ కావడంతో ఈ బర్త్ డే గిఫ్ట్ గా మరో కొన్నిసినిమాలు సిద్ధం చేసుకున్నా. నేను ఇంతకుముందు కూడా చేసినవి స్వంత బేనర్ లోనే. నా కిష్టమైన వారితో నా బేనర్ లో చేయడం చాలా హ్యాపీ. నాంది సినిమా నా జోనర్ సినిమా. బచ్చలమల్లి కూడా నా జోనర్ సినిమా. ఇలా నా కిష్టమైన కథలతో మనుషులతో చేయడం చాలా ఆనందంగా వుంటుంది. దీనికి సుబ్బు దర్శకుడు. 90 దశకంలోని కథ. చాలా ఆసక్తికరంగా వుంటుంది. కథ ప్రకారం సహజమైన లొకేషన్లలో తీయాలని అన్నవరం, తుని చుట్టు పక్కల విలేజ్ లలో షూటింగ్ చేస్తున్నాం. మే 10 నుంచి సాగే సింగిల్ షెడ్యూల్ లో సినిమా పూర్తి చేస్తాం.

# హద్దు లేదురాలో ఫ్రెండ్‌షిప్‌తో పాటు మంచి యాక్షన్ వుంది : గోపీచంద్ మలినేని



ఆశిష్ గాంధీ, అశోక్ హీరోలుగా వర్ష, హ్రితిక హీరోయిన్లుగా రాజశేఖర్ రావి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం హద్దు లేదురా'. టైగర్ హిల్స్ ప్రొడక్షన్, స్వర్ణ పిక్చర్స్ బ్యానర్స్ పై వీరేష్ గాజుల బళ్లారి నిర్మిస్తున్నారు. రావి మోహన్ రావు సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. మార్చి 21న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని ముఖ్యఅతిథిగా ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని మాట్లాడుతూ..హద్దు లేదురా'.. దర్శకుడు రాజశేఖర్ ఫస్ట్ టైం డైరెక్షన్ చేసినట్లు అనిపించలేదు. సినిమా అద్భుతంగా తీశాడు. చాలా మంచి సినిమా అవుతుంది. మొదటి సినిమా బర్త్ లాంటింది. నా మొదటి సినిమా డాన్ శ్రీను ఇప్పటికీ మర్చిపోలేను. మొదటి సినిమా మనం ఇండస్ట్రీకి తెలియజేసే సినిమా. రాజశేఖర్ కూడా అలాంటి మూమెంట్ లోనే వున్నాడు. మొదటి సినిమా కోసం ఫ్రెండ్షిప్ అనే మంచి పాయింట్ తీసుకున్నాడు. ట్రైలర్ చూసినప్పుడు ఫ్రెండ్షిప్ తో పాటు మంచి యాక్షన్ కూడా వుంది. ఆశిష్ గాంధీ నేను చేసిన 'విన్నర్' లో చేశాడు. తర్వాత నుంచి మంచి నటుడిగా ప్రూవ్ చేసుకుంటూ వస్తున్నాడు. ఆశిష్ గాంధీ, అశోక్ ఇద్దరికీ ఆల్ ది బెస్ట్. వీరేష్ చాలా పాషన్ తో ఈ సినిమాని నిర్మించారు. ఈ సినిమా మంచి హిట్ కావాలని నిరూపించుకున్నాడు. నేను బాలయ్య బాబుకి ఎంత పెద్ద అభిమానినో రాజశేఖర్ కూడా అంతే పెద్ద ఫ్యాన్. ఈ సినిమాలో పని చేసిన అందరికీ ఆల్ ది బెస్ట్. మార్చి 21న సినిమా విడుదలౌతుంది. సినిమాని మంచి హిట్ చేయాలని కోరుకుంటున్నాను' అన్నారు.

# ఒక అసిస్టెంట్ డైరెక్టర్ పడే వేదన నాకు తెలుసు : కళ్యాణ్ కృష్ణ



కాన్సెప్ట్ ఫిలిమ్స్ బ్యానర్ పై మార్చి 15న విడు దలైన సినిమా లంబ సింగి. భారత్ రాజ్, దివి హీరో హీరోయిన్ గా నటించిన ఈ సినిమాను దర్శకుడు కళ్యాణ్ కృాఎష్ణ నిర్మించగా, నవీన్ గాంధీ దర్శకత్వం వహిం చారు. ఈ చిత్ర సక్సెస్ మీట్ గ్రాండ్ గా జరి గింది. ఈ కార్య క్ర మంలో చిత్ర యూనిట్ సభ్యులు అం దరూ పాల్గొన్నారు... ఈ సందర్భంగా దర్శకుడు, నిర్మాత కళ్యాణ్ కృాఎష్ణ మాట్లాడుతూ.... ముం దుగా మీడియా వారికి ధన్యవాదాలు, మా సినిమాకు మీరు ఇచ్చిన రివ్యూస్ చాలా బాగున్నాయి. నేను ఒక దర్శకుడిగా ఉండి ఇంకో దర్శకుడితో సినిమా చెయ్యడానికి కారణం ఏంటంటే... టాలెంట్ ఉండి కూడా అవకాశాలు రాక చాలా మంది ఉంటారు, నేను కూడా అలా అవకాశాల కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డాను అందుచేత నేను కొందరికి అవకాశం ఇద్దామని సినిమా నిర్మాణంలో అడుగు పెట్టాను. నేను అసిస్టెంట్ డైరెక్టర్ గా ఉన్నప్పుడు డైరెక్షన్ చెయ్యడానికి ఏడేళ్లువెయిట్ చేశారు, ప్రతిరోజు రేపే షూటింగ్ అనుకుంటూ గడిపే నాకు నాగార్జున గారూ నాకు అవకాశం ఇచ్చారు, ఆయనకు ఎప్పుడూ నేను రుణపడి ఉంటాను. దివి లాంటి చాలా మంది తెలుగు అమ్మాయిలు ఉన్నారు అందరికి అవకాశాలు రావాలి దివి ఈ సినిమాలో అద్భుతంగా నటించింది, భారత్ రాజ్ కూడా బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు అననికి మంచి భవిషత్తు ఉండాలి. నవీన్ గాంధీ గారు తాను అనుకున్న కథను అద్భుతంగా తెరకెక్కించారు, ఆర్.ఆర్.ధ్రువన్ టాప్ మ్యూజిక్ డైరెక్టర్ అవుతారు, ఈ సినిమా కోసం సూపర్ మెలోడీస్ ఇచ్చారు, ఆర్ట్ ఝాన్సీ కెమెరామెన్ బుజ్జి ఇలా అందరూ కష్టపడ్డారు, వారి కష్టానికి ఫలితం ఈరోజు లభించింది, సినిమాను అందరూ చూసి ఎంకరేజ్ చెయ్యాలని కోరుకుంటున్న అన్నారు.

# ఓం భీమ్ బుష్ అందరినీ అలరించే క్లీన్ ఎంటర్ టైనర్- ప్రియదర్శి



హీరో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృాఎష్ణ, 'హుషారు' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన అవుట్ అండ్ అవుట్-ఎంటర్‌టైనర్ 'ఓం భీమ్ బుష్' తో ప్రేక్షకులని ఆలరించబోతున్నారు. వి సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ సినిమాని నిర్మిస్తుం డగా, యువి క్రియేషన్స్ సమర్పిస్తుంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది. 'ఓం భీమ్ బుష్' మార్చి 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో ప్రియదర్శి విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. దర్శకుడు హర్ష 'హుషారు' సినిమా నుంచే పరిచయం. నేను తన గత చిత్రాలలో పని చేయాల్సింది కానీ కుదరలేదు. 'ఓం భీమ్ బుష్' కథ చెప్పినప్పుడు చాలా నచ్చింది. శ్రీ విష్ణు, రాహుల్ అనేసరికి ఇంకా ఆసక్తి పెరిగింది. అలాగే యువీ లాంటి బలమైన నిర్మాణ సంస్థ వుండటం.. ఇలా అన్నీ కుదిరాయి. కథలో చాలా ఇంట్రస్టింగ్ ఐడియా వుంది. దానికి ఫాంటసీ, హారర్ ఎలిమెంట్ కూడా యాడ్ చేయడం ఇంకా క్రేజీగా అనిపించింది. అలాగే స్నేహితులతో కలసి పని చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఇందులో నా పాత్ర పేరు డా. వినయ్ గుమ్మాడి. మా ఫ్రెండ్స్ అంతా ఉస్మానియాలో పీహెచ్డీ చేయాలనీ చేరుతాం. కానీ ముఖ్య ఉద్దేశం మాత్రం అక్కడ వచ్చే స్టయిఫండ్ , ఉచిత హాస్టల్ సౌకర్యం కోసం. నాది సైన్స్ ని బిలివ్ చేసే పాత్ర. మిగతా ఇద్దరు మాత్రం మంత్రాలు, తంత్రాలని నమ్ముతారు. అలా మా ముగ్గురి మధ్య మంచి హ్యూమర్ వుంటుంది. సినిమా అంతా ఎంటర్ టైన్ మెంట్ వుంటుంది. మధ్యలో మంచి ఎమోషనల్ పాయింట్ వుంది. అది యూనిక్ గా వుంటుంది. మేము ముగ్గురం కలసి బ్రోచేవారెవరురా చేశాం. దానికి 'ఓం భీమ్ బుష్' కి ఎక్కడా పోలిక వుండదు. ఇది బడ్డీ కామెడీ మూవీ. ఎక్కడా అసభ్యతకు తావులేకుండా చాలా అందరూ ఎంజాయ్ చేశా చాలా క్లీన్ గా సినిమా చేశాం. ముగ్గురం కొంచెం మెచ్యూర్డ్ పాత్రలు. అనుకోకుండా ఓ సమస్యలో ఇరుక్కుంటాం. కానీ 'ఓం భీమ్ బుష్' అలా కాదు. మేం ముగ్గురం తింగరి పనులు చేసి సమస్యలలో ఇరుక్కుంటాం. దానికి దీనికి చాలా తేడా వుంది. సీక్వెల్ కాదు.

# యమధీర మూవీ గ్రాండ్ ట్రైలర్



కన్నడ హీరో కోమల్ కుమార్ హీరోగా, ఇండియన్ క్రికెటర్ శ్రీశాంత్ నెగిటివ్ రోల్ ప్లే చేస్తూ మన ముందుకు రానున్న చిత్రం యమధీర. శ్రీమందిరం ప్రొడక్షన్స్ లో వేదాల శ్రీనివాస్ గారు నిర్మిస్తున్న తొలి చిత్రం గా వస్తున్న సినిమా యమధీర. ఈ సినిమాలో నాగబాబు గారు, ఆలీ గారు, సత్య ప్రకాష్ గారు, మధు సూధన్ గారు తదిత రులు కీలకపాత్రలు పోషించారు. ఇటీవల ఈ సినిమాకి సంబంధించిన టీజర్ ప్రముఖ నిర్మాత అశోక్ కుమార్ గారి చేతుల మీద జరగగా నేడు ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఫిలిం ఛాంబర్ లో చాలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ గారు, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ట్రెజరర్ రామ్ సత్యనారాయణ గారు, నిర్మాత డి. ఎస్. రావు గారు, పి. శ్రీనివాసరావు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ గారు మాట్లాడుతూ : వేదాల శ్రీనివాస్ గారు నిర్మాతగా శంకర్ దర్శకుడిగా చేస్తూ కన్నడ సినిమాగా తీసి తెలుగులో వస్తున్న సినిమా యమధీర. ఈ సినిమాలో మన తెలుగువారు నాగబాబు గారు, మధుసూదన్ గారు, ఆలీ గారు, సత్య ప్రకాష్ గారు నటించడం ఇది ఒక తెలుగు సినిమాలాగే అనిపిస్తోంది. యమధీర టైటిల్ కూడా చాలా క్యాచీగా ఉంది. యమ గతంలో మన యమదొంగ, యమలీల, యమగోల వంటి బ్లాక్ బస్టర్ సినిమాలు ఉన్నాయి అదేవిధంగా ధీర మగధీర లాంటి బ్లాక్ బస్టర్ మూవీ ఉంది. కోమల్ కుమార్ కూడా పోలీస్ ఆఫీసర్ గా చాలా అద్భుతంగా నటించాడు. మొత్తం అంతా కూడా ఫారిన్ లొకేషన్స్ లో చాలా అద్భుతంగా చిత్రీకరించారు. గతంలో విజయ్ సర్కార్ మూవీ లాగే ఇది కూడా పొలిటికల్ డ్రామా. ఈవీఎం ల ట్యాంపరింగ్, పోలింగ్ వాటి గురించి చాలా బాగా చూపించారు. ప్రస్తుత ట్రెండ్ కు తగ్గట్టుగా టెక్నికల్ వాల్యూస్ తో ఈ యమధీర సినిమాని మన ముందుకు తీసుకొస్తున్నారు. వేదాల శ్రీనివాస్ గారు ఇంకా ఎన్నో మంచి సినిమాలు చేస్తూ ఈ జనరేషన్ కి కొత్త అవకాశాలు ఇవ్వాలని అదేవిధంగా ఈ సినిమా మంచి సక్సెస్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు.

# ప్రేమికుడు గ్రాండ్ రీ రిలీజ్



కే టి కుంజుమన్ నిర్మాతగా, ఎస్. శంకర్ దర్శకత్వంలో, ఏ. ఆర్. రెహమాన్ మ్యూజిక్ అందించగా డాన్సర్, యాక్టర్ ప్రభుదేవ, అందాల నటి నగ్మ నటించిన ప్రేమికుడు సినిమా రీ-రిలీజ్ అవబోతోంది. ప్రస్తుతం ఈ సినిమా రిలీజ్ నిర్మాతలుగా రమణ గారు, మురలీధర్ గారు వ్యవహరిస్తున్నారు. ఎస్పీ బాలసుబ్రమణ్యం, వడివేలు, రఘువరన్, గిరీష్ కర్నాడ్ ముఖ్యపాత్రలో నటించారు. ఈ సినిమా రీ రిలీజ్ కి సంబంధించిన ప్రెస్ మీట్ నేడు చాలా ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్లో ముఖ్య అతిథులుగా తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ గారు, ట్రెజరర్ రామ్ సత్యనారాయణ గారు, దర్శకుడు ముప్పలనేని శివ గారు, శివనాగు నర్రా గారు, శోభారాణి గారు, నిర్మాతలు రమణ గారు, మురలీధర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముప్పలనేని శివ గారు మాట్లాడుతూ : 30 సంవత్సరాల క్రితం వచ్చిన ప్రేమికుడు సినిమా ఇప్పుడు రీ రిలీజ్ అవ్వడం చాలా ఆనందంగా ఉంది. అప్పట్లో ప్రభుదేవ ని చూసి స్ప్రింగ్ లు ఏమన్న మింగాడా అనుకునేవాళ్లం. ఒక మంచి ప్రేమ కథ గా సెన్సేషన్ సృాఎష్టించిన సినిమా ఇప్పుడు మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అందరితోపాటు ఈ సినిమా కోసం నేను కూడా ఎదురు చూస్తున్నాను అన్నారు.

# రాజమండ్రి పరిసరాల్లో 1920 భీమునిపట్నం



కంచర్ల ఉపేంద్ర అపర్ణాదేవి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 1920 భీమునిపట్నం.. అవార్డు చిత్రాల దర్శకుడు నరసింహ నంది దర్శకత్వంలో ఎస్.ఎస్.ఎల్.ఎస్. () క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్న ఈ చిత్రం చిత్రీకరణ రాజముండ్ర పరిసరాల్లో జరువుకుంటోంది. ఈ మధ్యనే రామోజీ ఫిలింసిటీలో షూటింగ్ ను ప్రాంభించుకుని, అక్కడే పది రోజులపాటు చిత్రీకరణ జరువుకున్న ఈ చిత్రం యూనిట్ రాజముండ్రకి వెళ్లి, అక్కడి పరిసరాల్లో హీరో,హీరోయిన్ల మధ్య వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, రాజమండ్రిలో కూడా పది రోజుల పాటు షూటింగ్ జరువుతాం. . హీరో, హీరోయిన్ల పై గోదావరి నేపథ్యంలో సన్నివేశాలను తీయడం జరుగుతోంది. ఈ చిత్రంలోని సీతారాం, సుజాత పాత్రల మధ్య నడిచే ప్రేమకథను దర్శకుడు అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. కథానుసారం సంగీతం, ఫోటోగ్రఫీ చిత్రానికి ప్రాణంగా నిలుస్తాయి. ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా సంగీతాన్ని అందిస్తుండటం ఓ హైలైట్. రాజముండ్ర తర్వాత విశాఖపట్నం, అరకు, ఊటీలలో కూడా చిత్రీకరణ జరువుతాం అని చెప్పారు.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**